అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 2-8-2023
www.navatelangana.com
సంపుటి : 9 | సంచిక : 164 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు | వెల : 6.50

వ్యవస్థ కుప్పకూలింది

మణిపూర్ హింసపై సుప్రీం ఆగ్రహం

- విచారణ జరిపేది ఇలాగేనా..?: పోలీసులను నిలదీసిన కోర్టు
- కేసుల నమోదులో తీవ్ర జాప్యం జరిగిందని మండిపాటు
- విచారణ కూడా నత్తనడకలా సాగుతోందని వ్యాఖ్య



న్యూఢిల్లీ : మణిపూర్‌లో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని సుప్రీంకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు దారుణంగా విఫలమయ్యారని తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు తన ఎదుట స్వయంగా హాజరు కావాలని, తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని మణిపూర్ డీజీపీని ఆదేశించింది. రాష్ట్రంలో దాఖలైన 6,523 ఎఫ్ఐఆర్‌లపై ప్రభుత్వం సమర్పించిన నివేదికను ప్రస్తావిస్తూ ధర్మాసనం ...2లో

అవిశ్వాస తీర్మానంపై 8న చర్చ

అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 8 నుంచి 10 మధ్య పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఈ మేరకు మంగళవారం జరిగిన లోక్‌సభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ బీఏసీ సమావేశాన్ని ప్రతిపక్షాలు బహిష్కరించాయి. అవిశ్వాస తీర్మానంపై తక్షణమే చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ తీర్మానంపై ప్రధాని మోడీ శుక్రవారం మధ్యాహ్నం స్పందించే అవకాశం ఉందని ప్రభుత్వం సమావేశంలో పేర్కొంది.

జడలు విప్పిన మతోన్మాదం

హర్యానాలో ఐదుగురు మృతి...పలువురికి గాయాలు

- మసీదు, వాహనాలకు నిప్పు
- నూహ్‌లో కర్ఫ్యూ...గురుగ్రామ్‌లో 144వ సెక్షన్



మతోన్మాద దుశ్చర్యలకు సీపీఐ(ఎం) ఖండన 2లో..

చండీఘర్ : హర్యానాలో రెండు వర్గాల మధ్య చెలరేగిన మతపరమైన హింసాకాండలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఐదుకు చేరింది. నూహ్ జిల్లాలో సోమవారం వీహెచ్‌పీ నిర్వహించిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. ర్యాలీలో పాల్గొన్న వారు మార్గమధ్యంలో ముస్లింలతో ఘర్షణకు దిగారు. ఆందోళనకారులు వందలాది వాహనాలను తగలబెట్టారు. నూహ్ పొరుగున ఉన్న గురుగ్రామ్, ఫరీదాబాద్, పల్వాల్ జిల్లాలకు కూడా అల్లర్లు వ్యాపించాయి. నూహ్‌లో కర్ఫ్యూ విధించగా గురుగ్రామ్‌లో 144వ సెక్షన్ అమలులో ఉంది. సోమవారం చెలరేగిన ఘర్షణల్లో ఇద్దరు హోం గార్డులు సహా నలుగురు చనిపోయారు. అనేకమంది గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో సాద్ అనే వ్యక్తి మంగళవారం చనిపోవడంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది.

నూహ్‌లో చెలరేగిన హింస తొలుత గురుగ్రామ్‌కు పాకింది. అక్కడ సెక్టార్ 57లోని ఓ మసీదుకు మతోన్మాదులు నిప్పుపెట్టారు. మారణాయుధాలతో అర్ధరాత్రి స్వైరవిహారం చేసిన దుండగులు ముందుగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు గాయపడగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి చనిపోయాడు. అతనిని బీహార్‌కు చెందిన సాద్‌గా గుర్తించారు. నూహ్‌లో చెలరేగిన హింసాకాండలో తీవ్రంగా గాయపడిన హోం గార్డులు నీరజ్, ...9లో




ఎస్ఎఫ్ఐ రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం..

విద్యార్థి నేతలు మూర్తి, నాగరాజు సహా పలువురి అరెస్టు

- ఎన్ఈపీని రద్దు చేయాలి
- ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని తగ్గించాలి
- విభజన హామీలను కేంద్రం అమలు చేయాలి : నాయకుల డిమాండ్
- అక్రమ అరెస్టులను ఖండిస్తూ నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020) రద్దు చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. రాజ్‌భవన్ లోపలికి వెళ్లేందుకు ఆ సంఘం నాయకులు యత్నించారు. ప్లకార్డులు ప్రదర్శించి 'ఎన్ఈపీని రద్దు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలి'అంటూ నినాదాలు చేశారు. అప్పటికే పెద్దఎత్తున మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆ సంఘం నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దొరికిన వారిని దొరికినట్టుగానే ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు, ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సంతోష్ రాథోడ్, కె ప్రశాంత్, సహాయ కార్యదర్శులు కె అశోక్‌రెడ్డి, బి శంకర్, కేంద్ర కమిటీ సభ్యురాలు ఎం మమత సహా పలువురు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మూర్తి, నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రాలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే కరోనా సమయంలో పార్లమెంటులో బిల్లు పెట్టి చర్చ లేకుండానే ఆమోదించిన ఎన్ఈపీని తక్షణమే రద్దు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ఈపీ అమల్లోకి వస్తే ప్రభుత్వ విద్యారంగం మరింత సంక్షోభంలోకి వెళ్తుందనీ, కార్పొరేట్, ప్రయివేటు విద్యారంగం మరింత బలోపేతమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా విద్యారంగం మరింత వ్యాపారంగా మారుతుందన్నారు. ఇంకోవైపు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్ఈపీలో ప్రాథమిక స్థాయిలోనే ఫౌండేషన్ కోర్సు పేరుతో అంగన్‌వాడీ వ్యవస్థను రద్దు చేసి విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి తీసుకెళ్లే కుట్ర చేసిందని విమర్శించారు. పాఠశాల విద్యకు సంబంధించి చదువు మధ్యలో మానేసి వృత్తివిద్యాకోర్సులను తీసుకోవచ్చనే నిబంధనతో డ్రాపౌట్లు పెరుగుతారని చెప్పారు. ఎన్నైనా ప్రయివేట్ వర్సిటీలను ఏర్పాటు చేసుకోవచ్చనే నిర్ణయంతో విద్య మరింత ప్రయివేటుపరం అవుతుందని విమర్శించారు. విదేశీ వర్సిటీలు రావడం వల్ల ఫీజులు భారీగా పెరుగుతాయనీ, సామాజిక న్యాయం, రిజర్వేషన్లు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతారని అన్నారు. విభజన హామీలను నెరవేర్చాలని ...9లో

సర్కారు బస్సు ఎటువైపు?



టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై భిన్నస్వరాలు

- విలీనాన్ని స్వాగతిస్తున్నా.. ఇంకా అనేక అనుమానాలు..
- ప్రభుత్వ ఉద్యోగుల్లాగానే వేతనాలు, పనిగంటలుండాలంటున్న ఉద్యోగులు
- ఏపీ తరహాలో ప్రయివేటీకరణ దిశగా తీసుకెళ్తారేమోనని ఆందోళన

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర మంత్రిమండలి సోమవారం తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. అయితే వారిని పలు అనుమానాలు వెంటాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే కార్పొరేట్ ఎలక్ట్రిక్ బస్సుల రూపంలో టీఎస్ఆర్టీసీ పెట్టుబడుదారుల చేతుల్లోకి వెళ్తున్న దశలో ఉన్నపళంగా సీఎం కేసీఆర్ తీసుకున్న ప్రభుత్వంలో విలీన నిర్ణయంపై ఉద్యోగుల్లో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం తరహాలోనే విలీనం చేసి ఆ తర్వాత ప్రయివేటీకరణకు పూనుకునే యోచన ఏమైనా ఉందా అనే అనుమానాలను కూడా ఆర్టీసీ సంఘాలు వెలిబుచ్చుతున్నాయి. ఈ విలీన ప్రక్రియలో ప్రభుత్వం చూపే చిత్తశుద్ధిపైనే ఆర్టీసీతో పాటు ఆ సంస్థ ఉద్యోగుల భవితవ్యం ఆధారపడి ఉన్న నేపథ్యంలో ఏపీలో ఆర్టీసీ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు కొన్ని కార్మిక సంఘాలు సమాయత్తం అవుతున్నాయి.

వెసులుబాట్లు ఉంటాయా..?

రాష్ట్రంలోని 40వేలకు పైగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తుండటాన్ని స్వాగతిస్తున్నా.. విలీనంతో ఇప్పుడున్న అనేక వెసులుబాట్లను కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందేమో అన్న భయం సిబ్బందిలో ఉంది. దీనిలో ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన 2017, 2021 పీఆర్సీలు, అలాగే 2013లో బాండ్ల రూపంలో ఉన్న 50శాతం పీఆర్సీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఇంకా 160 డీఏ, ఒకాయిల చెల్లింపుల వంటి అంశాల ప్రస్తావన ప్రభుత్వ ప్రకటనలో లేదు. ప్రస్తుతం కార్పొరేషన్‌గా ఉండటంతో కార్మిక సంఘాలు సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వంలో విలీనంతో ట్రేడ్ యూనియన్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. యూనియన్లు ...2లో

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సీపీఐ(ఎం) హర్షం

ఇది రాజకీయ ప్రకటనగా మిగిలిపోవద్దని సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తున్నట్టు రాష్ట్ర క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. మెట్రో రైల్ విస్తరణ, అనాథ పిల్లల సంరక్షణకు ఆర్ఫన్ పాలసీ, వరంగల్ విమానాశ్రయం, హకీంపేట్ విమానాశ్రయం, మరో ఎనిమిది వైద్య కళాశాలలకు ఆమోదం లాంటి అంశాలన్నీ హర్షించదగ్గవేనని తెలిపింది. అయితే ఆర్టీసీకి సంబంధించి ఇంకా స్పష్టత రావాల్సి ...9లో

చిత్తశుద్ధి లేకుంటే విలీనం సహేతుకం కాదు

ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీని విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ ఇది చిత్తశుద్ధి లేని విలీనమైతే మాత్రం సిబ్బందంతా ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఏపీ తరహాలో కాకుండా నిజాయితీగా విలీన ప్రక్రియ కొనసాగించాలని కోరుతున్నాం. ప్రభుత్వ ఉద్యోగులకు లభిస్తున్న అన్ని రకాల వెసులుబాట్లు ఆర్టీసీ సిబ్బందికి లభించేలా ప్రభుత్వం నిజాయితీగా విలీన ప్రక్రియ చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాం.

గడ్డం లింగమూర్తి, ఎస్‌డబ్ల్యూఎఫ్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ,
పిట్టల సుధాకర్, ఖమ్మం రీజియన్ కార్యదర్శి

చందమామ వైపుగా.. చంద్రయాన్-3



బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రయోగించిన చంద్రయాన్-3 చందమామ దిశగా సాగుతోంది. చంద్రయాన్-3 భూమి చుట్టూ తన కక్ష్యలను విజయవంతంగా పూర్తి చేసిందని, ప్రస్తుతం చంద్రునిపైకి వెళుతుందని ఇస్రో మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చంద్రయాన్-3ను ప్రవేశపెట్టామని, ఈ నెల 5న చంద్రుడి కక్ష్యలోకి చేరుకుంటుందని ఇస్రో ట్వీట్ చేసింది. ఈ నెల 23న చంద్రయాన్-3ను చంద్రుడిపై ల్యాండ్ చేయాలని ఇస్రో ప్రణాళికలు వేస్తుంది. జులై 14న శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3ను ప్రయోగించిన సంగతి తెలిసిందే.

సెప్టెంబర్ 15న టెట్

27న ఫలితాలు విడుదల

- నేటినుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- వాటి సమర్పణకు తుది గడువు 16
- నోటిఫికేషన్ విడుదల
- దరఖాస్తు ఫీజు రెట్టింపు
- రూ.200 నుంచి రూ.400కు పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ ఛైర్‌పర్సన్ శ్రీదేవసేన, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని ...9లో



మతోన్మాద, ఆధిపత్యభావాలపై యుద్ధం చేయాలి

ప్రత్యామ్నాయ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : నవతెలంగాణ 8వ వార్షికోత్సవంలో తమ్మినేని

- మానవవాదాన్ని సృష్టించాలి : దేవరాజు మహారాజు
- నిజాలను నిర్భయంగా చెప్పాలి : తెలకపల్లి రవి
- పత్రికా, మీడియా వ్యాపారమయమైంది : సీజీఎం ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రస్తుతం పెట్టుబడిదారీ సమాజం వేగంగా విస్తరిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది వ్యక్తుల వద్ద విపరీతమైన సంపద పోగవుతున్నదనీ, దాని చుట్టే వ్యవస్థలు తిరుగుతున్నాయని చెప్పారు. అందుకే పెట్టుబడిదారీ సమాజంలో ...10లో

తెలంగాణతో కేసీఆర్ పేగు బంధం తెగిపోయింది

ప్రజలు చచ్చిపోతుంటే, మహారాష్ట్రలో రాజకీయాలు అవసరమా?

- మృతుల కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి : రేవంత్ రెడ్డి
- ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఎంపీ కోమటి రెడ్డితో కలిసి నిరసన
- రైతులను ఆదుకోకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం : కోమటిరెడ్డి



న్యూఢిల్లీ : రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు తెలంగాణతో పేగుబంధం తెగిపోయిందని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. భారీ వర్షాలతో రాష్ట్రంలో రైతులు కష్టాలు, కన్నీళ్లలో ఉంటే రైతులను పరామర్శించాల్సిన కేసీఆర్, రాజకీయాల కోసం మహారాష్ట్రలోని కొల్హాపూర్ వెళ్లారని విమర్శించారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయమా? అని ప్రశ్నించారు. మానవత్వం ఉన్న వారు ఇలాంటి రాజకీయాలు చేస్తారా? అని నిలదీశారు. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లకుండా మహారాష్ట్రకి వెళ్లి పార్టీ ఫిరాయించిన వారికి కండువాలు ...9లో

466 అమ్మఒడి.. 108 వాహనాలు ప్రారంభం

జెండా ఊపిన సీఎం కేసీఆర్

- కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు.....
- కరోనా కాదు... దాని తాతొచ్చినా....ఎదుర్కొంటాం
- బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాల్లో ఘర్షణలు లేదా స్కాంలు
- తెలంగాణలో స్కీంలే ...స్కీంలు : మంత్రి హరీశ్ రావు





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరోనా కాదు... దాని తాతొచ్చినా ఎదుర్కొనేంతగా వైద్యారోగ్యశాఖ బలోపేతమైందని ఆ శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ కొత్తగా 466 అమ్మఒడి, 108 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రభుత్వాస్పత్రుల్లో 17 వేల పడకలుంటే వాటిని 50 వేలకు పెంచుకోగలిగామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమ్మఒడి వాహనాలతో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులను ఇంటి నుంచి ఆస్పత్రికి, ఆస్పత్రి నుంచి ఇంటికి ఉచితంగా చేరుస్తున్నామని తెలిపారు. జిల్లాకో మెడికల్ కాలేజీలు, అత్యధిక ఎంబీబీఎస్ సీట్లతో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉన్నట్టు తెలిపారు. కొత్త వాహనాల రాకతో అంబులెన్సుల సంఖ్య 455కు పెరిగి, గతంలో లక్ష మందికి ఒకటుంటే ప్రస్తుతం 75 వేల మందికి ఒక అంబులెన్స్ అందుబాటులోకి వచ్చిందన్నారు. అమ్మఒడి వాహనాల ...9లో





'సర్కారు' బస్సు ఎటువైపు?

(మొదటిపేజీ తరువాయి)

ఉండకుంటే తమ సమస్యలను ఎవరికి చెప్పకోవాలని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీలో ఉన్న సీసీఎస్ (సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ) సౌకర్యం, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ బీమా, అన్‌లిమిటెడ్ వైద్య సౌకర్యాన్ని కోల్పోయి రూ.3 లక్షల వరకే వైద్యం ఖర్చులు పరిమితమవుతాయి. అంతకుమించితే చేతి నుంచి చెల్లించాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా రాష్ట్రంలో దాతలు సమకూర్చిన ఎన్నో విలువైన ఆస్తులు ఆర్టీసీకి ఉన్నాయి. విలీనం అంటే సిబ్బంది మాత్రమే. సంక్షేమం కూడా అమలవుతుందా? అన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ అయితే ఆర్టీసీ ఆస్తుల మాట ఏంటనేది ప్రశ్నార్థకంగా ఉంది.

వేతనాలు, పనిగంటలపై సందేహాలు..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలున్నాయో తమకు కూడా అలాంటివే కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు. ప్రభుత్వ క్లరికల్ పోస్టుకు సమాన వేతనం ఇక్కడి కండక్టర్లకు ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటిలాగా 14, 15 గంటల డ్యూటీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 8 గంటల పనివిధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానవేతనం ఇవ్వడంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలంటున్నారు. ఆర్టీసీ విస్తరణతో పాటు ప్రయాణీకుల ప్రయోజనాలనూ దృష్టిలో ఉంచుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఏపీలో ప్రభుత్వంలో విలీనం చేసినా ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగుల వేతనాల్లో వ్యత్యాసం ఉందని, ఇక్కడా అదే పరిస్థితి ఉండకుండా చూడాలని కోరతున్నారు.

ప్రయివేటీకరణ ప్రమాదం..!

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ప్రయివేటీకరణకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు లేకపోలేదని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే ఒక్కో బస్సుకు రూ.కోటి సబ్సిడీతో 500 ఎలక్రిక్ బస్సులు, ఒక్కో బస్సుకు రూ.50 లక్షల సబ్సిడీతో 3,500 ఎలక్ట్రిక్ బస్సులను టీఎస్ఆర్టీసీలో కార్పొరేట్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో భవిష్యత్తులో ప్రయివేటీకరణ ఊపందుకునే ప్రమాదం ఉందని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి.

బీహార్ కులగణనకు పాట్నా హైకోర్టు అనుమతి



పాట్నా : బీహార్‌లో కులాల వారీగా వివరాలు సేకరించడానికి పాట్నా హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బీహార్ ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి ఏడవ తేదీన తొలి దశ కులగణన సర్వే చేపట్టింది. అయితే రెండవ దశ సర్వే కొనసాగుతుండగా ఈ ప్రక్రియపై హైకోర్టు మేలో తాత్కాలిక స్టే విధించింది. కులాల సర్వేను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి కె.వినోద్ చంద్రన్, న్యాయమూర్తి పార్థసారధితో కూడిన ధర్మాసనం మంగళవారం తోసిపుచ్చడంతో కులగణనకు అడ్డంకులు తొలగిపోయాయి. పాట్నా హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను బీహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేయగా దానిలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం అప్పట్లో నిరాకరించింది.

జీపీ కార్మికుల బిక్షాటన

- కొనసాగుతున్న సమ్మె



నవతెలంగాణ- విలేకరులు

గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా మంగళవారం పలుచోట్ల బిక్షాటన చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. రోడ్లపైనే వంటావార్పు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల, ఖమ్మం రూరల్, ముదిగొండ మండలాల్లో జీపీ కార్మికులు వంటావార్పు నిర్వహించారు. ఎర్రుపాలెంలో వంటికాలుపై నిలబడి ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో భిక్షాటన చేశారు. పట్టణంలోర్యాలీ నిర్వహించారు. అశ్వారావుపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్మికులకు ఒక పూట భోజనం పెట్టారు. ఇల్లందులో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంఘీభావం తెలిపారు.

నల్లగొండ జిల్లా కేంద్రం, తిప్పర్తి, నకిరేకల్, నార్కట్‌పల్లి, చండూరులో బిక్షాటన చేశారు. వేములపల్లి మండలంలో జీపీ కార్మికులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాంపల్లి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పొర్లుదండాలు పెట్టి నిరసన తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో, మోటకొండూరు, చౌటుప్పల్ మండల కేంద్రాలో బిక్షాటన చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో కార్మికులు బిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. తహసీల్దార్ సైదులుగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. తలకొండపల్లిలో వంటావార్పు చేశారు.

ఉద్యమకారులకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి

- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి రవీందర్ రావు, రమేష్ గౌడ్




నవతెలంగాణ-హైదరాబాద్

ఉద్యమ నాయకుడు, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, బీసీ నేత, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీకి ఈసారి కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోనుగోటి రవీందర్‌రావు, రమేష్ గౌడ్ సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ సందర్భంగా మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్నో ఆటుపోట్లు అవమానాలు ఎదుర్కొన్నా భయపడకుండా నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమాన్ని, టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన ప్రతి గడపకు తీసుకెళ్లి ఉద్యమాన్ని నడిపించారని అన్నారు. ఇప్పటికీ ఉద్యమకారులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాల ఆదుకుంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల ప్రకారం పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీకి కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరేసి కేసీఆర్‌కు కానుకగా, అసెంబ్లీకి పంపించే బాధ్యత తీసుకొని పనిచేస్తామని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ నాయకులు ముక్తకంఠంతో నినదిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి ఉద్యమకారునికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు, కల్వకుర్తి నియోజకవర్గ గొర్రెల కాపరుల సంఘం నాయకులు కాలె వెంకటేష్ కురుమ (కేవీకే), రావిచేడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మొబీన్ పాల్గొన్నారు.

అనవసరంగా అరెస్ట్ చేయొద్దు

- అది వారికి అవమానకరం • వ్యక్తిగత స్వేచ్ఛకు భంగకరం పోలీసులకు • సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ: అనవసరంగా ఎవరినీ అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు పోలీసులను ఆదేశించింది. కారణం లేకుండా అరెస్ట్ చేస్తే దానిని వారు అవమానకరంగా భావిస్తారని, అదీకాక వారి వ్యక్తిగత స్వేచ్ఛకు అది భంగకరమని తెలిపింది. అరెస్ట్ చేసే ముందు తమ ముందు హాజరు కావాల్సిందిగా నిందితుడికి నోటీసులు ఇచ్చే విషయంపై అర్నేష్ కుమార్‌కు, బీహార్ ప్రభుత్వానికి మధ్య నడిచిన కేసులో గతంలో న్యాయస్థానం ఏం చెప్పిందో దానిని కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. వివిధ నేరాలను విచారిస్తున్న క్రిమినల్ కోర్టులు, సెషన్స్ కోర్టులు పాటించాల్సిన మార్గదర్శకాలను నోటిఫికేషన్ల రూపంలో జారీ చేయాలని హైకోర్టులను ఆదేశించింది. జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

నిందితుడిని అరెస్ట్ చేసే ముందు అతనిని తమ ఎదుట హాజరు కావాల్సిందిగా సెక్షన్ 41-ఏ ప్రకారం పోలీసులు నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని 2014లోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ తీర్పులోని అంశాలనే పునరుద్ఘాటిస్తూ తాజాగా అన్ని రాష్ట్రాల డీజీపీలకు ఆదేశాలు జారీ చేసింది. 'అన్ని దిగువ కోర్టులకు, రాష్ట్రాలలోని పోలీస్ అధికారులకు ఎనిమిది వారాలలో మార్గదర్శకాలు, ఆదేశాలు, శాఖాపరమైన సర్క్యులర్లు జారీ చేయండి' అని ఆదేశించింది. కోర్టు ఆదేశాల అమలుపై అన్ని రాష్ట్రాలు, హైకోర్టులు వాటి రిజిస్ట్రార్ల ద్వారా అఫిడవిట్లు దాఖలు చేయాలని నిర్దేశించింది. ఒక కేసులో పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ జార్ఖండ్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై దాఖలైన అప్పీలు విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిందితుడైన పిటిషనర్ విచారణకు సహకరిస్తున్నారని కోర్టు అభిప్రాయపడింది.

ఏమిటీ కేసు?

పిటిషనర్ అయిన యువకుడిని 2020లో ఓ మహిళతో వివాహం జరిగింది. భార్య కుటుంబ సభ్యులు తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారంటూ పిటిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి ప్రతిగా ఆ మహిళ తన భర్త, అతని బంధువులపై వరకట్న వేధింపుల కేసు పెట్టింది. దీంతో పిటిషనర్ ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేశాడు. అయితే సెషన్స్ కోర్టులోనూ, ఆ తర్వాత హైకోర్టులోనూ అతనికి ముందస్తు బెయిల్ లభించలేదు. దీనిపై అతను సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దిగువ కోర్టుల ఆదేశాలను సుప్రీం తప్పుపట్టింది.

భద్రాచలం వరదకు కరకట్టలు అసాధ్యం

భూసేకరణతోపాటు భారీ వ్యయం

- నిర్వాసితుల తరలింపుకే ప్రాధాన్యం
- సాంకేతిక అంశాలపై ప్రత్యేకంగా మరో కమిటీ :నీటిపారుదల శాఖ సమీక్షలో రజత్‌కుమార్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భద్రాచలంలో వరదలతో కరకట్టలుకట్టడం అసాధ్యమని కమిటీ తేల్చిచెప్పింది. భూసేకరణతో పాటు నిర్మాణ వ్యయం అధికమవుతుందని అభిప్రాయపడింది. రెండేండ్ల కింద వరదలతో కమిటీ వేసిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తు చేసింది. ఈ సంవత్సరం కూడా వరద ప్రభావం కొంతమేర పడింది. దీంతో దీనిపై శాశ్వత పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజత్‌కుమార్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీ సమావేశం జరిగింది. దీనికి ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు సి.మురళీధర్, జి.అనిల్‌కుమార్, బి.హరిరామ్, నాగేంద్రరావుతో పాటు సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే ఆయా టెరిటోరియల్ చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం వరదపై నాగేంద్రరావు నేతృత్వంలోని సబ్‌కమిటీ నివేదికపై చర్చ జరిగింది. భద్రాచలం వరద నివారణకు కరకట్టలు కట్టేకన్నా నివాస ప్రాంతాలు, నిర్వాసితులను తర చోట్లకు తరలించడమే మేలని కమిటీ సిఫారసు చేసింది. దీనిపై మరింత లోతుగా అధ్యయనం కోసం ఒక సాంకేతిక కమిటీని వేయాలనీ, ఈకమిటీ నెలరోజుల్లోపు నివేదిక అందించాలని రజత్‌కుమార్ ఆదేశించారు. తెలుగు రాష్ట్రాతోపాటు బ్రహ్మపుత్ర, గంగానది బేసిన్‌లోని ప్రాంతాలను కూడా కమిటీ పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలపై అధ్యయనం చేసి తగిన నివేదికను అందించాలని నిర్దేశించారు.

కడెం ప్రాజెక్టుకు అదనపు స్పిల్‌వే

కడెం ప్రాజెక్టు స్పిల్‌వే సామర్థ్యం ఐదు లక్షల క్యూసెక్కులను చేర్చడానికి వీలుగా అదనపు స్పిల్‌వే నిర్మాణంపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని రజత్‌కుమార్ అన్నారు. ప్రస్తుతం 3.82 లక్షల క్యూసెక్కుల వరద వెళ్లేలా స్పిల్‌వే ఉందనీ, వరద అంతకంటే ఎక్కువగా రావడంమూలంగా సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగి 65 ఏండ్లు పూర్తయినా, కొన్ని సమస్యలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్(డీఎస్ఆర్‌పీ) సిఫారసులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు కడెం ప్రాజెక్టుపై మాజ ఈఎన్సీ, నిపుణుడు రామరాజు సిఫారసులపై కూడా చర్చించారు. ప్రాజెక్టు గేట్లన్నీ పాతవనీ, వాటిని మార్చాలన్నారు. దీంతో పాటు కడెం క్యాచ్‌మెంట్ ఏరియాలో ఆటోమేటిక్ రెయిన్‌గేజ్ స్టేషన్లు పెట్టి, వరద సమాచారాన్ని ముందు పసిగట్టి, గేట్లు ఎత్తివేయాలని సూచించారు. ఆకస్మిక వరదల మూలంగానే కడెం ప్రాజెక్టుకు సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ముందు వరదలను అంచనా వేసి గేట్లు ఎత్తి ఉంచితే, సమస్యలు రావని అభిప్రాయపడ్డారు. అలాగే నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టులో భాగంగా డెసిషన్ సపోర్టు సిస్టమ్‌ను కడెం ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేయాలని తాజాగా నిర్ణయించారు.

రూ.30 కోట్లతో తాత్కాలిక మరమ్మతులు

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలతో 590కి పైగా చెరువులకు గండ్లు పడ్డాయనీ, వీటికి శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయడానికి రూ.294 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. అయితే తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులకు రూ. 30 కోట్లు వ్యయం చేయనున్నట్టు చెప్పారు. రెవెన్యూ శాఖ నుంచి 5073 మంది రెవెన్యూ సహాయకులను లష్కర్లుగా నియమించనున్నట్టు తెలిపారు. వీరేకాక మరో 877 మంది పనిచేస్తున్నారనీ, వారి విద్యార్హతలన్నీ పరిశీలన అనంతరం తగిన నిర్ణయం తీసుకోనున్నట్టు వివరించారు.

వ్యవస్థ కుప్పకూలింది

(మొదటిపేజీ తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేసింది. మణిపూర్‌లో జరిగిన దారుణాలపై సకాలంలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంలో పోలీసులు దారుణంగా విఫలమయ్యారని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మండిపడింది. రాష్ట్రంలో జాతుల మధ్య తలెత్తిన ఘర్షణలను నివారించడంలో పోలీసుల వైఫల్యాన్ని ఎత్తిచూపింది. 'ఘర్షణలు ప్రారంభమైన మే నెల నుండి ఇప్పటి వరకూ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని ప్రభుత్వ నివేదిక తేటతెల్లం చేస్తోంది. రాష్ట్రంలో అసలు చట్టమన్నదే అమలు కాలేదు. శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తి వైఫల్యం కన్పిస్తోంది. ప్రజలను, చట్టాలు కాపాడలేకపోతే ఇక వారికి దిక్కెవరు?' అని రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నించింది.

పోలీసుల నిష్క్రియాపరత్వం

కేసుల విచారణ నత్తనడక నడుస్తోందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. సంఘటనలు జరిగిన సమయం, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన సమయం, సాక్షుల స్టేట్‌మెంట్లు తీసుకున్న సమయం...ఈ మూడింటి మధ్య చాలా కాలహరణం జరిగిందని తెలిపింది. అరెస్టులు కూడా చాలా తక్కువ సంఖ్యలో జరిగాయని చెప్పింది. రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితుల కారణంగా పోలీసులు కొన్ని పరిమితులకు లోబడి వ్యవహరించి ఉంటారని తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ స్పందిస్తూ 'మే 4 నుండి జూలై 27 వరకూ పోలీసుల నిష్క్రియాపరత్వం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. కనీసం ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేయలేని పరిస్థితి నెలకొన్నదా? ఏవో ఒకటి రెండు కేసులలో తప్ప ఎక్కడా అరెస్టులు జరగలేదు. కొన్ని చోట్ల సంఘటన జరిగిన రెండు నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితుల స్టేట్‌మెంట్లు కూడా తీసుకోలేదు' అని ఎత్తిచూపారు. విచారణను సీబీఐకి అప్పగించడాన్ని ప్రస్తావిస్తూ ఆరు వేలకు పైగా కేసులను ఒక్క దర్యాప్తు సంస్థ ఎలా విచారించగలదని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక కేసుల విచారణలో సీబీఐ తలమునకలై ఉన్నదని, ఆ సంస్థ కూడా అచేతనంగా ఉండిపోతోందని వ్యాఖ్యానించారు.

అసమగ్ర నివేదిక

కేసుల విచారణలో పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే నివేదిక ఇవ్వడాన్ని న్యాయస్థానం తప్పుపట్టింది. ఒక సంఘటనలో తల్లిని కారు నుండి బయటికి లాగి కుమారుడితో సహా చిత్రవధ చేశారు. సంఘటన మే 4న జరిగితే జూలై 23న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరో ఘటనలో ఓ వ్యక్తిని చంపేసి, అతని ఇంటిని తగలబెడితే రెండు నెలల తర్వాత కేసు పెట్టారు. మరో ఘటనపై విచారణ మొదలైనప్పుడే సీసీటీవీ దృశ్యాలు అదృశ్యమై పోయాయి. నూట యాభై మంది చనిపోయారని రాష్ట్ర ప్రభుత్వ నివేదిక చెబుతోంది. అందులో 59 మంది మే 3-5 తేదీల మధ్యనే ప్రాణాలు కోల్పోయారు.మే 27-29 తేదీల మధ్య మరో 28 మంది బలయ్యారు. జూన్ 9న జరిగిన హింసలో 13 మంది చనిపోయారు. ప్రభుత్వం సమర్పించిన నివేదిక అసమగ్రంగా ఉన్నదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 'మీరు చెబుతున్న కేసులలో ఎన్ని హత్యకు సంబంధించినవో, ఎన్ని అత్యాచారాలకు సంబంధించినవో తెలపలేదు. గృహదహనాలు, దోపిడీలు, ఆస్తుల విధ్వంసాలు, ప్రార్థనా స్థలాల ధ్వంసాలు వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలపలేదు' అని నిలదీసింది. తదుపరి విచారణ జరిగే ఆగస్ట్ 7వ తేదీ నాటికి అదనపు సమాచారం అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది.

ఎన్నికల కోడ్ వచ్చేలోపు టీఆర్టీ నోటిఫికేషన్ ఇవ్వాలి

డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ)పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. వచ్చేనెల 15న టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున ఎన్నికల కోడ్ వచ్చేలోపు టీఆర్టీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించినట్టుగా 10 వేల ఉపాధ్యాయ పోస్టులకు టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది అభ్యర్థులు ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఆయా పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ త్వరగా అనుమతి ఇచ్చి ఎన్నికల కోడ్ వచ్చే లోపే నోటిఫికేషన్ జారీ చేసేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇండియా వైపు లేం.. ఎన్డీయే వైపూ లేం...

ఎవరి వైపూ ఉండం

- అయినా ఒంటరిగా లేం.. మిత్రులతో కలిసే ఉన్నాం : మహారాష్ట్ర పర్యటనలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాము ప్రతిపక్ష ఇండియా కూటమి వైపు గానీ, అధికార ఎన్డీయే కూటమి వైపుగానీ లేమని సీఎం కేసీఆర్ అన్నారు. ఎవరి వైపూ లేమనీ, ఉండబోమనీ ఆయన స్పష్టం చేశారు. అయినా తాము ఒంటరిగా లేమనీ, మిత్రులతో కలిసే ఉన్నామని తెలిపారు. మంగళవారం మహారాష్ట్ర పర్యటనకు వెళ్లిన కేసీఆర్... అక్కడి కొల్హాపూర్‌లోగల సాహూ మహారాజ్ సమాధిని సందర్శించారు. పుష్పాంజలి ఘటించి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'నయా ఇండియా అంటే ఏమిటి...?' అని ప్రశ్నించారు. 50 ఏండ్లపాటు వాళ్ల (కాంగ్రెస్) అధికారంలో ఉన్నా దేశంలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల అన్ని రంగాల్లోనూ మార్పు జరగాలని ఆకాంక్షించారు. తమ పార్టీ ఎన్నికల యుద్ధ గంటను మోగించిందని చెప్పారు. మహారాష్ట్రలో తమ పనిని ప్రారంభించామని తెలిపారు. మొత్తం 14.10 లక్షల మంది పదాధికారులు ఉన్నారనీ, ఇప్పటి వరకూ 50 శాతం పని పూర్తయిందని చెప్పారు. మరో 15 నుంచి 20 రోజుల్లో గ్రామగ్రామాన పూర్తి స్థాయిలో పనిని ప్రారంభిస్తామని వివరించారు. మహారాష్ట్ర అద్భుత వనరులున్న రాష్ట్రమని అన్నారు. అయినా ఔరంగాబాద్ లాంటి ప్రాంతాల్లో నీటి ఇబ్బందులు తప్పటం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నాభావ్ సాఠేకు భారతరత్న ఇవ్వాలి

మహారాష్ట్రకు చెందిన ప్రముఖ మాతంగి దళిత కవి, దేశం గర్వించదగ్గ ప్రజా కవి అన్నాభావ్ సాఠేకు దేశ పాలకులు సరైన గుర్తింపు ఇవ్వలేదని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా అక్కడి వాటేగాల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... సాఠేకు భారతరత్న బిరుదును ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాతంగి సమాజానికి మహారాష్ట్ర ప్రభుత్వం సరైన ఆదరణ, గుర్తింపు ఇవ్వటం లేదన్నారు. వారికి ఎమ్మెల్యేలుగా, ప్రజా ప్రతినిధులుగా చట్టసభల్లో భాగస్వామ్యం కల్పించటం లేదని చెప్పారు. ఆ సమాజానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందజేస్తామని వివరించారు.

సీఎంకు 'ప్రగతి రథం' డ్రైవర్ల కృతజ్ఞతలు

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు సీఎం కేసీఆర్ ప్రగతి రథం (ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు వెళ్లినప్పుడు వాడే స్పెషల్ బస్సు) డ్రైవర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీకి చెందిన డ్రైవర్లు శ్రీహరి, వెంకటేశ్, మెకానిక్ నటరాజ్ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

ఎన్ఎస్‌సీకి స్వతంత్ర ప్రతిపత్తి ఆలోచన లేదు

- కేంద్రం స్పష్టీకరణ



న్యూఢిల్లీ : జాతీయ గణాంకాల కమిషన్ (ఎన్ఎస్ఎస్)కు చట్టం ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్‌లోని సభ్యులను రాజకీయ జోక్యం లేకుండా నియమించి, తద్వారా దానిని బలోపేతం చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అని రాజ్యసభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ సహాయ మంత్రి రావ్ ఇందర్‌జిత్ సింగ్ సమాధానమిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు. ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ సిఫార్సుల మేరకే కమిషన్ ఛైర్మన్, సభ్యుల నియామకం జరుగుతుందని ఆయన చెప్పారు. అందువల్ల కమిటీకి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆలోచన ఏదీ ప్రస్తుతానికి ప్రభుత్వానికి లేదని అన్నారు. అంతేకాక కమిషన్‌కు ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి కల్పించే ప్రతిపాదన కానీ, గణాంక వ్యవస్థ పర్యవేక్షణ కోసం చట్టపరమైన అధికారాలు కల్పిస్తూ సాంకేతిక విభాగాన్ని ఏర్పాటు చేసే ఆలోచన కానీ లేదని కూడా ఆయన తెలిపారు.

మన దేశంలో సమాచార సేకరణ, నివేదికల తయారీ వ్యవస్థలపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్న విషయం తెలిసిందే. మోడీ ప్రభుత్వం అనేక సర్వే నివేదికలను వెలుగులోకి తేకుండా తొక్కి పడుతోంది. కొన్ని సర్వేలను సకాలంలో చేపట్టడం లేదు. కోవిడ్ సాకు చూపి ఇప్పటికీ జనగణన ప్రక్రియను మొదలు పెట్టడం లేదు.

బ్రిడ్జి గిర్డర్ యంత్రం పడి 20 మంది కార్మికులు మృతి

- మహారాష్ట్రలో ఘోరం



షాహాపూర్ (మహారాష్ట్ర) : మహారాష్ట్రలోని థానే జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. షాహా పూర్ తాలుకాలో ఖుతాడి సర్లాంబే గ్రామంలో ఉదయం 1 గంట ప్రాంతంలో సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే మూడో దశ నిర్మాణ సమయంలో గిర్డర్ యంత్రం కూలిపోవడంతో 20 మంది కార్మికులు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు సైట్ ఇంజనీర్లు, 12 మంది కార్మికులు ఉన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనుల్లో భాగంగా బ్రిడ్జి నిర్మిస్తున్నారు. ఒక్కసారిగా గిర్డర్‌లు మోసే యంత్రం 100 అడుగుల ఎత్తు పైనుంచి కార్మికులపై పడింది. ఘటనాస్థలంలోనే 15మంది కార్మికులు మతి చెందారు. గాయాలపాలైన ముగ్గుర్ని సమీప ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను షాహాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. ప్రమాద సమాచారం తెలిసివెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. స్థానికులు వెంటనే స్పందించి సహాయక బృందాల కంటే ముందుగా సహాయక చర్యలు ప్రారంభించారు. ఘటనా స్థలాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరిశీలించారు. మృతుల కుటుంబాలు ఒక్కొరికి రూ 5 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.మరోవైపు లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు కార్యక్రమం కోసం మంగళవారం పూణేకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ప్రమాదంపై స్పందించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ 2 లక్ష పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ 50 వేల సహాయం ప్రకటించారు.

హర్యానాలో మతోన్మాద దుశ్చర్యలను ఖండించిన సీపీఐ(ఎం)



న్యూఢిల్లీ : హర్యానాలోని మేవాత్ ప్రాంతంలో చెలరేగిన మతోన్మాద దుశ్చర్యలను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. నుహ్‌లో తొలుత ప్రారంభమైన అల్లర్లు తర్వాత గురుగావ్‌కు విస్తరించాయి, అటుపై చోటు చేసుకున్న అల్లర్లు, గృహ దహనాల సంఘటనల్లో ఐదుగురు మరణించడానికి దారి తీశాయి. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే మొత్తంగా ఈ పరిస్థితులకు కారణమని, పైగా ఆ పరిణామాలకు ప్రభుత్వం కూడా పరోక్షంగా సహకరించిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. బ్రజ్ మండల్ యాత్ర నిర్వహణ సాకుతో, హిందూత్వ శక్తులు - బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్‌లు సామాజిక మాధ్యమాల్లో అత్యంత రెచ్చగొట్టే రీతిలో ప్రచారాన్ని ప్రారంభించాయి. నాసిర్, జునైద్‌లను వేధించి చంపేసిన కేసుతో సంబంధమున్న మోనూ మనేసర్ ఈ యాత్రలో పాల్గొనాల్సిందిగా తన మద్దతుదారులకు బహిరంగంగానే పిలుపిచ్చాడు. బాధ్యతాయుతమైన నుహ్ ప్రజల విజ్ఞప్తులను పట్టించుకోకుండా, మనేసర్‌పై చర్యలు తీసుకోవడానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం యాత్రకు అనుమతినిచ్చింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, అవాంఛనీయ సంఘటనలు తలెత్తిన పక్షంలో వాటిని నివారించేందుకు ఎలాంటి సన్నాహక చర్యలు చేపట్టకుండా యాత్రను అనుమతించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని మతోన్మాద ధోరణులను రెచ్చగొట్టాలనే ఏకైక లక్ష్యంతో ఒక పద్ధతి ప్రకారం జరిగిన ఈ ప్రయత్నాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో నిర్ద్వంద్వంగా ఖండించింది.

ఈ విద్వేష నేరాన్ని ఖండించాలి..సీపీఐ(ఎం)

ముంబయి వెళుతున్న రైల్లో ఆర్‌పిఎఫ్‌కి చెందిన కానిస్టేబుల్ తన సీనియర్‌ని, మరో ముగ్గురు ప్రయాణికులను కాల్చి చంపిన ఘటనను ఒక వ్యక్తి కలత చెందిన మనస్సుతో చేసిన చర్యలుగా చూడరాదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో పేర్కొంది. తొలుత మతి స్థిమితం సరిగా లేని వ్యక్తి జరిపిన కాల్పులుగా పేర్కొన్న అధికారులు ఆ సంఘటనపై దర్యాప్తుకు చర్యలు తీసుకున్నారు. హత్యకు గురైన వారందరూ ముస్లింలేనని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ఆ కానిస్టేబుల్ ఒక కోచ్ నుండి మరో కోచ్‌లోకి పరిగెడుతూ ముస్లింలనే లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడని పేర్కొంది. ముస్లింలను ముప్పు కలిగించే వారిగా పేర్కొంటూ వారికి వ్యతిరేకంగా మతోన్మాద డిక్షనరీలోని ప్రతి మాటను ఉపయోగిస్తూ అధికారంలో వున్న వారు ప్రతి రోజూ చేసే విద్వేష ప్రసంగాల ప్రత్యక్ష ఫలితమే ఈ కాల్పులని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ముస్లింలకు పాకిస్తాన్ నాయకత్వం వహిస్తోందని, వారు భారత్‌లో జీవించాలనుకుంటే మోడీ, యోగీలకు ఓటు వేయాల్సిందేనని ఆ వ్యక్తి ప్రత్యేకంగా పేర్కొంటున్న వీడియో బయటకు వచ్చింది. అయితే ఈ వీడియో విశ్వసనీయమైనదో కాదో నిర్ధారించాల్సి వుంది. బీజేపీ నేతలు ఉపయోగించే భాషనే ఆ వ్యక్తి కూడా ఉపయోగించాడు. విద్వేష ప్రసంగాలెప్పుడూ దేశ వినాశకరమైన పర్యవసానాలకే దారి తీస్తాయని, అటువంటి వాటిని కఠినంగా ఎదుర్కొనాల్సి వుందని సుప్రీం కోర్టు పదే పదే హెచ్చరిస్తూ వస్తోంది. భద్రత కల్పించడానికి అధికారికంగా నిర్దేశించబడిన వారిపై ఇటువంటి మతోన్మాద ఆలోచనా ధోరణి ప్రభావం చూపుతుందని ఈ సంఘటన స్పష్టంగా రుజువు చేసిందని, ఇది మరింత ఆందోళన కలిగించే అంశమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. హిందూత్వ శక్తుల విషపూరితమైన ఎజెండా దేశాన్ని లోతైన అగాధంలోకి నెడుతోందని, ఖండించదగిన ఈ చర్య భారతదేశానికి మేల్కొలుపు వంటిదని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఖనిజ సంపద దోపిడీకే మణిపూర్ అల్లర్లు

మెయితీల ఆకృత్యాలకు పాలకుల వత్తాసు

- అమిత్‌షా పర్యటన తర్వాత పెరిగిన హింస: ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మణిపూర్‌లో విస్తారంగా ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టడానికి సాగుతున్న కుట్ర ఫలితంగానే అక్కడ హింస చెలరేగుతోందని రాజకీయ శాస్త్రవేత్త, హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఇండియా (మెఫి) మంగళవారం ఏర్పాటు చేసిన 'మెఫి టేక్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన మెయితీ తెగ వారిని రెచ్చగొట్టి, వారి ఆకృత్యాలకు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. విభజించి పాలించు సిద్ధాంతాన్ని పాటిస్తున్న ప్రభుత్వాలు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండటం వల్లే హింస మరింత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార వర్గాలకు సన్నిహితంగా ఉన్న మెయితీలకు దొడ్డిదారిన ప్రభుత్వ ఆయుధాలు అందుతున్నా స్థానిక పోలీసులు, పారా మిలిటరీ బలగాలు మౌనం పాటిస్తున్నాయని ఆరోపించారు. మూడు వేల నుంచి నాలుగు వేల దాకా తుపాకులను, రెండు నుంచి మూడు లక్షల దాకా బుల్లెట్లను మెయితీలు లూటీ చేస్తే.. తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన భద్రతా దళాలు ఆయుధాలు అప్పజెప్పండి అంటూ ప్రాధేయపడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటిదాకా మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో, పరిసర ప్రాంతాల్లో నివసిస్తూ ప్రభుత్వ కాంట్రాక్టులతో ధనికులుగా మారిన మెయితీలు ఇప్పుడు కొండ ప్రాంతాల్లోని అటవీ సంపదపై కన్నేశారని తెలిపారు. వాస్తవానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మణిపూర్‌లో పర్యటించిన తర్వాతే అక్కడ ఘర్షణలు మరింత ఎక్కువయ్యాయని చెప్పారు. దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలన్న ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యాలను సాధించడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

గుజరాత్‌లో జరిగిన నరమేధం కానీ, ఇప్పుడు మణిపూర్‌లో జరుగుతున్న దురాఘతాలు కానీ అందులో భాగమేనని చెప్పారు. క్రిస్టియన్‌లైన కుకీలకు చెందిన 300 చర్చీలను మెయితీలు కూల్చేయడం దారుణమన్నారు.

ఈ కార్యక్రమానికి మెఫీ ట్రస్టీ, సీనియర్ జర్నలిస్టు, ఆలపాటి సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

మెఫీ మేనేజింగ్ ట్రస్టీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి ఏ రాజేష్, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తు కింద కేంద్రం రూ.5వేల కోట్లు కేటాయించాలి

- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి : సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో భారీవర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు కింద రూ.5 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ పట్టణంలో వరద ముంపునకు గురైన నయీంనగర్ పెద్ద మోరీ, జవహర్ నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి చాడ సందర్శించారు. అనంతరం బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులకు తీరని నష్టం జరిగిందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి వెళ్లడంతో సరిపోదని, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కేవలం రూ. 500కోట్లు కేటాయించడం కంటితుడుపు చర్యగానే ఉందని, వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత నివారణా చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్, హన్మకొండ పట్టణాల్లో నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయని, వాటిపై పెద్ద పెద్ద భవనాలు నిర్మించడం వల్లనే కాలనీలు ముంపునకు గురయ్యాయని తెలిపారు. పాలకుల అలసత్వం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ఆక్రమణకు గురైన నాలాలపై సర్వే చేసి, నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. నాలాలు వెడల్పు చేయాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సూచించారు. ఇటీవల వరదల వల్ల కొట్టుకొని పోయిన, కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, వరదల వల్ల మృతిచెందిన వారికి ఎక్స్‌గ్రేషియా అం దించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ కు ఏటా రూ.300 కోట్లు ఇస్తామని చెప్పిన సీఎం మాట నీటిమూటగా మారిందని, స్మార్ట్ సిటీ కింద ప్రకటించిన కేంద్రం ఏమిచ్చిందో బీజేపీ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.20వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పశువులు చనిపోయి నష్ట పోయారని, యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఆదరి శ్రీనివాస్, మారు పాక అనిల్‌కుమార్, కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, మాలోతుశంకర్, మునిగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే లక్ష రుణమాఫీ చేయాలి

- విపత్కర పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం బాసటగా నిలవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవ తెలంగాణ- అచ్చంపేట

గత ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ.. లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సోమవారం అచ్చంపేట పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో దేశనాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. రైతులకు లక్ష రుణమాఫీ చేస్తామన్న హామీని సీఎం కేసీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. భారీ వర్షాలతో నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ.. ఎరువుల ధరలను విపరీతంగా పెంచుతూ.. సబ్సిడీలు తగ్గిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి బాసటగా నిలవాలని సూచించారు. పీఎం కిసాన్ సమ్మాన్ రూ.2000 రైతులను ఆదుకునే విధంగా లేదని, ఏడాదికి మూడు దఫాలుగా రూ.6000 చొప్పున 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట బీమా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేకూర్చేవిధంగా ఉందని, దాన్ని రైతులకు ఉపయోగకరంగా మార్చాలని అన్నారు. ఆయా పంటలకు మద్దతు నిర్ణయించి, కేంద్రంలో చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, చింత ఆంజనేయులు, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, శివవర్మ శ్రీనివాసులు, అశోక్ మల్లయ్య, నిర్మల, బాలస్వామి, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

కార్మిక చట్టాల నిర్వీర్యానికి కుట్రలు : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ- మిర్యాలగూడ

కార్మికులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. నేడు సమాజంలో అన్ని పనులనూ యంత్రాలతో చేయడం వల్ల కార్మికులకు పని దొరకడం లేదని తెలిపారు. కార్మికులకు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పాలకులు పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలుగా మార్చి కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికుల కుటుంబాలు వీధినపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం శ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ కార్పొరేట్ల కోసం పనిచేస్తున్నదని, పేదలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసి హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మిక చట్టాలు లేకుండా చేసేందుకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని చెప్పారు.

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బీజేపీ రాజకీయ లబ్ది కోసం ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను గుర్తించి అప్రమత్తతతో ఉండాలని కార్మికులకు సూచించారు. ప్రతి కార్మికునికీ విద్య వైద్యం ఉచితంగా అందించడంతో పాటు ఉపాధి కల్పించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదలు, కార్మికుల పక్షాన పోరాడే నాయకులను చట్టసభలకు పంపించాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉండి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుకోవాలన్నారు. కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎంనాయుడు, సీపీఐ(ఎం) నాయకులు భావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, యూనియన్ అధ్యక్షులు మందరాజు తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం

ఊపిరి పీల్చుకున్న వరద బాధితులు

నవతెలంగాణ - భద్రాచలం

భద్రాచలం వద్ద గోదావరి మంగళవారం మరింత తగ్గుముఖం పట్టింది. ఉదయం 10 గంటలకు 32 అడుగులు ఉన్న గోదావరి, రాత్రి 7 గంటలకు 28.40 అడుగులకు చేరుకుంది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదావరి కూడా అదే రీతిన తగ్గటంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సారి మూడో ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించింది. ఇక వరదల నెలగా భావించే ఆగస్టులోకి ప్రవేశించడంతో మళ్లీ టెన్షన్ అలముకుంది. ఇప్పటికే అనేక నష్టాలను, ఇక్కట్లను చవిచూసిన గోదావరి ప్రాంత ప్రజలు.. ముమ్ముందు ఎలా ఉండబోతుందోనని ఆందోళనలో ఉన్నారు.

ఇదిలా ఉండగా గోదావరి వరదలతో పునరావాస కేంద్రాలకు తరలిన వరద బాధితులు ఇంటి ముఖం పడుతున్నారు. ఇంట్లో పేరుకుపోయిన బురదను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

కండ్లకలకపై ప్రజలకు అవగాహన కల్పించాలి

అధికారులకు మంత్రి హరీశ్ రావు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా కండ్లకలక కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆ వ్యాధి రాకండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాప్తి నివారణా చర్యలు, చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కండ్లకలక, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల తమ వైద్యారోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు. కండ్లకలక విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ తరహా ఇన్ఫెక్షన్ కారణంగా ప్రమాదకర పరిస్థితులేమి ఏర్పడవని స్పష్టం చేశారు. సరోజినీ దేవి కంటి ఆస్పత్రి వేళలు పెంచాలని ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజలింగంను మంత్రి ఆదేశించారు.

తెలుగులోనూ.... ఏఎన్ఎం పరీక్ష

ఎంపీహెచ్ఏ ఫిమేల్ (ఏఎన్ఎం) పరీక్ష నిర్వహణ విషయంలో ఏఎన్ఎంల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వారి కోరిక మేరకు పరీక్షను ఇంగ్లీష్‌తో పాటు, తెలుగులోనూ నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వారికి ఉచితంగా శిక్షణ ఇప్పించాలనీ, అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని ఆదేశించారు. దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారికి తగిన వెయిటేజ్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీని ఆదేశించారు.

'ఇండియా' కూటమి ఏర్పాటు ఆహ్వానించదగిందే..

- ఎంసీపీఐ(యు) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సెక్యులర్, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఏర్పడ్డ 'ఇండియా' కూటమి ఏర్పాటును ఆహ్వానిస్తున్నామనిఎంసీపీఐ(యు) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, ఆర్ఎంపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగ రామ్ పాస్ల తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో ఎంసీపీఐ (యు), ఆర్ఎంపీఐ సంయుక్తంగా ఏర్పడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) సమావేశాల ముగింపు సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు. మతోన్మాద ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ప్రజాసమీకరణ చేయనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే మణిపూర్‌లో మారణహోమం జరిగిందని ఆరోపించారు. ఆదివాసీ ప్రజల ప్రాణాలపై, ఆస్తులపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ప్రజలందరి సమక్షంలో నగ్నంగా ఊరేగిస్తూ లైంగిక దాడులకు పాల్పడిన హీనమైన చర్యల వల్ల దేశమంతా సిగ్గుతో తల దించుకున్నదని తెలిపారు. ఆ ఘటనపై మోడీ తన నేర పూరిత ఉదాసీన ప్రకటన, స్పందనను తీవ్రంగా తప్పు పడుతున్నామన్నారు. తక్షణమే మణిపూర్ సీఎంను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

వివరించిన హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరంగల్ మహ నగరపాలక సంస్థ పరిధిలో వరద నష్టాన్ని అంతర్ మంత్రిత్వ శాఖ కేంద్ర బృందం మంగళవారం పరిశీలించింది. ఏడుగురు సభ్యుల కేంద్ర బృందంలో ఎన్‌డీఎంఏ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి (టీం లీడర్), డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల్, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూను స్వామి, హైదరాబాద్ ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్య పాండే ఉన్నారు. ఈ బృందం గ్రేటర్ వరంగల్‌లో దెబ్బతిన్న ఇండ్లు, రహదారులతో పాటు దెబ్బతిన్న పంటలు, వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ముందుగా హన్మకొండ కలెక్టరేట్‌లో హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరద ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం వరదలతో దెబ్బతిన్న, నష్టపోయిన వివరాలను కేంద్ర పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా కేంద్ర బృందానికి వివరించారు. వరంగల్ నగరంలో జులై 18 నుంచి 27 వరకు 600 ఎంఎం వర్షపాతం నమోదయిందని కమిషనర్ తెలిపారు. దెబ్బతిన్న 150.61 కి.మీ సీసీ రోడ్లకు రూ110.71 కోట్లు, 82.73 కి.మీ బీటీ రోడ్డుకు రూ.92.94 కోట్లు, 84.56 కి.మీ మెటల్ రోడ్డుకు రూ.43.55 కోట్లు, 75.23 కి.మీ గ్రావెల్ రోడ్డుకు రూ. 9.37 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. అలాగే, 128 కి.మీ మురుగు కాలువలకు రూ.63.9 కోట్లు, 71 కల్వర్టులకు రూ.52.41 కోట్లు, 41.3 కి.మీ మంచినీటి పైప్‌లైన్‌లకు రూ.25 కోట్లు నష్టం జరిగిందని వివరించారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌కు.. 535 కంప్లైంట్స్ రాగా 5 రెస్పాన్స్ టీమ్‌ల ద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, నగరంలో 199 కాలనీలు పాక్షికంగా నీటిలో మునగగా క్లియర్ చేసినట్టు తెలిపారు. పడిపోయిన 32 వృక్షాలను తొలగించామన్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ద్వారా 27 ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు 3500 వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి భోజన సదుపాయం కల్పించినట్టు తెలిపారు. అనంతరం కేంద్ర బృందం కలెక్టర్లు కమిషనర్, అధికారులతో కలిసి గ్రేటర్ వరంగల్ పరిధిలోని జవహర్ నగర్, పోతననగర్ ప్రాంతంలో భద్రకాళి బండ్ చెరువుకు గండిపడిన ప్రాంతాన్ని, బొంది వాగు ప్రాంతాన్ని పరిశీలించారు. కేంద్ర బృందంతో అడిషనల్ కలెక్టర్ జి.మహేందర్, నీటి పారుదల శాఖ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆర్ అండ్ బీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సంపాదకీయం

ప్రాధాన్యతాంశాల విస్మరణ...

శాసనసభకు మరికొద్ది నెలల్లో ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో... అసెంబ్లీ సమావేశాలకు రెండు రోజుల ముందుగా సోమవారం నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నది. కీలకాంశాలపై తీర్మానాలు చేసి... వాటిని వెంటనే అమలు చేయాలంటూ ఉన్నతాధికారులను, కలెక్టర్లను ఆదేశించింది. ప్రజా

> రైతు బంధు, రైతు బీమాతోనే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయనే ధ్యాసలో ఉన్న ప్రభుత్వం... రుణమాఫీపై దృష్టి సారించకపోవటం రైతన్నకు నిజంగా శాపమే. ఇక డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి అసలు చెప్పనక్కర్లేదు. అనేక జిల్లాలు, మండలాల్లో లక్షలాదిగా దరఖాస్తులు వస్తే... వేలల్లో మాత్రమే ఇండ్లు కట్టించారు. ఆ కట్టించిన వాటిని కూడా లబ్దిదారులకు అందజేయకపోవటంతో కొన్ని చోట్ల అవి శిథిలావస్థకు చేరటం బాధాకరం. మరికొన్ని చోట్ల కట్టించిన ఇండ్లు కూడా ఇప్పటికే పెచ్చులూడుతుండటం, చిన్నపాటి వర్షానికే కురుస్తూ ఉండటం నిర్మాణంలోని లోపాలను ఎత్తి చూపుతున్నాయి.

రవాణా అయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకోవటం, రూ.60 వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, అనాథల సంరక్షణకు ప్రత్యేక విధానం, గతంలో గవర్నర్ తిరస్కరించిన బిల్లులను మరోసారి శాసనసభకు పంపి... ఆమోదింపజేయటం తదితరాంశాలు వీటిలో ప్రధానమైనవి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటాన్ని కార్మిక సంఘాలు ఆహ్వానించగా... మెట్రో విస్తరణపై భాగ్యనగర వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అనాథలకు సంబంధించిన నిర్ణయం తీసుకోవటాన్ని మనం కచ్చితంగా అభినందించాల్సిందే.

మంత్రివర్గంలో ఇంతటి కీలక, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్న సర్కారు... ప్రాధాన్యత, ప్రజలకు అత్యంత అవసరమైన, ప్రధానంగా అట్టడుగు వర్గాలకు చెందిన అంశాలను మాత్రం విస్మరించిందని చెప్పక తప్పదు. దళితులకు మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేజీ టూ పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డుల జారీ తదితరాంశాలు వాటిలో చెప్పుకోదగ్గవి. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి, గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ల నుంచి బీఆర్ఎస్ ప్రతి నిత్యం చెబుతూ వస్తున్న ప్రతిష్టాత్మక పథకాలు, కార్యక్రమాలివి. దళితులకు మూడెకరాల భూ పంపిణీ అనేది వారి ఆర్థిక, సామాజిక స్వావలంబనకు ఆధారమని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే ఉద్ఘాటించారు. ఊరికి దూరంగా ఉంటూ తరతరాలుగా అణచివేతకు, ఆధిపత్య భావాలానికి, వెట్టి చాకిరీకి గురైన ఎస్సీలను వారి కాళ్ల మీద వారిని నిలబెట్టేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించిన విషయం విదితమే. ఇది జరిగి ఏండ్లు గడిచినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది తప్ప సర్కారు తన హామీని పూర్తిగా నెరవేర్చలేదు. 2014 పంద్రాగస్టు రోజున ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటి వరకూ మొత్తం 5,607 మందికి 14,282 ఎకరాలను మాత్రమే పంచారంటే దీనిపై సర్కారుకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటితో విదితమవుతున్నది.



అకాల వర్షాలు, వరదలతో అనునిత్యం కడగండ్ల పాలవుతున్న అన్నదాతను.. అప్పులు, రుణాలు ఆత్మహత్యలకు పురిగొలుపుతున్నాయి. ఈ బలవన్మరణాలను నివారించాలంటే రైతుల రుణాలను మాఫీ చేయటమే ఏకైక మార్గమని వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాలు పదే పదే చెబుతున్నాయి. కానీ రైతు బంధు, రైతు బీమాతోనే అన్ని సమస్యలూ పరిష్కార మవుతాయనే ధ్యాసలో ఉన్న ప్రభుత్వం... రుణమాఫీపై దృష్టి సారించకపోవటం రైతన్నకు నిజంగా శాపమే. ఇక డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి అసలు చెప్పనక్కర్లేదు. అనేక జిల్లాలు, మండలాల్లో లక్షలాదిగా దరఖాస్తులు వస్తే... వేలల్లో మాత్రమే ఇండ్లు కట్టించారు. ఆ కట్టించిన వాటిని కూడా లబ్దిదారులకు అందజేయకపోవటంతో కొన్ని చోట్ల అవి శిథిలావస్థకు చేరటం బాధాకరం. మరికొన్ని చోట్ల కట్టించిన ఇండ్లు కూడా ఇప్పటికే పెచ్చులూడుతుండటం, చిన్నపాటి వర్షానికే కురుస్తూ ఉండటం నిర్మాణంలోని లోపాలను ఎత్తి చూపుతున్నాయి.

కేజీ టూ పీజీ కింద ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న గురుకులాల దుస్థితి చెప్పనలవి కాకుండా ఉంది. అద్దె భవనాలు, అరాకొరా వసతులు, కప్పుకోవటానికి దుప్పట్లు, రగ్గులు సైతం లేని పిల్లలు, కాంట్రాక్టు అధ్యాపకులు, సిబ్బంది... వెరసి అవి సమస్యలకు నిలయాలుగా మారాయి. ఇవిగాక నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డు అప్లికేషన్ల సంగతినే ప్రభుత్వ పెద్దలు మరిచిపోయిన వైనం కళ్లకు కట్టినట్టు కనబడుతున్నది. కనీసం వివిధ బహిరంగ సభలు, వేదికల మీద కూడా వాటిని సర్కారు వారు ప్రస్తావించకపోవటాన్నిబట్టి ఆయా అంశాల గురించి మనం మరిచిపోతేనే మంచిదనే దుస్థితిలోకి జనాలు నెట్టబడ్డారు.

ఇదంతా ఒక ఎత్తయితే.. ఇప్పుడు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనబాట పట్టారు. 26రోజులుగా వారు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం గమనార్హం. వీరితోపాటు ఐకేపీ వీవోఏలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, మోడల్ స్కూళ్లలోని బోధనేతర సిబ్బంది, యూనివర్సిటీల్లోని సిబ్బంది తదితరులు తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్నారు. పంచాయతీ కార్మికుల్లో 95శాతానికి పైగా దళితులే. ఇలాంటి వారి సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల మంత్రివర్గంలో నామమాత్రపు చర్చ కూడా జరక్కపోవటం విస్తుగొలిపే అంశం. రానున్న ఎన్నికల్లో ఆయా కార్మికులు, సిబ్బంది ఆశలను నెరవేర్చటం ద్వారానే ప్రజామోదం పొందగలమనే నిజాన్ని పాలకులు ఇప్పటికైనా గుర్తిస్తే మంచిది.



మనుషులు కావాలి

కార్పొరేట్ డైనోసార్ నోట'హిందుత్వ 'మంట
మొన్న గుజరాత్, నేడు మణిపూర్
ఆ మంటల్లో కాలిపోతున్నాయి!

ఇది 'కార్పొరేట్ 'తరహా పోడు వ్యవసాయం!
నీ కాళ్ళకింద ఖనిజాలున్నాయని తెలిస్తే చాలు
నిన్ను నిలువునా కాల్చేస్తారు!
నీ సాటివాడు నీతోడు రాకుండా
మతం, కులం, ప్రాంతం అంటూ
ఏదో ఒక మంట రగిలిస్తారు!

వాళ్ళ వ్యవసాయానికి
మానవ కళేబరాలే ఎరువు!
ఖనిజ సంపదలు కొల్లగొట్టి
అంతస్తులకొద్దీ ఆస్తులు
కూడగట్టుకోవడమే వాళ్ళపని!

ఈశాన్యం ఎక్కడో వుందని
వాళ్ళంతా మన వాళ్ళు కాదులే అని
మతిలేని మాటలు విని
పట్టించుకోకుండా వుంటే,
రేపు మన ఆవాసాలూ లేచిపోతాయి
మనంకూడా అలాంటి మంటల్లోనే కాలిపోతాం!

రాబందుల రెక్కల చప్పుడు ఇప్పటికే
మన రాష్ట్రంలోనూ వినబడుతోంది!
హిందుత్వ వైరస్ చాపకింద నీరులా పాకుతోంది!
ఆ డైనోసార్ రాకకోసం రంగం సిద్ధం చేయడుతోంది!
మనం నమ్ముకున్న పాలకులంతా
దానికి దాసోహం అంటున్నారు!

దాని మంటలు మనమీద విరుచుకు పడకముందే
మనమంతా మనుషులుగా ఏకం కావాలి!
మనిషంటే దానికి భయం!మానవత్వమంటే
దానికి వణుకు!ఐకమత్యంతోనే దాన్ని
గ్రహాంతరాలకు తరిమికొట్టగలం!!

-సత్య భాస్కర్, 9848391638

రానున్నది రోబోట్లు, కోబోట్ల యుగం!

> నూతన ఆవిష్కరణలతో ఉత్పత్తి పెరిగితే ఆ మేరకు మానవ శ్రమ పని గంటలను తగ్గించి అందరికీ ఉపాధి కల్పించటం, సంపదల పంపిణీతో జనం అవసరాలను తీర్చటం వంటి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందువలన ఈ నూతన సవాలును ప్రజల పట్ల బాధ్యత కలిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ అధిగమించటం ఖాయం, అయితే ఎలా పరిష్కరిస్తుంది అన్నది ఆసక్తికరం, ఇదే సమస్యను ఎదుర్కొనే పెట్టుబడిదారీ దేశాలు ఎలా పని చేసేది చూడాల్సి ఉంది.

ఒక నాడు కంప్యూటర్ల ప్రవేశం, వినియోగం గురించి అనుకూల వ్యతిరేక వాదనలు జరిగినట్లుగానే ఇప్పుడు ప్రపంచంలో రోబోట్లు, కోబోట్ల గురించి మాట్లాడుతున్నారు. మానవులతో పని లేకుండా ప్రోగ్రామ్ చేసి వదిలితే వాటంతట అవే పని చేసేవి రోబోట్లు, మనుషులు పని చేయించేవి కోబోట్లు. రెండూ ఉత్పత్తిని పెంచేవే. ఎవరు వద్దన్నా కద్దన్నా వచ్చే రోజులు వాటివే. అంతర్జాతీయ రోబోటిక్స్ ఫెడరేషన్ వెల్లడించిన తాజా అధ్యయనం ప్రకారం చైనా పెద్ద మొత్తంలో రోబోట్ల మీద పెట్టుబడి పెడుతోంది. ప్రతి పదివేల మంది కార్మికులకు అక్కడ ప్రస్తుతం 322 రోబోట్లు ఉన్నాయి. దీన్ని రోబోట్ల సాంద్రతగా పరిగణిస్తున్నారు. ఉత్పాదక రంగ పరిశ్రమల్లో 2021 సమాచారం ప్రకారం ప్రపంచ సగటు 141రోబోలు ఉన్నాయి. దేశాల వారీగా దక్షిణ కొరియా 1,000, సింగపూర్ 670, జపాన్ 399, జర్మనీ 397, చైనా 322, స్వీడన్ 321, చైనీస్ హాంకాంగ్ 304, చైనీస్ తైవాన్ 276, అమెరికా 274, స్లోవేనియా 249తో తొలి పది స్థానాల్లో ఉన్నాయి. గతంలో వ్యవసాయం నుంచి పరిశ్రమలకు మారినప్పుడు, 1980వ దశకంలో వచ్చిన కంప్యూటర్ల తరువాత పరిస్థితులకు అనుగుణంగా కొత్త ఉపాధి దొరికినట్లే రోబోలు వచ్చినా కొత్త అవకాశాలు వస్తాయని సమర్ధకులు చెబుతున్నారు. కార్మికుల స్థానంలో గతంలో యంత్రాలు వచ్చినా వాటిని నడిపేందుకు కార్మికులు కావాల్సి వచ్చింది. ఇప్పుడు రోబోలకు ఎవరితోనూ అవసరం ఉండదు. అందువలన అంత తేలిక కాదు అంటున్నారు మరికొందరు.

ప్రపంచ పరిణామాలను చూస్తున్నప్పుడు పెద్ద మొత్తంలో భారీ పరిశ్రమలను నిర్వహించేవారు లాభాలు ఎక్కువగా

> చైనాలో 140కోట్ల జనాభా వినియోగం కోసం ఉత్పత్తి, సేవలను ఎంతగానో పెంచాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారీ దేశాల్లో లాభం కొన్ని సంస్థల చేతుల్లో చేరుతుంది, చైనాలో ఎక్కువ భాగం సమాజపరం అవుతుంది. ఐరోపా, జపాన్ మాదిరి చైనాలో సగటు జీవిత కాలం పెరగటం, పిల్లల్ని కనటం తగ్గింది కనుక రానున్న కాలంలో కార్మికులకు కొరత ఏర్పడనుందని అక్కడి నిపుణులు అంచనా వేశారు. ఆ పరిణామం పశ్చిమ ఐరోపా దేశాల్లో చూస్తున్నదే. ఈ కారణంగా కూడా చైనా రోబోట్లను ప్రవేశపెడుతున్నది.

ఉంటాయి గనుక రోబోట్ల మీద ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. చిన్న సంస్థలు కోబోటిక్స్ వైపు మొగ్గు చూపుతున్నాయి. మరింత ఆధునిక రోబోలను రూపొందించేందుకు పరిశోధన-అభివృద్ధికి దేశాలూ, సంస్థలు కూడా భారీ మొత్తాలను వెచ్చిస్తున్నాయి. రోబో రంగంలో ప్రపంచ అగ్రగామిగా మారే లక్ష్యంతో చైనా 2021 డిసెంబరు 21న పద్నాలుగవ పంచవర్ష ప్రణాళికను ప్రకటించింది. ఐదు సంవత్సరాల్లో ఎనిమిది కీలక పరిశ్రమలను రోబోట్లతో నింపాలని పేర్కొన్నారు."తెలివైన రోబో"ను ఆవిష్కరించేందుకు 2022 ఏప్రిల్ 23న 4.35కోట్ల డాలర్లతో పరిశోధనకు శ్రీకారం చుట్టారు. 2018లో



ప్రపంచంలో చైనా 20వ స్థానంలో ఉండగా మూడు సంవత్సరాల్లో ఐదవ స్థానానికి ఎదిగింది. నూతన రోబోట్ వ్యూహం పేరుతో జపాన్ 93కోట్ల డాలర్లతో నూతన ఆవిష్కరణలతో తమ దేశాన్ని ప్రపంచ రోబో హబ్‌గా మార్చేందుకు పూనుకుంది. స్వంతంగా వాహనాలను నడిపే రోబోలతో సహా ఇతర ఆధునిక ఆవిష్కరణలకు నిధులు వెచ్చిస్తున్నది. పారిశ్రామిక రోబోల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్న జపాన్ 2021లో ప్రపంచానికి 45శాతం సరఫరా చేసింది.

నాలుగవతరం పారిశ్రామిక విప్లవానికి అవసరమైన రోబోలను అందించేందుకు దక్షిణ కొరియా 2022వ సంవత్సరానికే 17.25కోట్ల డాలర్లను కేటాయించింది. శాస్త్ర, సాంకేతిక పరిశోధనలకు 2021 నుంచి 2027వరకు 9.43 కోట్ల డాలర్లను ఐరోపా సమాఖ్య వెచ్చించనుంది. 2021-22లో రోబో సంబంధిత కార్యక్రమానికి 19.85కోట్ల డాలర్లను కేటాయించింది. హైటెక్ వ్యూహం 2025 పేరుతో జర్మనీ పరిశోధనలకు శ్రీకారం చుట్టింది. ఏటా 6.9కోట్ల డాలర్లను 2026 వరకు ఖర్చు చేస్తుంది. జాతీయ రోబోటిక్ చొరవ(ఎన్ఆర్ఐ 3.0) పేరుతో అమెరికా కూడా 2021లో 1.4కోట్ల డాలర్లతో నవీకరణకు పూనుకుంది. అంతరిక్షంలో పరిశోధనలకు అవసరమైన రోబోలను రూపొందించటం కూడా దీనిలో ఉంది. రోబో సాంద్రతలో వెనుకబడ కూడదని అది భావిస్తున్నది.

రానున్న రోజుల్లో పారిశ్రామిక ఉత్పత్తి, అంతరిక్షం, వైద్యం మొదలు అనేక రంగాల్లో ముందుండేందుకు ప్రపంచ దేశాలన్నీ పరుగులు పెడుతున్నాయి. కృత్రిమ మేధలో ఎవరికి వారు పైచేయి సాధించాలని చూస్తున్నారు. వైద్యం వంటి రంగాలలో రోబోలతో మరింత మెరుగైన సేవలను అందించవచ్చుగానీ పారిశ్రామిక రంగంలో వీటి ప్రవేశంతో వేతనాల తగ్గుదల, నిరుద్యోగం పెరుగుతుందనే అభిప్రాయాలతో పాటు దీర్ఘకాలంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అని చెప్పేవారు కూడా ఉన్నారు. చైనాలో జరిగిన పరిశోధనలో పారిశ్రామిక రోబోలు ప్రతికూల ప్రభావం చూపుతాయని తేలిందని కొందరు ఉటంకిస్తున్నారు. 2016లో ప్రచురితమైన ఒక పత్రం ప్రకారం యాంత్రీకరణ వలన 77శాతం మంది ఉపాధికి గండిపడుతుందని పేర్కొన్నారు. దానికి ఫాక్స్‌కాన్ కంపెనీని ఉదహరించారు. 2020నాటికి 30శాతం ఆటోమేషన్ చేసేందుకు గాను 2012-16 సంవత్సరాల్లో నాలుగు లక్షల ఉద్యోగాలను రోబోలతో నింపారు. అన్నింటా అదే జరుగుతుందని చెప్పలేం. గంటలవారీ చెల్లించే వేతనాలు తొమ్మిదిశాతం తగ్గినట్లు కూడా తేలింది. కార్మికుల పని గంటలు కూడా పెరిగాయి. మెకెన్సీ గ్లోబల్ సంస్థ 2017లో వెల్లడించిన నివేదిక ప్రకారం 2030 నాటికి ప్రపంచంలో ఐదో వంతు అంటే 80కోట్ల ఉద్యోగాలు రద్దుకానున్నట్లు అంచనా వేశారు. నలభై ఆరు దేశాల్లోని పరిస్థితిని విశ్లేషించారు. ధనిక దేశాల్లో యాంత్రీకరణ మరింత ఎక్కువగా ఉంటుంది కనుక నిధులు కూడా ఎక్కువగానే ఖర్చు పెట్టాల్సి ఉంటుందని, పేద దేశాల దగ్గర డబ్బు ఉండదు కనుక వాటి మీద ప్రభావం తక్కువేనని కూడా పేర్కొన్నది. యాంత్రీకరణతో మెషిన్ ఆపరేటర్లు, ఆహార కార్మికులు, ఆఫీసు సిబ్బంది, అకౌంటెంట్లు ఎక్కువగా ప్రభావితులవుతారు. భారత్‌లో తొమ్మిదిశాతం ఉద్యోగాలను నూతన సాంకేతిక యంత్రాలతో నింపుతారని మెకెన్సీ పేర్కొన్నది. వైద్యులు, లాయర్లు, బార్లలో పనిచేసే వారు, తక్కువ వేతనాలతో పనిచేసే గార్డెనర్లు, ప్లంబర్లు, సంరక్షణ సిబ్బంది మీద పెద్దగా ప్రభావం ఉండదు. తక్కువ చదువుకున్నవారికి ఉపాధి తగ్గుతుంది, అభివృద్ధి చెందిన దేశాలలో విశ్వవిద్యాలయాల చదువు అవసరాలు పెరుగుతాయి. అమెరికాలో 2030 నాటికి 3.9 నుంచి 7.3కోట్ల వరకు ఉద్యోగాలు రద్దవుతాయని, ఉపాధి కోల్పోయే రెండు కోట్ల మందిని ఇతర పరిశ్రమల్లోకి సర్దుబాటు చేయవచ్చని, బ్రిటన్‌లో 20శాతం ఉద్యోగాలను రోబోలతో నింపుతారని మెకెన్సీ పేర్కొన్నది.



ఎం. కోటేశ్వరరావు

అమెరికాలో రోబోల ప్రవేశం గురించి జరిగిన పరిశోధనలో ప్రతి 1000మంది కార్మికులకు ఒక రోబోను ఏర్పాటు చేస్తే 0.42శాతం వేతనాలు తగ్గుతాయని, ఉపాధి జనాభా దామాషాలో 0.2శాతం తగ్గుతుందని అంచనా వేశారు. ప్రదేశాలను బట్టి ఇవి మారతాయి. మరొక రోబోను తోడు చేస్తే ఆరుగురికి ఉపాధి ఉండదు. వెల్డింగ్, పెయింటింగ్, పాకింగ్ వంటి వాటిని పూర్తిగా ఆటోమేషన్ చేయవచ్చు. 1993-2007 కాలంలో అమెరికాలో పారిశ్రామిక రోబోట్లు నాలుగు రెట్లు పెరిగాయి. యాంత్రీకరణ కంటే ఇవి ఎక్కువ మంది ఉపాధి పోగొట్టినట్లు తేలింది. ఆటోమోటివ్ పరిశ్రమలో ఎక్కువగా రోబోట్లు వస్తున్నాయి. ఎలక్ట్రానిక్స్‌లో 15, కెమికల్స్‌లో 10శాతం రోబోట్లను పెట్టగా ఆటోపరిశ్రమలో 38శాతం ఏర్పాటు చేశారు. పెట్టుబడిదారీ దేశాల్లో కార్పొరేట్ల లాభాల ప్రాతిపదికనే రోబోలను ఏర్పాటు చేస్తే చైనాలో ఎందుకు వేగంగా ప్రవేశపెడుతున్నారనే ప్రశ్న తలెత్తవచ్చు. అమెరికా, ఐరోపా ధనిక దేశాల్లో జనాభా తక్కువ, ఉత్పత్తి ఎక్కువ గనుక లాభాల కోసం చేస్తే చైనాలో 140కోట్ల జనాభా వినియోగం కోసం ఉత్పత్తి, సేవలను ఎంతగానో పెంచాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారీ దేశాల్లో లాభం కొన్ని సంస్థల చేతుల్లో చేరుతుంది, చైనాలో ఎక్కువ భాగం సమాజపరం అవుతుంది. ఐరోపా, జపాన్ మాదిరి చైనాలో సగటు జీవిత కాలం పెరగటం, పిల్లల్ని కనటం తగ్గింది కనుక రానున్న కాలంలో కార్మికులకు కొరత ఏర్పడనుందని అక్కడి నిపుణులు అంచనా వేశారు. ఆ పరిణామం పశ్చిమ ఐరోపా దేశాల్లో చూస్తున్నదే. ఈ కారణంగా కూడా చైనా రోబోట్లను ప్రవేశపెడుతున్నది. చైనాలో గత దశాబ్దిలో 50లక్షల జనాభా తగ్గింది. సామర్ధ్యపెంపుదలకు, డ్రైవర్లతో పని లేని కార్లు, రోబోలతో నడిచే గోదాముల వంటి వాటి ఏర్పాటుకు అనేక పరిశోధనలు చేస్తున్నారు. పది సంవత్సరాల క్రితం ఫైనాన్సియల్ రంగంలో పని చేసే ఒక కార్మికుడి ఉత్పాదకత ఐరోపాతో పోల్చితే చైనాలో 20శాతం ఉంది. తరువాత 40, 50 శాతం వరకు పెరిగినప్పటికీ ఇంకా చాలా తేడా ఉంది. అందువలన వాటితో పోటీ పడాలంటే తగిన మార్పులు అవసరం అని భావిస్తున్నారు. మన దేశంలో కారు డ్రైవర్లకు తక్కువ వేతనాలకు దొరుకుతున్నారు గానీ ఐరోపాలో, అమెరికాలో అలా దొరకరు. అందుకే డ్రైవర్లతో పనిలేని కార్ల గురించి పరిశోధనకు తెరతీశారు. రోబో, యాంత్రీకరణ కారణంగా చైనాలో 2018-30 మధ్య 30శాతం మంది కార్మికులు ఒక పని నుంచి మరొకదానికి మారాల్సి ఉంటుందని మెకెన్సీ సంస్థ అంచనా వేసింది. ఇది అక్కడి ప్రభుత్వం, పౌరులకూ పెద్ద సవాలే అనటంలో సందేహం లేదు. దాన్ని అధిగమించేందుకు చైనా సన్నద్ధం అవుతున్నది.

చైనాలో రోబోట్ల ప్రవేశం వలన కలిగే ప్రతికూల పర్యవసానాలు రానున్న రెండు దశాబ్దాల్లో కనిపిస్తాయని కొందరు చెబుతున్నారు. కృత్రిమ మేధ, రోబోట్ల వలన రెండు దశాబ్దాల్లో 26శాతం మంది వేరే ఉపాధి చూసుకోవాల్సి ఉంటుందని ప్రైస్‌వాటర్ కూపర్ హౌస్ అంచనా వేసింది. దీనికీ మెకెన్సీ అంచనాకు చాలా తేడా ఉంది. కొన్ని పోవటం, కొత్త ఉపాధి రావటం ఏతా వాతా వచ్చే రెండు దశాబ్దాల్లో నికరంగా పన్నెండు శాతం ఉపాధి పెరుగుతుందని కూడా ప్రైస్‌వాటర్ చెప్పింది. 2017-37 మధ్య సేవారంగంలో 9.7కోట్లు, నిర్మాణ రంగంలో 1.4కోట్లు, పరిశ్రమల్లో 40లక్షల మందికి ఉపాధి పెరిగితే వ్యవసాయంలో 2.2కోట్లు తగ్గితే మొత్తంగా 9.3కోట్లు పెరుగుతాయని అంచనా వేసింది. అక్కడ ఉన్నది ప్రజానుకూల సోషలిస్టు ప్రభుత్వం గనుక వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని తగిన సర్దుబాటు చేస్తుందని వేరే చెప్పనవసరం లేదు. ఇదంతా దానికంతటికి అదే జరుగుతుందని ఎవరూ భావించనవసరం లేదు. ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించిన చైనా గత చరిత్రను బట్టి ఇలా చెప్పవచ్చు. జనానికి పని కల్పించి ఉత్పత్తి పెంచి ఎగుమతులు చేసి ఎంతో ప్రగతి సాధించిన చైనాలో మాదిరి ఇతర దేశాల్లో కార్మికుల వేతనాలు పెరగలేదు. ఒకనాడు తక్కువగా ఉన్న కారణంగా అనేక దేశాలు తమ పెట్టుబడులతో అక్కడకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వేతనాలు పెంచిన కారణంగా ఆశించిన మేర లాభాలు రావటం లేదని కొన్ని సంస్థలు అక్కడి నుంచి వెనక్కు పోతున్నాయి. ఎగుమతుల మీద ఎల్లకాలం ఆధారపడటం సాధ్యం కాదని గ్రహించిన కారణంగానే తమ జనాల కొనుగోలు శక్తిని పెంచేందుకు వేతన పెంపుదల వంటి చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. నూతన ఆవిష్కరణలతో ఉత్పత్తి పెరిగితే ఆ మేరకు మానవ శ్రమ పని గంటలను తగ్గించి అందరికీ ఉపాధి కల్పించటం, సంపదల పంపిణీతో జనం అవసరాలను తీర్చటం వంటి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందువలన ఈ నూతన సవాలును ప్రజల పట్ల బాధ్యత కలిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ అధిగమించటం ఖాయం, అయితే ఎలా పరిష్కరిస్తుంది అన్నది ఆసక్తికరం, ఇదే సమస్యను ఎదుర్కొనే పెట్టుబడిదారీ దేశాలు ఎలా పని చేసేది చూడాల్సి ఉంది.

సెల్:8331013288

శ్రమదోపిడీ, వెట్టిచాకిరీ: రాష్ట్రంలో కార్మికుల దైన్యస్థితి

> రాష్ట్రంలో కార్మిక చట్టాల అమలు ఇంత దయనీయంగా ఉండడానికి కనీస వేతనాలు లేకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వంలో పెట్టుబడిదారులు భాగస్వాములై ఉండటం. అది తన వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నది. కొంతమంది పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పారిశ్రామికవేత్తలు అవడం వల్లే కనీస వేతనాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదు. కార్మిక శాఖ మంత్రి ఒక పెట్టుబడిదారుడు కావడం వల్ల కూడా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

పెరిగిన ధరలకనుగుణంగా ప్రతి ఐదేండ్లకో సారి కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని చట్టం చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు. పది సంవత్సరాలుగా వేతనాలు సవరించకుండా కాలయాపన చేస్తున్నది. అందుకే కనీస వేతనాలు సవరించి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జూన్ 12 నుండి జూలై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెయిన్ జరిగింది. ఈ సంవత్సరం రెండు దశలుగా ఆందోళనా, పోరాటాలు కొనసాగాయి. అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగానే ఉంటోంది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో సుమారు కోటీ మంది కార్మికులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా విజ్ఞప్తి చేసినా, కనీస వేతనాల సలహా మండలి తీర్మానాలు చేసి పంపినా ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించకుండా రాష్ట్రంలోని పెట్టుబడుదారులకు యజమానులకు ప్రయోజనం కలిగించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుండి 2012 మధ్యకాలంలోనే కనీస వేతనాలు సవరించబడ్డాయి. ఈ కాలంలో ధరలు ఆకాశాన్నంటిన కార్మికుల జీతభత్యాలు మాత్రం పెరగలేదు. వాస్తవంగా పరిశ్రమల కార్మికుల జీతాలు మూడుసార్లు పెరగాలి. కార్మిక సమస్యలు పరిష్కరిం చడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను సమర్థించింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస వేతనం రోజుకు 178 నిర్ణయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 2012 సంవత్సరం నాటి కాంట్రాక్టు కార్మికుల కనీస బేసిక్ 5,579 తోనే వెట్టిచాకిరి చేయిస్తున్నది.



భూపాల్

ఈ రకంగా 73రంగాలలో కార్మికుల జీతాలు చాలా నామమాత్రంగా ఉన్నాయి. వీటిని సవరించాలని సిఐటియు రెండవ దశ పోరాటాన్ని ప్రారంభించింది. జూలై 4న రంగారెడ్డి జిల్లా కాటేదాన్లో జీపు యాత్ర ప్రారంభించింది. రంగారెడ్డి జిల్లా హైదరాబాదు సంగారెడ్డి మెదక్, సిద్ధిపేట, మేడ్చల్ జిల్లాలలో అనేక పారిశ్రామిక కార్మికులను కలుసుకుంటూ, వాళ్ళ సమస్యలను తెలుసు కుంటూ 13న చర్లపల్లిలో యాత్రను ముగించడం జరిగింది. జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీస్‌ల ఎదుట, హైదరాబాద్‌లోని కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల స్పందించకుండా మొండిగానే వ్యవహరిస్తున్నది.

ఈ యాత్రలో భాగస్వాములైన కార్మికులు తమ సమస్యల్ని బృంద నాయకత్వం దృష్టికి తీసుకొచ్చారు. దయనీయమైన పరిస్థితులలో కార్మికులు బతుకులు వెళ్ళదీస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు రోజుకు రూ.300 మహిళలకు, పురుషులకు రూ.400 ఇస్తూ 12గంటలు పనిచేయించు కుంటున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఓవర్ టైం వేతనాలు, సెలవులు అమలు చేయడం లేదు. రావిర్యాల హార్డ్‌వేర్ పార్కులో ఆస్ట్రా మైక్రోవేవ్, ఆవిష్కరణ కంపెనీలలో వందలాది మంది కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. పెండ్లికాని వందల మంది అమ్మాయిలను హాస్టల్స్‌లో పెట్టి నెలకు మూడు వేల రూపాయలు వసూలు చేసుకుని కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారు. 11గంటల పాటు పనిచేయిస్తున్నారు. మంకాల ఇంజనీరింగ్ కెమికల్, ప్లాస్టిక్ పరిశ్రమలలో 12గంటలు పని చేయించుకుని 8వేల నుంచి 9వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో మహేంద్ర ముసుకో కంపెనీ భారీ పరిశ్రమలు కూడా కనీస వేతనాలు జీఓ కన్నా తక్కువ చెల్లిస్తున్నారు. జిల్లాలోని అనేక పరిశ్రమలలో ప్రొడక్షన్ వైపు కాంట్రాక్ట్ కార్మికులతో పని చేయించుకుని జీతాలు చెల్లిస్తున్నారు. పాషా మైలారం, పటాన్‌చెరు, జిన్నారం, బొల్లారం లాంటి పారిశ్రామిక ప్రాంతాలలో వలస కార్మికుల బతుకులు కడు దయనీయంగా ఉన్నాయి. వేల మంది కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు, 12 గంటల పాటు పని చేయించుకుంటున్నారు. హేటిరో, ఏసేన్, గ్రాంన్



వెల్స్, రెడ్డి ల్యాబ్స్ ఇలాంటి పరిశ్రమలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్పత్తిలో పని చేయించుకొని కాంట్రాక్ట్ కార్మికులకు తక్కువ జీతాలు చెల్లిస్తున్నారు. కొన్ని కంపెనీలలో బోనస్ కూడా చెల్లించడం లేదు.

అంతర్ రాష్ట్ర వలస కార్మికులకు 1979 చట్టం ప్రకారంగా కనీస వసతి సౌకర్యాలు లేకుండా చిన్న పూరి గుడిసెల్లో ఉంచి కనీసం మంచినీరు, టాయిలెట్స్, సౌకర్యాలు లేకుండా నిర్బంధంగా గొడ్డుచాకిరీ చేయించుకుంటున్నారు. మెదక్ జిల్లాలోని కూడా కాళ్ళకల్ పారిశ్రామిక ప్రాంతాల్లో స్టీల్ మిల్లులలో ఇంజనీరింగ్ పరిశ్రమల్లో కార్మికుల దుస్థితి కూడా ఇదే విధంగా ఉంది. శివంపేట చేగుంట తూప్రాన్ పారిశ్రామిక ప్రాంతాలలో చట్టాలు అమలు గురించి అడిగే పరిస్థితి లేదు. సిద్ధిపేట జిల్లాలో కూడా ముఖ్యమంత్రి నియోజకవర్గమైన గజ్వేల్, కరకపట్ల ప్రాంతాలలో కార్మిక చట్టాల అమలు జరగడం లేదు. 12గంటలు పని చేయించుకుని ఓవర్ టైం వేతనాలు చెల్లించకుండా దోపిడీ చేస్తున్నారు. కొన్ని పరిశ్రమలలో మహిళలకు ఆరువేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో సుమారు 2500 పరిశ్రమల్లో రెండు లక్షల పైగా కార్మికులు ఉన్నారు. ఏ పారిశ్రామిక ప్రాంతానికి వెళ్లిన కార్మిక చట్టం అమలు జరగడం లేదు. చర్లపల్లి ప్రాంతంలో రెండువేల మంది మహిళలు పనిచేసే ఒక గార్మెంట్ కంపెనీలో ఏడు వేల రూపాయలు ఇస్తూ దోపిడీ చేస్తున్నారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు కావడం లేదు. కార్మిక చట్టాలు అమలు చేయాలని చిత్తశుద్ధిగాని ఇటు ప్రభుత్వానికి, అటు అధికార యంత్రాంగానికి లేదు.

రాష్ట్రంలో కార్మిక చట్టాల అమలు ఇంత దయనీయంగా ఉండడానికి కనీస వేతనాలు లేకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వంలో పెట్టుబడిదారులు భాగస్వాములై ఉండటం. అది తన వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నది. కొంతమంది పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పారిశ్రామికవేత్తలు అవడం వల్లే కనీస వేతనాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదు. కార్మిక శాఖ మంత్రి ఒక పెట్టుబడిదారుడు కావడం వల్ల కూడా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌తో వేతనాలు పెంచే ఉద్యోగులకు మాత్రం రెండుసార్లు పీఆర్సిని ఇచ్చింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులందరూ జీతభత్యాలు పెంచుకున్నారు. ప్రయివేటు పరిశ్రమలో పనిచేస్తూ యజమానులకు లాభాలు తెస్తున్న కార్మికుల వేతనాలు నిర్ణయించడానికి మాత్రం ప్రభుత్వం ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం తన పెట్టుబడుదారి అను కూల వైఖరి వల్లేనని స్పష్టంగా చెప్పొచ్చు. రాష్ట్రంలో అనేక పారిశ్రామిక ప్రాంతాల్లో భూములు కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. కానీ కార్మిక జీతభత్యాలు పెంచడానికి మాత్రం ముందుకు రావడం లేదు. కార్మిక సంఘాల కోరినా, హైకోర్టు చెప్పినా కనీస వేతనాలు సలహా మండలి తీర్మానం చేసిన ప్రభుత్వంలో చలనం లేకపోవడానికి ఇదే కారణం. కంటితుడుపు చర్యగా కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేసి కొందరికి రాజకీయ ఉపాధిని కల్పిస్తుందని అపవాదు ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు సవరించి కార్మికులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో కోటి మంది కార్మికుల ఆగ్రహం చూడవలసిన పరిస్థితి వస్తుంది.

సెల్:9490098034



'కళ్ల కలక'లం

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలవర పెడుతున్న కళ్లకలక లక్షణాలు
- పాఠశాలలు, సంక్షేమహాస్టళ్లు, గురుకులాల్లోనే తీవ్రత ఎక్కువ..
- ఇప్పటికే కండ్లకలక లక్షణాలున్న పిల్లలకు ప్రత్యేక వైద్యం
- ప్రయివేటు కంటి ఆస్పత్రుల్లోపెరుగుతున్న ఓపీ రోగులు
- 1-19ఏండ్ల మధ్య వయస్సువారిలోనే ఎక్కువ ప్రభావం
- ఇటీవలి భారీ వర్షాలతోనే ప్రబలుతున్న వ్యాధి లక్షణాలు
- ఆగస్టు 1 నుంచే ప్రారంభమైన డ్రై డే కార్యక్రమాలు

కళ్లుఎర్రబారటం, దురద, నొప్పి, వాపు వంటి లక్షణాలతో కూడిన కండ్ల కలక ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవలి భారీ వర్షాల కారణంగా పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్యం లోపించడం, తాగునీరు, ఇతర పరిసరాలు కలుషితం కావడంతో ఈ వ్యాధికి సంబంధించిన బాక్టీరియా విజృంభిస్తోంది. సాధారణంగా ఇది ఒకరి నుంచి మరొకరికి ఎక్కువగా అంటువ్యాధిలా ప్రభావం చూపే కండ్ల కలక పాఠశాలలు, సంక్షేమ, గురుకుల హాస్టళ్లలోనే తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. మరోవైపు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచే డ్రై డే కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ప్రతి వారమూ మూడు రోజులు పారిశుధ్యంపైనే ఆయా శాఖల అధికారులు విధులు నిర్వహించనునున్నారు. ముఖ్యంగా ఈ కండ్లకలక లక్షణాలు కనిపిస్తే వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ బాక్టీరియా నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

హాస్టల్ విద్యార్థుల్లోనే ఎక్కువ లక్షణాలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టళ్లలో ఈ కండ్ల కలక లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా గురుకులాలు, మోడల్‌స్కూళ్లు, కస్తూరిబాలు, జ్యోతిరావుపూలే, ఇతర సోషల్‌వెల్ఫేర్ హాస్టళ్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతోనే ఈ బాక్టీరియా ఎక్కువగా విజృంభిస్తోంది. ఇప్పటికే కొత్తపల్లి పీహెచ్‌సీలో 4 కేసులు గుర్తించారు. తిమ్మాపూర్, మానకొండూర్ హాస్టళ్లలో కూడా వారం క్రితం పలువురు విద్యార్థుల్లో ఈ లక్షణాలు కనిపించాయి. ప్రస్తుతం వారికి తగ్గిపోయింది. ాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, సిరిసిల్ల, వేములవాడ, చందుర్తి, బోయినపల్లి, గంభీరావుపేట, తంగళ్లపల్లి మండలాలు, కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్, హుజూరాబాద్, చొప్పదండి, పెద్దపల్లి జిల్లాలోని మంథని, జగిత్యా పలువురు విద్యార్థులు కళ్లకలకతో ఇబ్బందులు పడుతున్నారు. గురుకులాల్లో కళ్లకలక వచ్చిన వారికి ప్రత్యేకంగా చికిత్సలు అందిస్తున్నారు. ఇతర పిల్లలను కలవకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కండ్ల కలక లక్షణాలు 19ఏండ్లలోపు వయసు వారిలోనే ఎక్కువా కనిపిస్తున్నాయి. నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కోసం ఇటీవల ఉమ్మడి జిల్లాలో సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ తీసిన లెక్కల ప్రకారం 10లక్షల మంది వరకు 19ఏండ్లలోపు వయసు ఉన్నవారు ఉన్నారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలో 2,19,500, కరీంనగర్ జిల్లాలో 3,45,794, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 1,43,431, జగిత్యాల జిల్లాలో 3,20,023 మంది ఉన్నారు.



ఆగస్టు 1 నుంచే ప్రారంభమైన డ్రై డే కార్యక్రమాలు

సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలుతుండగా.. తాజాగా కళ్లకలక.. కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అన్ని జిల్లాలకు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా మంగళవారం నుంచే కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాల్లో మెప్మా రిసోర్స్‌పర్సన్, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యం, కీటక జనిత వైద్యుల వల్ల కలిగే నష్టాలను వివరించాలని ఆయా జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఇండ్లలో నిల్వ నీటిని పారబోయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీల్లో, ఉపయోగం లేని బావుల్లో నీరు నిల్వ ఉంటే ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు.

ఎలా వస్తుంది.? : బ్యాక్టీరియా, కెమికల్స్, వైరస్ ద్వారా వస్తుంది. ఒకరిద్వారా ఒకరికి విస్తరిస్తుంది.

లక్షణాలు : •కన్ను ఎర్రగా మారుతుంది. •కంటి నుంచి నీరు కారుతుంది. • కంటి రెప్పలు వాపు, ఉబ్బుతాయి. •నిద్రించినప్పుడు కంటి రెప్పలు అంటుకుంటాయి. • కంటి నుంచి పూసి రావడం • కంటి నొప్పి దురద, మంట వస్తుంది

చికిత్స : యాంటీబయోటిక్ 'ఐ' డ్రాప్స్, లుబ్రికాటింగ్ 'ఐ' డ్రాప్స్ వేసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : - మన సరిసరాల్లో (ఆఫీసులు, స్కూళ్లు, కళాశాలలు, ఆస్పత్రులు, ఇంటిలో) ఎవరికైనా కండ్ల కలక ఉండే వారికి దూరంగాఉ ండాలి. వాళ్ల వాడిన వస్తువులు (టవల్స్, సబ్బులు ఇతర వస్తువులు) తాకవడం, వాడటం వేయొద్దు. తప్పని పరిస్థితుల్లో తాకితే తరుచూ చేతులను నీటితో శుభ్రం చేసుకోవాలి. కళ్ల కలక వస్తే తప్పని సరిగా కళ్లద్దాలు ఉపయోగించాలి.

జాగ్రత్తలు తప్పనిసరి...

- డాక్టర్ లలితాదేవి, కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి



కండ్ల కలక చాలా సాధారణ కంటి జబ్బు అయినా మొదట్లోనే దీనిని నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయినా జాగ్రత్తలు పాటించాలి. కండ్లను చల్లటి మంచి నీటితో శుభ్రం చేస్తే అరికట్టొచ్చు. సొంత వైద్యం చేయకుండా పరిస్థితి తీవ్రతను బట్టి కంటి వైద్యులను సంప్రదించాలి. వారం క్రితం చాలా మంది విద్యార్థినులకు కండ్ల కలక వచ్చింది. కంటి వైద్యుల సలహా మేరకు 'ఐ' డ్రాప్స్ వేశాం. ప్రస్తుతం జిల్లాలో ఈ లక్షణాల తీవ్రత తక్కువగా ఉంది.

వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి



వైద్య కళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ- కొత్తపల్లి/కరీంనగర్

కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మెడికల్ కళాశాలలోని ప్రతి గదిని స్వయంగా పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా గాలి, వెలుతురు స్పష్టంగా ఉండేలా చూడాలని, తరగతుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాన్నారు. కళాశాలలో సివిల్ పనులు పూర్తవగా, మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పరిపాలన విభాగం, అదనపు పనులను ప్రారంభించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు భోజనం, అల్పాహారం కోసం మెప్మావారితో క్యాంటీన్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని, ప్రాంగణంలో హైమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని, కళాశాల ప్రవేశం వద్ద పెద్ద సైన్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను కొత్తపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రుద్ర రాజు, కమిషనర్, ఇతర అధికారులు శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని ఓపీ, జనరల్ వార్డు, ప్రసూతి విభాగం, రేడియాలజీ, డయోగ్నోస్టిక్ తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డులో చికిత్స తీసుకుంటున్న వారితో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యం, అల్పాహారం, భోజనం గురించి పేషెంట్లు, వారి సహాయకుల ద్వారా వాకబు చేశారు. తెలంగాణ డయోగ్నోస్టిక్ కేంద్రానికి వెళ్లి జిల్లాలోని యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీ, సీహెచ్‌సీతో పాటు వెల్ నెస్ సెంటర్ల ద్వారా నమూనాలును స్వీకరించే విధానాన్ని, వాటి రిపోర్టులను పేషెంట్లకు, డాక్టర్లకు తెలియజేసే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదనపు పనులకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. సామ్, మామ్ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని సారించాలని, ఐసీడీఎస్, సూపర్‌వైజర్ల ద్వారా సామ్ మామ్ పిల్లల వివరాలను సేకరించి మెరుగైన వైద్య అందించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ కిషన్ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ఎంఒ జ్యోతి, అడిషనల్ ఆర్ఎంఒ నవీన, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : ఎల్ఐసీ యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, క్లాస్ వన్ అధికారుల సంఘం జాయింట్ ఫ్రంట్ నిర్వహించిన ధర్నాలో నినదించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజనల్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. ఆర్బీఐ, ఇతర బ్యాంకుల్లో ఇప్పటికే అమలు చేసిన 30శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇప్పటి వరకు ఎల్ఐసీ, జీఐసీలలో అమలు చేయకపోవడం దారుణం అన్నారు. అధికారుల సంఘం నాయకులు చలం మాట్లాడుతూ.. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి అందరికీ పాత పెన్షన్‌ని అమలు పరచాలని కోరుతూనే ఈలోగా మేనేజ్‌మెంట్ వాటాన్ని 10 నుంచి 14 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణ ద్వారా పాలసీ పోర్టబిలిటీ మల్టీపుల్ ఇన్సూరెన్స్ విధానాలను తీసుకొచ్చి ఎల్ఐసీని దెబ్బతీయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దీన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీకాంతం మాట్లాడుతూ.. ఒక రిటైర్డ్ చైర్మెన్ భార్యకి ఫ్యామిలీ పెన్షన్ కేవలం 6000 మాత్రమే వస్తోందంటే ఎంత దయనీయం అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో యూనియన్ డివిజనల్ నాయకులు సూర్య కళ బసవేశ్వర్, అధికారుల సంఘం నాయకులు ఆర్.సత్యనారాయణ, రవీందర్, డివిజనల్ కార్యాలయం, బ్రాంచ్ వన్ నుంచి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, చెలుమల్ల రామచంద్రం హాజరయ్యారు. కార్యక్రమాలను ఆటో కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దెల రాజేందర్, బండారి సంపత్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం నాయకులు మద్దుల రాంగోపాల్ రెడ్డి, నునావత్ నరసింహ నాయక్, చిట్టిమల్ల నాగభూషణం, పోతు చంద్రశేఖర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మానకొండూర్ : ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని మండలకేంద్రంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు హాజరై కేకు కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, కల్వకుంట్ల రంజిత్‌రావు, బీఆర్ఎస్ శంకరపట్నం మండల అధ్యక్షుతడు గంట మహిపాల్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, నాయకులు పిట్టల మధు, పిండి సందీప్, ఆటో యూనియన్ అధ్యక్షుడు కల్వల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భాషవేణి రమేష్, కోశాధికారి బండి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి మొగిలిపాక రమేష్, సభ్యులు కత్తి సత్యం, బొడ్డు సుధాకర్, నెల్లి శంకర్, నెల్లి శ్రీనివాస్, కొమ్ము రాజు, పిట్టల నరేష్ పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి



మానకొండూర్ : కేకు కట్ చేస్తున్న జివి రామకృష్ణారావు

నవతెలంగాణ - మానకొండూర్ : ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. నియోజకవర్గంలో వర్షాలకు గ్రామాల్లో రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయని వీటిని స్థానిక ఎమ్మెల్యే రసమయి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేవలం సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేస్తూ నియోజకవర్గాన్ని చాలా అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలను పట్టించుకుని, వర్షాలకు నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, డిసిసి కార్యదర్శి సంపత్‌గౌడ్, అంజిత్‌రావు, దేవయ్య, బకారపు శ్రీనివాస్, మర్రి ఓదెలు, రామిడి తిరుపతి, చలిగంటి ఓదెలు, సురేష్, సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం కోసం చైతన్య మహా పాదయాత్ర

రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్




మహా పాదయాత్రను ప్రారంభిస్తున్న రజనీకాంత్

నవతెలంగాణ - వీణవంక

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య మహా పాదయాత్ర వీణవంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాదయాత్ర బృందానికి ఆయన మంగళవారం పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ ఈ యాత్ర 7 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10 మంది బృందంతో విద్యార్థి చైతన్య మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రను ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ సకాలంలో రాక విద్యార్థుల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తారని చెప్పి ఎనిమిది సంవత్సరాల గడుస్తున్నా అమలు చేయలేదని మండిపడ్డారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాలు అద్దె భవనాలతో అరకొర వసతులతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని కోరారు. అద్దె భవనాల్లో సాగుతున్న గురుకులాలు, సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్, సహా కార్యదర్శులు మనోజ్, శ్రీజ, ఉపాధ్యక్షులు రోహిత్, వినయ్, వినీషా, జిల్లా కమిటీ సభ్యులు రత్నం, సురేష్, సందేశ్, సందీప్, నాయకులు శివ, వంశీ, లావణ్య, నందిని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయస్థాయి పోటీలకు సిద్ధం కావాలి

డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ వీరబుచ్చయ్య



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ వీరబుచ్చయ్య

నవతెలంగాణ - గన్నేరువరం

స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయస్థాయి పోటీలకు కాసింపేట గ్రామం సిద్ధం కావాలని డీఆర్‌డిఓ శ్రీలత, డీపీఓ వీరబుచ్చయ్య అన్నారు. మండలంలోని కాసింపేట గ్రామాన్ని మంగళవారం సందర్శించి సర్పంచ్ గంప మల్లేశ్వరివెంకన్న, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఆగస్టు మొదటి వారంలో ఎస్-ఎస్‌జి-2023 సంబంధించిన బృందాలు కాసింపేట, వెలిచాల గ్రామపంచాయతీలను సందర్శించి పరిశీలిస్తాయని అన్నారు. ప్రధానంగా మరుగుదొడ్ల వినియోగం, పరిశుభ్రత, ఇంకుడుగుంతల పనితీరు, తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్ట్ షెడ్డు వినియోగం అంశాలపై వివరించారు. ఇందుకోసం 8బృందాలను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా పరిశీలించే ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ నరసింహారెడ్డి, డీపీఎం శ్రీనివాస్, యూనిసెఫ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, రమేష్, వేణు, ఐకేపీ ఏపీఎం లావణ్య, ఏపీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొనసాగుతోన్న జీపీ కార్మికుల సమ్మె



వీణవంక : సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ - ఇల్లందకుంట

తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం మండలంలో 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు గాందాస్ సంపత్, రాజేందర్, మండల అధ్యక్షుడు కొత్తూరు మల్లయ్య, కార్యదర్శి గురుకుంట్ల బాబు, కొమురయ్య, శ్రీనివాస్, రమేష్, మారేపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీణవంక

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి మద్దతు ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.అశోక్, రవీంద్రరావు, రవి, భద్రయ్య, మొగిలి, రమేష్, తిరుపతి, మహిపాల్‌రెడ్డి, పరశురాం, మానస, అలీమా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మంగళవారం మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మొగిలిపాలెం సర్పంచ్ మోరపల్లి సుస్మిత, పోలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆశిక్ పాషా పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



రాజుగౌడ్ (ఫైల్)

నవతెలంగాణ - ఇల్లందకుంట : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మండలంలోని సిరిసేడు గ్రామంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పొన్నం రాజుగౌడ్(38)కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. హైదరాబాద్‌లో 5సంవత్సరాలుగా ఓ ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్య పెద్ద కూతురు ఇండ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మనస్తాపానికి గురై మంగళవారం హైదరాబాద్‌లో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి గాంధీ ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామమైన సిరిసేడు గ్రామానికి పంపించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



తిరుపతి (ఫైల్)

నవతెలంగాణ - గన్నేరువరం : మండల కేంద్రానికి చెందిన రైతు కయ్యం తిరుపతి (50) అప్పుల బాధతో సోమవారం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. వీరిద్దరికీ పెళ్లిళ్లు చేశాడు. తనకున్న మూడు ఎకరాల్లో సాగుచేసేవాడు. పంట దిగుబడి రాకపోవడంతో అప్పుల బాధ భరించలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య కయ్యం భాగ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చందా నరసింహారావు తెలిపారు.

కమీషన్లకు కక్కుర్తి పడి నాసిరకం రోడ్లు

సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం



మాట్లాడుతున్న నగర కార్యదర్శి గుడికందుల సత్యం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ పట్టణంలోని రోడ్ల సుందరీకరణ పేరుతో కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై, కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకంగా రోడ్డు వేస్తున్నారని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇదివరకు ఉన్న రోడ్లనే తవ్వి సుందరీకరణ పేరుతో పైపైన పూతలు పూస్తున్నారని, రోడ్లు భవనాల ఎస్ఈ సరైన పర్యవేక్షణ చేయడం లేదని అన్నారు. రోడ్ల లెవలింగ్ లేకపోవడం మూలంగా కొత్త రోడ్లపైనే నీరు నిలిచి మున్సిపల్ కార్మికుల చేత ఊడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమాన్ చౌరస్తా వద్ద నీరు నిలవడమే ఇందుకు నిదర్శనమన్నారు. టూ టౌన్ పీఎస్ నుంచి గీతా భవన్ వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమైందని, ఈ మధ్యనే కొత్తగా వేసిన మంచిర్యాల చౌరస్తా నుంచి చొప్పదండి వెళ్లే రోడ్డు పాడై పోతుందని అన్నారు. డివైడర్ల పక్కన ప్యాచ్ వర్క్‌లు రిపేర్ చేసి కార్మికులకు శ్రమ తగ్గించాలని అన్నారు. కేవలం కరీంనగర్ పట్టణంలోని హైలాండ్ల చుట్టూ వాటర్ ఫాల్స్, లైటింగ్ వేసి సింగపూర్, డల్లాస్ చేశాము అని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆగ మేఘాలపై, అసంపూర్తిగా వేసిన తీగల వంతెన అప్రోచ్ రోడ్డు నెలరోజులకే కుంగిపోయి పాడైందంటే దీని వెనకాల రోడ్డు భవనాల శాఖ ఇంజనీరు, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తిపడి ప్రజాధనాన్ని ఎంత దోచుకుతిన్నారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ రోడ్లు, డ్రయినేజీపై, ప్రజా సౌకర్యాలపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని వీధి కుక్కల బారిన పడి అనేక మంది ప్రజలు గాయాలపాలు అవుతున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే తగు చర్యలు తీర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ



డ్రై డే నిర్వహిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

నవతెలంగాణ - చొప్పదండి

ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. పట్టణంలో మంగళవారం చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు, దోమలు ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, వార్డు ఆఫీసర్ లక్ష్మయ్య, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెల్పూర్ చెరువు పరిశీలించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ - హుజూరాబాద్

మండలంలోని చెల్పూర్ గ్రామ చెరువు మత్తడిని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. మత్తడి తెగి భారీ నష్టం వాటిల్లిందని, రైతులందరికీ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. తెగిపోయిన మత్తడిని మొరంపోసి సరిచేస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని చెప్పారు. ఆయనవెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, బీఆర్ఎస్ నాయకుడు సురేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలి

నవతెలంగాణ- జగిత్యాల

మహిళలు ఆర్థికంగా ఎదిగేలా సెర్ప్, మెప్మా సిబ్బంది కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కుందరపు. లక్ష్మీనారాయణ అన్నారు. యూబీఐ మెయిన్ జగిత్యాల బ్రాంచిలో సి.బి.ఆర్.ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళ సంఘాలను ప్రతి సంవత్సరం లింకేజీ రుణాల విషయంలో బ్యాంకుల కృషి ఎనలేనిదని, వారి ప్రోత్సాహం వల్ల మహిళ సంఘాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుం దన్నారు. సిబ్బంది కూడా మహిళ సంఘాలు రెగ్యులర్‌గా వాయిదాలు చెల్లించేలా చూడాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి బ్యాంకులో రుణాలు పెద్ద మొత్తంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.20 లక్షల లింకేజీ ఇవ్వడం జరుగుతుందని, తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ సరల్ గుప్త, ఫీల్డ్ ఆఫీసర్ సుభాష్, మధుసూదన్, ఏపీఎం వి.గంగాధర్, రజిత, సంతోష్, రాధ, రవిందర్, వీవోఏలు, ఆర్‌పీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి కుందరపు లక్ష్మీనారాయణ

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులకు ఎంఈఓ గంగుల నరేష్ ఆదేశాల మేరకు ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు అశోక్, భీమారం గ్రామ సర్పంచ్ చెక్కపల్లి అరుణ, రఘు ఉపసర్పంచ్ రాజు, ఎంపీటీసీ అర్జున్, పాశాల ఎస్ఎంసీ చైర్మెన్ నాంపల్లి లక్ష్మీనరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కాబినేట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-కోరుట్ల

తెలంగాణలో బీడీ కార్మికులతో పాటు బీడీ టేకేదారులకు పెన్సన్‌లు ఇవ్వాలని కాబినేట్ నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ ప్రగతి శీల బీడీవర్కర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దరఖాస్తుల స్వీకరణ ఇంటర్‌నెట్ ఆన్‌లైన్ విధానం రద్దు చేస్తూ దరఖాస్తులను గ్రామం, పట్టణంలలో బీడీ కార్యాల యాల్లో తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల బీడీ కార్మికుల సభ్యులు చింత భూమేశ్వర్, గంగాధర్, సామల్ల గంగాధర్, రహీం, కలీం, బాలయ్య, హైమద్ పాల్గొన్నారు.

బస్టాండ్ వెహికిల్ స్టాండ్ నిర్వాహకుడిపై డీఎంకు ఫిర్యాదు

నవతెలంగాణ -మెట్ పల్లి

మెట్‌పల్లి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వెకిల్ స్టాండ్ నిర్వాహకుడు నిర్దేశిత రుసుం కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని, మంగళవారం డిపో మేనేజర్‌కు వెంకట్రావు పేట్‌కు చెందిన కోమిరెడ్డి తిరుపతిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుడు మాట్లాడుతూ.. గత నెల 28 రాత్రి మెట్‌పల్లి బస్టాండ్‌లోని వెహికిల్ స్టాండ్‌లో బైక్ ఉంచి, 30వ తేదీన వచ్చి బండి తీసుకెళ్లితే అదనంగా రూ.20 వసులు చేస్తున్నారని అడిగినందుకు తనపై దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ఇలా వాహనదారుల నుంచి అధికంగా వసూలు చేస్తున్న అతని టెండర్ రద్దు చేసి, అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.


ఫిర్యాదు చేస్తున్న తిరుపతి

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలో రేణుక గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా తాళ్ళ హరీష్, ఉపాధ్యక్షుడిగా బుర్ర అనిల్, క్యాషియర్‌గా తాళ్ళ శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సురేష్, మధు, మహేష్, సంతోష్, వర్ధన్, రాకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంతర్గాంలో ఎమ్మెల్యే పర్యటన


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు కట్టలు, రోడ్లు తెగిపోవడంతో పంట పొలాల్లో ఇసుక మేటలు వేయటం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిలింది. ఆయా ప్రాంతాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. నష్టాన్ని త్వరగా అంచనా వేసి, తెగిపోయిన కట్టలు, రోడ్లకు త్వరితగతిన తాత్కాలిక మరమ్మతులు చేపట్టా లని ఎమ్మెల్యే ఆదేశించారు. వెంట రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శేకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామిరెడ్డి, నాయకులు రాజీరెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, మల్లేశం, శేకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి మణుగూరి హనుమంతు

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండల కేంద్రంలో లేబర్ కార్డు లబ్ధిదారులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మికులు, ఇతర నిర్మాణ కార్మికశాఖ ఆధ్వర్యంలో నిర్మాణరంగా వృత్తుల నైపుణ్య అభివృద్ధి కోసం 15 రోజులు, కుట్టు మిషన్ 90 రోజులు కార్యక్రమాన్ని నిర్వహించాలని సీపీఐ మండల కార్యదర్శి మునుగోరి హనుమంతు కోరారు. అంతేకాకుండా లేబర్ కార్డు లబ్ధిదారులకు నిర్వహించే మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించి రోగులకు లేబర్ కార్డుపై అవగాహన కల్పించాలని కోరారు.

ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి

నవతెలంగాణ-జగిత్యాల



పీఆర్టీయూ టీఎస్ వారోత్సవాల్లో భాగంగా ధర్మపురి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేందర్‌రెడ్డి, దత్తాద్రి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వం ప్రారంభించారు. పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతలు, పీఆర్సీ కమిషన్ వెంటనే వేసి, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2023 సీపీఎస్ ఉపాధ్యాయులకు ఓపిఎస్ సాధించే వరకు కృషి చేస్తామని, ఈహెచ్ఎస్ కార్డు కూడా త్వరలో ఇంప్లిమెంట్ అయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. పీఈటీ పండిట్ పోస్టులు అప్ గ్రేడేషన్, ట్రాన్స్ఫర్ట్స్ ప్రమోషన్స్, 317 జీవో ద్వారా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలిచాల సత్యరాజ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మచ్చ రాజశేఖర్, సీనియర్ నాయకులు కస్తూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మల్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బొండకుంట జలంధర్

నవతెలంగాణ- మల్యాల

మల్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొండకుంట జలందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తనమీద ఉన్న నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేస్తూ కార్మికులకును ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల ఆర్టీసీ కార్మికులు హర్షం వ్యక్త చేస్తూ మంగళవారం జగిత్యాల డిపోలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో వెంకట నర్సప్ప, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజుల పాలన సాగుతోంది

- యూనియన్లు రద్దు చేసి కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాల రాశారు..
- ఆర్టీసీ కార్మికులు ఉద్యోగంలో చేరినప్పటి నుంచి సర్వీస్ పరిగణలోకి తీసుకోవాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

రాష్ట్రంలో నాటి రాజులను తలపించేలా పాలన సాగుతోందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లాకేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. పాల ఉత్పత్తి దారులు ప్రోత్సహించాలని, ప్రతి లీటర్‌కు రూ.4 కల్పించాలని ప్రకటన కూడా చేశారని, నాలుగున్నర ఏళ్లలో ఇంతవరకు ప్రోత్సాహకం ఇవ్వలేదన్నారు. గతంలో మండలిలో ప్రతి చర్చలో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ, ఇస్తే, కరీంనగర్ పాల డెయిరీ పేరిట ఆస్తులు మార్చుకున్నారని ఆరోపించారు. రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహ కాలు ఇవ్వడంలో చొరవ చూపడం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడాన్ని స్వాగతి స్తున్నామని, ఉద్యోగులకు పే స్కేల్ కల్పించడం, కార్మికుల శ్రేయస్సు ముఖ్యం అన్నారు. సర్వీస్ క్రమబద్ధీకరణ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోవాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రధానమైనవని, పదవి విరమణ తర్వాత బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానం గా పే స్కేల్ చెల్లించేలా సర్వీస్ పరిగణలోకి తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగీ నందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ క ల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేం దర్, పీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, చందా రాధా కిషన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,మొగిలి, కొయ్యడ మహిపాల్, జలందర్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలు నివారించొచ్చు

నవతెలంగాణ-జగిత్యాల

ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాని నియంత్రించి నప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఎస్పీ భాస్కర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పోలీస్, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు పాటించ డం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగలుగుతామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం అన్నారు. దురదృష్టవశాత్తు ఎక్కువ మంది యువతే రోడ్డు ప్రమాదాల భారీ పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదంలో జరుగుతున్నాయన్నారు. యువత వాహన వేగాని నియంత్రణతో నడపాలని, అదే విధంగా మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న ఎన్జీవో ఓజాని ఎస్పీ భాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించిన వారికి జిల్లా ఎస్పీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటస్వామి, రవీంద్రరెడ్డి , ఎన్జీవో ఓజా, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, ఆర్ ఎస్ఐ కృష్ణ, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ వారి బృందం ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ భాస్కర్

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- నూతన రైస్ మిల్లు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదన
- రూ.45లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

నవతెలంగాణ-రాయికల్

ప్రత్యేక తెలంగాణతో పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని నిధులు కేటాయిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు.రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో రూ.45లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గం నూతన పదవీ బాధ్యతలను స్వీకరించగా పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2004 నుండి 2014 వరకు 2014 నుండి ఇప్పటివరకు ఏం అభివద్ధి జరిగిందో లెక్కలతో సహా ఉన్నాయని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. రాయికల్ మహిత పూర్ మధ్య నూతన బ్రిడ్జి నిర్మాణం, 800 మంది రైతులకు ఇప్పటి వరకు 15 కోట్ల రైతుబంధు, 400 మంది ఆడబిడ్డలకు ప్రతి నెల 2 వేల చొప్పున ఇప్పటివరకు ఒక్కొక్కరికీ లక్షా 80 వేల పైన నిధులు వారి ఖాతాలో జమ అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు,ఎంపీపీ సంధ్య రాణి సురేందర్ నాయక్,జడ్పీటీసీ అశ్విని జాదవ్, మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారం పెల్లి రాణి సాయి కుమార్, వైస్ చైర్మన్ బార్కం మల్లేశం,సర్పంచ్ అజారుద్దీన్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్,యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు


మేడిపల్లిలో...


మల్యాల మండలంలో..

వెల్గటూర్ :ఎండపెల్లి మండలంలోని రాజారాం పల్లె అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణులకు స్రీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన్న చేశారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆండల్, పారా మెడికల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

మెట్ పల్లి :మెట్‌పల్లి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆర్టీసీని ప్రభు త్వంలో విలీనంచేయడాన్ని స్వాగతిస్తూ టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ప్రభుత్వనికీ రుణపడి ఉంటామన్నారు.

కోరుట్ల : మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు తాగిస్తే పాపకు ఇమ్యూ నిటి శక్తి వస్తుందని, తల్లిపాలు తాగించాలని, ఉద్యోగుస్తులైన తల్లిదండ్రులు పిల్లలకు తల్లి ముర్రి పాలు తాగంచాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఇప్ప మంగ రాజేందర్, ఎంపీటీసీ నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ పొలాస రాజమౌళి, వార్డు మెంబర్‌లు, ఎంపీడీవో నీరజ కార్యదర్శి శేకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, షైనిమాధ్య, హెల్త్ డిపార్ట్‌మెంట్ దేవిప్రసన్న,అంగన్‌వాడి టీచర్‌లు ఇందిరమ్మ, సుమలత, ఆశవర్కర్‌లు సుమ పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల సంబంధించి పోస్టర్స్, వీడియోలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఎం వీరలక్ష్మి, గ్రామ సర్పంచ్ సురకంటి స్వప్న, వార్డు సభ్యులు ఎం.లక్ష్మి, సెక్టార్ సూపర్‌వైజర్ ఎస్. స్వరూపరాణి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ఎం.శ్రీధర్, స్వయం సహాయక గ్రూపు సభ్యులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మేడిపల్లి: మేడిపల్లి, భీమారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. తల్లిపాలు చాలా శ్రేష్టమైనవి అని, మొదటగా వచ్చే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయని తెలిపారు. అలాగే 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, ఎంలు ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీకార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మల్యాల: మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో గల అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు సభ్యులు శనిగారపు తిరుపతి మాట్లాడుతూ.. తల్లి పాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సమావేవంలో అంగన్‌వాడీ టీచర్, సంతోషి, అయా రేణుక పాల్గొన్నారు.

సానిటేషన్ పనులు పకడ్బందీగా చేపట్టాలి

- జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత

నవతెలంగాణ-జగిత్యాల

జిల్లాలోని అన్ని గ్రామాల్లో సానిటేషన్ పనులు పకడ్బందీగా చేపట్టాలని జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో సీఈవో రామానుజాచార్యులు, డీపీవో ఓదేవరాజ్, డీఎంహెచ్‌వో డాక్టర్ పి. శ్రీధర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు వృథా, మురుగు నీరు రోడ్లపై నిల్వ లేకుండా చేయాలని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు మంకీ ఫుడ్ కోర్టులను సందర్శించి ఏ లక్ష్యంతో ఏర్పాటు చేశారో దానికి అనుగుణంగా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకోని ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా ప్రత్యేక దృష్టి వహించి విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



పాత్రికేయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ గుండేటి కిరణ్ కుమార్ గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యు లను తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. జర్నలిస్ట్‌లు మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (ఐజేయూ) అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి మ్యాకల శివ, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, షేక్ సాజిత్. మసూద్, మోసిన్, కోరుట్ల పాత్రి కేయులు ముబీన్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రతి విద్యార్థి ఒక్కో మొక్కను నాటాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ- జగిత్యాల

విద్యార్థి దశ నుంచే సేవాభా వాన్ని అలవర్చుకుంటూ, పర్యా వరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి హరితహారం కార్యక్ర మంలో ఒక్కో మొక్కను నాటాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు వికలాంగులకు వీల్ చైర్స్‌లను ఎమ్మెల్యే అందజేశారు. రోటరీ ప్రాజెక్ట్ కోఆర్డి నేటర్ మంచాల కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, అధ్యక్ష కార్యద ర్శులు ఏవీ ఎల్ ఎన్ చారి, ఎన్. రాజు, జిల్లా సంక్షేమశాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, మున్సిపల్ కమిషనర్ జి. అనిల్‌కుమార్, డీఈ రాజేశ్వర్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీయర్ శ్రీకాంత్‌తో పాటు కళాశాల ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పడాల తిరుపతితో పాటు వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్, పాల్గొన్నారు.


మొక్కలు అందజేస్తున్న ఎమ్మెల్యే

గ్రామ పంచాయతీ కార్మికురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహింపట్నం మండలంలోని గోదూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్న గడ్డం వసంత ఆమె భర్త గడ్డం మురళి ఇద్దరూ ప్రమాద వశాత్తు బైక్ నుంచి పడి తీవ్ర గాయలయ్యాయి. ఇబ్రహింపట్నం పంచాయతీ కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షుడు,సామజిక సేవకులు, వేములకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ అధ్వర్యంలో మిత్రుల సహకారంతో విరాళాలు సేకరించి రూ.25వేల ఆర్థిక సాయం వారి కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పిరీ రాజన్న పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

పారిశుధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి పట్టదా?

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా


మాట్లాడుతున్న కూతుబోద్దీన్

నవతెలంగాణ -మెట్‌పల్లి

పారిశుధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి ఎందు పట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో గల ప్రతి వార్డులో కార్మికులు ఉదయం నుంచి పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని, 20,30 ఏండ్లుగా పని చేస్తున్నా వారిని పర్మినెంట్ చేయడం లేదన్నారు. ఇతర విభాగాల్లో 15 ఏండ్ల సర్వీస్ ఉంటే వారిని రెగ్యులర్ చేస్తారని, కానీ మున్సిపాలిటీలో పారిశు ధ్య కార్మికులను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పారిశుధ్య కార్మికులకు యూనిఫాం, షూ, గ్లౌస్‌లను పంపిణీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముద్దం ప్రశాంత్, కోరే రాజ్‌కుమార్, గద్దల భరత్, నీరేటి రాజ్‌కుమార్, రవి కిషోర్, యండి సమీర్, కల్లెడ జీవన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రణభేరి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- మల్యాల

ఈనెల 6న చొప్పదండిలో జరిగే బహుజన రణభేరి సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి, అడ్వకేట్ మంద రవీందర్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మునుగురి నివాస్‌తో సభ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద రవీందర్ మాట్లాడుతూ..ఈ సభకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరు కానున్నట్టు తెలిపారు. నియోజ కవర్గంలోని బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు మునుగూరి నివాస్,బీఎస్పీ నాయ కులు ముసు గూరి అజయ్, కట్కూరీ కర్ణాకర్,మల్యాల ప్రభాస్, గుడిసె గౌతమ్, మల్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-రాయికల్

భారీ వర్షాల వరదకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో ఇటిక్యాల్, కొత్తపేట, మూటపల్లి, భూపతిపూర్,రామోజీపేట గ్రామాల్లో వరద ప్రభావంతో తెగిపోయిన కల్వర్టులు,రోడ్లు పరిశీలించి ఇళ్లలోకి వరదనీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలను మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారీ వర్షాలకు వరద నీరు పంట పొలాల్లో ఉధృతంగా ప్రవహించి సుమారు వెయ్యి ఎకరాలకు పైగా పంట పొలాల్లో పంటలు నీట మునిగి ఇసుక మేట వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఖరీఫ్ ఆరంభంలో నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయన్నారు. నీట మునిగిన పంట పొలాల జాబితాను సేకరించి ఎకరా పంట నష్టపరిహారం రూ.50 వేల చొప్పున రైతులకు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాటిపల్లి రాజశేఖర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు మండ రమేష్, చింతలపల్లి గంగారెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఏలేటి రాజేందర్, ఆరే శ్రీనివాస్, రాజేందర్ గౌడ్,హరీష్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో ముందంజ..

అభివృద్ధిలో వెనుకంజ

విలీన గ్రామాల్లో సమస్యల తిష్ట

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

ఐదేండ్ల కిందట కార్మిక క్షేత్రం సిరిసిల్ల పట్టణంలో ఏడు గ్రామాలను విలీనం చేశారు కానీ అవి ప్రస్తుతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. విలీన గ్రామాల్లో 16,451మంది జనాభా ఉండగా ఎనిమిదివేల ఇండ్లు ఉన్నాయి. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ శివారు పల్లెలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో గ్రామాలు విలీనం కావడంతో పనులు జరుగుతాయేమోనని అనుకుంటే ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మౌలిక వసతుల కల్పనకు నోచక నానా ఇబ్బందులు పడుతున్నామని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఉన్న మట్టి రోడ్లు ఎత్తుపల్లాలతో అధ్వానంగా తయారయ్యాయి. మురుగునీరు ఇండ్ల మధ్యనే నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతున్నది. చేతిపంపులు చెడిపోయినా పట్టించుకునే వారు లేరు. శివారు గ్రామాల ప్రజలకు కనీస వసతులు కరువై సమస్యలతోనే కాలం వెళ్ళదిస్తున్నారు


పెద్దూరులోని గ్రామపంచాయతీ ఉన్న సమయంలో నిర్మించిన మురుగు కాలువలోని పేరుకుపోయిన చెత్త నిలువలు

కానరాని అభివృద్ధి

సిరిసిల్ల పురపాలక సంఘంలో విలీనమైన సర్దాపూర్, జగ్గారావు పల్లె, పెద్దూరు, చిన్న బోనాల, పెద్ద బోనాల, రాజీవ్ నగర్, ముష్టిపల్లి, రగుడు, చంద్రంపేట తదితర శివారు పల్లెల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది మురుగు కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తుంది. రగుడు తదితర ప్రాంతాల్లో వీధిదీపాల సౌకర్యం పూర్తిస్థాయిలో లేదు. అనేక కాలనీలో ప్రజలు అంధకారంలో ఉంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో రూ. 36.50కోట్లతో ఎల్ఎండీ నుంచి సిరిసిల్లకు నీటి సరఫరా చేశారు. శివారు గ్రామాలకు పైపులైన్ లేకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. శివారు గ్రామాల్లో ఎత్తు ప్రాంతాలకు ఇప్పటికీ కులాయినీటి సరఫరా లేదు. మిషన్ భగీరథ పైపులు వేసినప్పటికీ అవి లీకేజీలమయంగా మారాయి. శివారు గ్రామాల్లో 20కిలోమీటర్ల కచ్చా మురుగు కాలువలు, పక్కా మురుగు కాలువలు నిర్మించాల్సి ఉంది. 20 కిలోమీటర్ల మేర మట్టి రోడ్లు ఉన్నాయి. ఐదేండ్లు అయినప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


సిరిసిల్లలోని విలీన ప్రాంతమైన చిన్న బోనాలలో మురుగు కాలువ లేని దశ

వంద శాతం పన్ను వసూలు

సిరిసిల్ల పట్టణంలో విలీనమైన ఏడు గ్రామాల్లో పురపాలక సంఘం వంద శాతం పన్నులను వసూలు చేసింది. పన్నుల చెల్లింపులో విలీన గ్రామాలు మొదటి స్థానంలో ఉండగా అభివృద్ధిలో మాత్రం చివరి స్థానంలో నిలిచిపోయాయి. రోడ్ల వెంట పచ్చదనం కోసం మొక్కలు నాటారే తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు కనిపించడం లేదు. మంత్రి కేటీఆర్ పట్టణంలోని వార్డులకు నిధులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తున్నారని విలీన గ్రామాల్లో అభివృద్ధిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విలీన గ్రామాల్లో పారిశుధ్య సిబ్బంది కొరత వేధిస్తున్నది. చెత్త నిలువలు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ పేరుకు పోతున్నాయి. మురుగు కాలువల్లో మురుగును తొలగించడం లేదు. పట్టణంలో పారిశుధ్యంపై చూపిన శ్రద్ధను విలీన గ్రామాల్లో చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఏండ్ల కిందట నిర్మించిన మురుగు కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. దోమలు స్వైరవిహారంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ఆయా గ్రామాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.


పెద్దూరులోని కనిపించని సిసి రోడ్డు.

విలీన గ్రామాల అభివృద్ధికి నిధులు



శివారు గ్రామాలకు నిధులు వెచ్చిస్తున్నాం. జనాభా ప్రాతిపదికన వారికి నిధులు వస్తున్నాయి. విలీన గ్రామాలకు వార్డుకు రూ.75లక్షల చొప్పున వెచ్చించి అభివృద్ధి పనులు చేశాం. ప్రస్తుతం కొద్ది రోజుల్లోనే విలీన గ్రామాల అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ప్రభుత్వం విడుదల చేయనుంది. శివారు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం.

– అన్సారి, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా

డాక్టర్ పట్టా పొందిన విద్యార్థికి చదువు నేర్పిన గురువుల సన్మానం


జీషన్‌ను సన్మానిస్తున్న విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ జీషన్ అనే విద్యార్థి మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదివి మంచి జిపిఏ సాధించడమే కాకుండా కామినేని మెడికల్ కళాశాలలో డాక్టర్ పట్టా పొందినందుకు మంగళవారం విజ్ఞాన్ పాఠశాల లో కరస్పాండెంట్ ఎండి లతీఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఇష్టంతో చదివితే జీషన్ లాగా డాక్టర్లు అవుతారన్నారు. మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెంది డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్ రంగంలో ఉన్నారన్నారు. విద్యార్థులు తమ తల్లి, తండ్రి ఆశయాలను, చదువు నేర్పిన గురువులకు మంచిపేరు తీసుకురావడం జరుగుతుందన్నారు. పాఠశాలలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణులవడమే కాకుండా జిల్లాలోనే అధిక 10 జిపిఏ సాధించారన్నారు. గురువులు పాఠశాలలో మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. అట్టి విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ కుమార్, నయిమున్నిసా, హమీదా, అమలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించిన ఎంపీటీసీ


అవగాహన కల్పిస్తున్న ఎంపిటిసి.

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాడ్ సమాచార ప్రదర్శనతో మంగళవారం ఎంపీటీసీ నాగరాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం ద్వారా ఎవరికి ఓటు వేస్తున్నామో తెలుసుకునేలా ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలోని పలువురు యవకులకు కొత్తగా ఓటరు కార్డు రావడంతో వారు ఎలా ఓటు వేయాలో వారికి అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగంచుకుంటున్న చాలా మందికి ఎవరికి ఓటు వేశారో తెలియక సతమతమవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా సమాచార వాహనాన్ని పంపించి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజలను మేల్కొల్పుతోందని, ఎంపీటీసీ పందిర్ల నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కొర్రి సునిత, ఎం.కవిత, జూనియర్ అసిస్టెంట్లు శంకరయ్య, ఆంజనేయులు, బాలకృష్ణ, పోలీసు అధికారి రవీందర్‌రావు, పలువురు గ్రామ ప్రజలు, సీఏలు పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సినేషన్ వేయించాలి


పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచ్ ముక్క శంకర్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో పశువైద్యాధికారిని రేణుక ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్క శంకర్ మాట్లాడుతూ గ్రామస్తులు పశువులకు వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. పశు సంపదతో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్నపేట సర్పంచ్ ముక్క శంకర్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలలోనే పోషకాలు మెండు


తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న పిల్లలవైద్య నిపుణులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : తల్లిపాలలోనే పోషకాలు మెండుగా ఉంటాయని, అప్పుడే పుట్టిన పసిపిల్లలకు తల్లిపాలు పట్టించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని రాజన్న సిరిసిల్ల జిల్లా పెడియాట్రిషన్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలో పెడియాట్రిషన్ అకాడమీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్‌రావు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి కావాల్సినంత పోషకాలను కలిగి ఉంటుందని, ప్రతి ఒక్కరూ తల్లిపాలని తమ పిల్లలకు ఆరు నెలల వరకు తప్పకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. ఇప్పుడున్న పిల్లలను సగం కంటే తక్కువగా పైగా తల్లిపాలు లభిస్తున్నారని తెలిపారు. డాక్టర్ కందేపి ప్రసాద్‌రావు మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డలందరికీ తొలి టీకా లాంటివని, ముర్రుపాలు వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలను తప్పకుండా పట్టించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ జి. సురేంద్రబాబు మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా ప్రయోజనాలు ఉంటాయని, బిడ్డకి పాలు ఇవ్వడం ద్వారా తల్లి గర్భధారణ సమయంలో పెరిగిన బరువును తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. బిడ్డకు పాలు ఇచ్చే స్త్రీలలో మధుమేహం రక్తపోటు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని, రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు సైతం తక్కువగానే ఉంటాయని పేర్కొన్నారు. పాలు ఇవ్వడం ద్వారా ప్రసవం అనంతరం జరిగే రక్తస్రావం కూడా తగ్గుతుందని, తద్వారా తల్లికి మానసిక ఆనందం కలుగుతుందని, బిడ్డకి తల్లికి మధ్య ఆత్మీయ బంధం పెరిగి మాతృభావన మరింత బలపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పెడియాట్రిషన్ అకాడమీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శృతి, డాక్టర్ నలిని, డాక్టర్ లిఖిత, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం

వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

నవతెలంగాణ - వేములవాడ : తమ న్యాయమైన డిమాండ్లను, వృత్తిరీత్యా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వేములవాడ అర్బన్, రూరల్ మండలాల గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిమాండ్ల సాధనే లక్ష్యంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 23వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మంగళవారం వేములవాడ అర్బన్, రూరల్ మండల ఎంపీడీఓ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం, సిఐటియు, నాయకులు ముక్తికాంత అశోక్, అన్నల్ దాస్ గణేష్ లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

పారిశుధ్య కార్మికులను ఆదుకోవాలని ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి అధికారి చిరంజీవికి పంచాయతీ కార్మికులు వినతి పత్రం సమర్పించారు. గత 27 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎల్లారెడ్డిపేట మండల గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు తాత్కాలిక కార్మికులను పెట్టి తమను అవమానించవద్దని, తమ కోరికలు నెరవేర్చి ఆదుకోవాలని కోరారు. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించక పోవడం బాధకరమని అన్నారు. అధికారులు పోటీ కార్మికులను పెట్టి పనులు చేయించడం తమను అవమానించడమే అని అన్నారు. తమకు పోటీగా కార్మికులను పెట్టవద్దని ఎంపిడివోను పారిశుధ్య కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికుల గౌరవ అధ్యక్షుడు రేసు రాజయ్య, అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నారాపురం నర్సయ్య, బాయికాడి లక్ష్మి, కోశాధికారి శంకర్, లక్ష్మి రామవ్వ, రాజు, రమేష్, రాములు, మంజులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొనరావుపేట : తమ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ముట్టడించారు. అధికారులను కార్యాలయంలోనికి వెళ్లకుండా కూర్చున్నారు. వెంటనే మా సమస్యలు ప్రభుత్వం పట్టించుకునే విధంగా చూడాలని అధికారులను మొరపెట్టుకున్నారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణకు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, ఎల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - రుద్రంగి : 27రోజులుగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న శాంతి యుత సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ రుద్రంగి మండల ఇన్‌చార్జి కట్కూరి శంకర్, చందుర్తి మండల ఇన్‌చార్జి కోరుట్ల రమేష్ అధ్వర్యంలో చందుర్తిలో మద్దతు తెలుపడం జరిగింది. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 1300మంది అమరుల త్యాగమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. గత 27రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దొరల నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. 60వ జీఓను అమలు చేయాలని వారికి కనీస వేతనం రూ.19,500ఇవ్వాలని పారిశుధ్య కార్మికులకు హెల్త్ కార్డ్‌లు ఇవ్వాలని అలాగే ప్రమాదవ శాత్తు కార్మికులకు ఏదైనా జరిగితే వారి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యం అవుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి సుంచూ అనిల్, వేములవాడ నియోజకవర్గం బిట్ సెల్ కన్వీనర్ కాదాసు మహేందర్, నాయకులు ముద్దంపల్లి బాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.


వేములవాడ : ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు


ఎల్లారెడ్డిపేట: ఎంపీడీవో కి వినతి పత్రం అందిస్తున్న సిబ్బంది


కోనరావుపేట : ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు


రుద్రంగి : కార్మికులకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

ఎమ్మెల్సీగా కుర్రా సత్యనారాయణ నియామకం పట్ల హర్షం


కేసీఆర్, కేటీఆర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎరుకల కులస్తులు

నవతెలంగాణ - వేములవాడ : అట్టడుగు వర్గానికి చెందిన కుర్రా సత్యనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు ఏరుకల కులస్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎరుకల సంఘం రాష్ట్ర నాయకుడు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ గురువును మించిన శిష్యులుగా ఏకలవ్యుడి వారసులగా ఆనాటి చరిత్ర తమదని, అలాంటి తమకు గత ప్రభుత్వాల్లో అడుగడుగునా అవమానాలు జరగగా నేడు కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అడుగడుగునా నీరాజనాలు అందుతున్నాయన్నారు. ఇది కదా కేసీఆర్ పాలనకు నిదర్శనమని, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని అన్నారు. అట్టడుగు వర్గానికి చెందిన 'కుర్రా సత్యనారాయణ'కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, ఎమ్మెల్సీ పదవి తమ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, చట్ట సభల్లో తమ వాణిని వినిపించేందుకు, తమ సమస్యలను విన్నవించేందుకు కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీగా నియమించడం హర్షించదగిన విషయమని, ఈ క్రమంలో సీఎం కేసీఆర్‌కు ఏరకుల కులస్తులం ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్‌తోపాటు మానుపాటి తిరుపతి, కుతడి బాలయ్య సుల్తాన్ తిరుపతి, సుల్తాన్ బాలయ్య, కోనేరు దుర్గయ్య, సార్ల సంజీవ్, పల్లకొండ అమర్, మానుపాటి రవి, సుల్తాన్ లక్ష్మన్, అనుముల నాగరాజు, సుల్తాన్ వెంకటేష్, సార్ల రాజు, సార్ల సాయిలు, వెంకటేష్ పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం


అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ - కొనరావుపేట : భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో వరద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మామిడిపెల్లి బహుశా పేట మరిమడ్ల గ్రామంలో అధికంగా పంట పొలాల్లోకి ఇసుక మెట్లు వచ్చి రైతులకు ఇబ్బంది జరిగిందని బహుశా పేటకు చెందిన ఓ ఇసుక కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఇసుకను చూడడం వలన మూలవాగు ప్రవహించి పంట పొలాల నుండి ప్రవహించిందని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మండలంలో 539ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని, 28ఇల్లు కూలిపోయినాయని వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, తాసిల్దార్ రజినీకాంత్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో వెంకట్రావమ్మ సర్పంచులు మలయాళ దేవయ్య కదిర శ్రీనివాస్, ఏఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతుకు అపార నష్టం..


నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - కొనరావుపేట : ప్రభుత్వా నిర్లక్ష్యంతోనే రైతుకు అపార నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుంకేటి అవినాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మామిడిప, బావుసాయపేట గ్రామాలలో తీవ్రంగా నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను వారు పరిశీలించి మాట్లాడారు. మూలవాగుపై చెక్ డ్యాం అవగాహన లేకుండా కట్టడం వలన, వాగు అలాగే దాని మీదికి ఒక అర కిలోమీటర్ పరిధిలో ఇసుక రీచ్ ఇవ్వడం వలనే భారీ నష్టం జరిగిందన్నారు. పంట పొలాలు చూస్తే పరిస్థితి కళ్ళకు రక్తం వచ్చేలా ఉన్నదని, వెంటనే రైతులకు నష్టపరిహారం అందించకపోతే కాంగ్రెస్ పక్షాన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి గొట్టే రుక్మిణి, భైరగోని నందు, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, వెంగలి వెంకన్న గౌడ్, పోకల అశోక్, శ్రీనివాస్ గౌడ్, జవాజి రాములు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహెబ్, అర్బన్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లింగయ్య, రవీందర్ రెడ్డి, ధర్మయ్య గ్రామ అధ్యక్షులు నంద్యాడపు సాగర్, జూకంటి మల్లేశం, ప్రేమ్ చంద్, ఎక్కలదేవి శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పోస్ట్‌కార్డు ఉద్యమం


పోస్ట్ కార్డులతో నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

నవతెలంగాణ - గంభీరావుపేట : మండలంలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంట నే పరిష్కరించాలని టీయూ డబ్ల్యూజే చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా మంగళ వారం గంభీరావుపేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని తపాల కార్యాలయం ముందు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాపగారి యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు గాండ్ల రవీందర్, మండల శాఖ నాయకులు పెద్దిరాజు, అరిగి రమేష్, అర్జున్ రెడ్డి, బ్రహ్మాచారి,సదత్ అలీ, సంతోష్ చారి, పాల్గొన్నారు.

వరద నష్టాన్ని అంచనా వేసి నిధులు మంజూరు చేయండి

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌ను కోరిన ఎమ్మెల్యే రమేష్ బాబు


వినోద్ కుమార్ తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్ బాబు

నవతెలంగాణ - వేములవాడ : భారీ వర్షాలు కురిసి, వరదలకు వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా నష్టం వాటిల్లిందని, త్వరితగతిన నష్టం అంచనా వేసి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ను ఎమ్మెల్యే రమేష్ బాబు కోరాడు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లో వినోద్ కుమార్ ను కలిసిన ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో అనేకచోట్ల వంతెనలు, రహదారులు చెడిపోయాయని, అనేక పంటలు దెబ్బతిన్నాయని, వెంటనే పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ తో మాట్లాడి నిధుల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులతోపాటు బీసీ బంధు వంటి అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపాడు.

మరిమడ్లలో దొంగతనం..

- బంగారు అభరణాలతో పాటు నగదు చోరీ - పోలీసులు అదుపులో దొంగ
- వెల్లడించని పోలీసులు

నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలోని మరిమడ్ల గ్రామంలో ఓ ఇంట్లో బంగారు ఆభరణాలను గుర్తు తెలియన వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన తిక్కల భూంరాజు అనే ఇంటికి తాళం వేసి ఉండగా, తాళం పగుల గొట్టి ఇంట్లోకి చొరబడి అర తులం బంగారు అభరణాలతో పాటు రూ.5 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. భూంరాజు పొలం పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి పొలం దగ్గరకు వెళ్లడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘాతుకాని పాల్పడినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితుడు పోలీస్లకు ఫిర్యాదు చేయడం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ దొంగతానికి పాల్పడిన వ్యక్తిని పోలీస్లు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

మండల కేంద్రంలో కలుషిత నీరు

మిషన్ భగీరథ నీటి సరఫరాపై పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ - కొనరావుపేట : ఇటీవల కురిసిన వానలతో తాగు నీరు కలుషితమైంది. కలుషితమైన నీరునే మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా సరఫరా స్తున్నారు. నీరంతా మురికి కావడంతో తాగేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కలుషిత మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే సీజనల్ వ్యాధుల ద్వారా ఇబ్బందులు పడుతున్న స్థానికులకు, కలుషిత తాగు నీరు సరఫరా చేయడంతో వంట చేసేందుకు, దాహం తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కలుషిత నీరు సరఫరా అవుతోందని అధికారులకు, పాలకులకు విన్నవించుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఇప్పటికే ఇటీవల కురిసి వానలతో వ్యాధుల బారిన పడుతున్న తమకు కలుషితమైన నీటి సరఫరా చేస్తే మరిన్ని రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, స్వచ్ఛమైన తాగు నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తపాల ప్రమాద బీమాతో జీవితం ధీమా

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తపాలా బీమాతో భవిష్యత్తు కు మరింత ధీమా ఉంటుందని తపాలా శాఖ పెద్దపల్లి డివిజన్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం తురకల మద్దికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేవలం రూ.399తో రూ.10లక్షలు ప్రమాద భీమా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందన్నారు. తపాల శాఖ ప్రమాద భీమా పాలసీ కోసం సమీప తపాల కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. అనంతరం ప్రమాద వశాత్తు మరణించిన ఆవుల మహేందర్ కుటుంబానికి 10లక్షల చెక్కును అందించారు. పోస్టల్ అధికారులు మోహన్, సత్యనారాయణ, ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్, నాగరాజు, మద్దికుంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శంకరయ్యవైస్ ఎంపీపీ రాజయ్య, సర్పంచ్ జయప్రద సంజీవరెడ్డి ఉన్నారు.


చెక్కును అందిస్తున్న డివిజన్ ఎస్పీ ప్రభాకర్

ఆందోళన చెందవద్దు... అండగా నిలుస్తా

- వరద ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు
- వరద బాధితులకు జడ్పి చైర్మన్ మధు భరోసా


పరిశీలిస్తున్న పెద్దపల్లి చైర్మన్ చైర్మన్ పుట్ట మధు

నవతెలంగాణ-ముత్తారం

వరద బాధితులు ఆందోళన చెందవద్దని, అందరికీ అండగా నిలుస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. భారీ వర్షాలకు ముత్తారం మండలంలో గోదావరి, మానేరు నదులు ఉప్పొంగి పరివాహక గ్రామాలు మరోసారి వరద ముంపునకు గురికాకుండా నివారణకు శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ముత్తారం మండలంలోని మానేరు, గోదావరి పరివాహక గ్రామాలైన ఓడేడు, ముత్తారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డితో కలిసి ఆయన సందర్శించచారు. నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వారం రోజుల పాటు బారీ వర్షాలు కురవడంతో గోదావరి, మానేరు పరివాహక ప్రాంతాల్లోని పంట పొలాలు నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని ముత్తారం మండలంలో 3800 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని, 725 ఎకరాల్లో వరి, 575ఎకరాల్లో పత్తి పంట నీట మునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథ మిక అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. వరదలో భారీ ఎత్తున నష్టం జరిగిందన్నారు. ఆ నష్టాన్ని పూడ్చేం దుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం, కలెక్టర్ దష్టికి తీసుకెళ్తామన్నారు. పెద్ద ఎత్తున పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో పాటు పంట భూములు కోతకు గురయ్యాయని, ఇసుక మేటలు వేసి పంట పొలాలకు చెందిన రైతులు ఇసుకను తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించేందుకు జిల్లా కలెక్టర్, ప్రభుత్వంతో మాట్లాడుతామన్నారు. అయితే భద్రాచలంలో వరద ముంపు నివారణకు ఫ్లడ్ బ్యాంక్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో ఇక్కడ ఫ్లడ్‌బ్యాంక్ నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, స్థానిక సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఉప సర్పంచ్ దేవనూరు భాను కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ ఉన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు అందించాలి


బిజెపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ- పెద్దపల్లి టౌన్

పెద్దపల్లిలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే లబ్దిదారులకు అందించాలని, లేని పక్షంలో పది రోజులలో ఎమ్మెల్యే ఇల్లును ముట్టడిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారపు పర్వతాలు,పట్టణ అధ్యక్షులు రాజం మాహంత కృష్ణ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కూనారం రోడ్డులో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం లక్కీ డ్రా లో ఎంపిక చేసిన లబ్ది దారులతో కలిసి సందర్శించేందుకు వెళ్తున్న బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారాపు పర్వతాలు, పట్టణ అధ్యక్షులు రాజం మహంత కృష్ణ లు మాట్లాడారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, బిజెపి నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

అఖిల భారత జాతీయ ఓబీసీ 8వ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్,పద్మశాలి సంఘ నాయకులు దాసరి ఉషలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జెండా చౌరస్తాలోని కాన్సిరాం విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో బిసి సంఘం నాయకులతో కలిసి అఖిల భారత జాతీయ ఓబీసీ 8వ మహాసభ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మంథనిలో పోస్ట్ కార్డుల ఉద్యమం


పోస్టు కార్డులు డబ్బులు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మంథని జర్నలిస్టులు

నవతెలంగాణ-మంథని

జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)ఆధ్వర్యంలో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు సీఎం కేసీఆంకు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక అత్యంత కీలకమైనదన్నారు. అనేక సార్లు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను ప్రశంసించారని, ఉద్యమ నేతగా, ఆ తర్వాత ముఖ్యమంత్రిగా జర్నలిస్ట్ లకు అనేక హామీలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు సమ్మయ్య,జిల్లా సహాయ కార్యదర్శి కొమురోజు చంద్రమోహన్, జిల్లా కోశాధికారి పెండ్యాల రామ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సిలివేరి మహేందర్, మంథని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, జర్నలిస్టులు కొమురోజు మారుతి, మాజీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆర్ల బాపు, రాజు, నాగరాజు, బసాని సాగర్ పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

నవతెలంగాణ-మంథని

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలు జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతోనే గడపగడపకు అందుతు న్నాయని బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మంథని మండలం ఖానాపూర్ గ్రామానకి చెందిన సంగెం సంతోష్‌కు ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా మంజూరైన రూ.27,500 విలువ చేసే చెక్కును జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట వెంకటమ్మ రామయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మల్లయ్య, ఉపసర్పంచ్ మంథని మల్లేష్, కో ఆప్షన్ సభ్యుడు అమ్మకుంటి సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు సంగెం అభిలాష్, నాయకులు పుట్ట శంకర్, దాసరి శంకర్, దాసరి ధర్మేందర్, సంగెం చందు, నారమల్ల చందర్, రంగు కొమురయ్య పాల్గొన్నారు

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శించడం సరికాదు

నవతెలంగాణ-మంథని

ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు పంటనష్టం జరిగి, ఇళ్ళుల్లకు నీళ్ల వచ్చి భాదలో ఉన్న నాగేపల్లి గ్రామస్తులకు అండగా నిలిచి, ధైర్యము చెప్పిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబును జడ్పీ చైర్మన్ పుట్ట మధు విమర్శించడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్ ఎరుకల ప్రవీణ్ కొండ మహేందర్లు మాట్లాడారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిభూషణ్ కాచే,అజీంఖాన్,రావికంటి సతీష్,పెరవేన లింగయ్య మంథని రాజేష్,నాగుల రాజయ్య, దొరగోల్ల శ్రీనివాస్, బూడిద శంకర్, మాచిడి రమేష్ గౌడ్, కొలకాని ఆకాష్, పంచిక కుమార్, సత్తయ్య పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆకస్మిక తనిఖీలు


తనిఖీలు చేస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-గోదావరిఖని:

ముత్తారం మండలం మద్దిర్యాల గ్రామంలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జల్ల అరుణశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మద్దిరాల గ్రామంలో నర్సరీని సందర్శించి, నిర్వహణ సరిగా తెలిపారు. గ్రామంలో పారిశుధ్య, మురుగు కాలువల నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శిని మందలించి, పనుల్లో రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డీపీవో చంద్రమౌళి, ఎఫ్ఆర్‌వో నాగయ్య, ఎంపీడీవో, ఎంపీవో, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ప్రజలున్నారు.

కార్మికులకు ఆదాయ పన్ను ప్రభుత్వమే చెల్లించాలి


మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, పెంచాల వెంకట స్వామి, తాట్ల లక్ష్మయ్య, జెల్ల తిరుపతి, పోతరవేణ విజయ్ కుమార్, ఎల్లావుల కోటయ్య, ఆరెల్లి వెంకటరాజం, ఎర్రవెల్లి రమేష్, బండారి శ్యాంసుందర్, చెన్నూరి రమేష్, గొడుగు సమ్మయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.

బీఎస్పీ నాయకుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకుల

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం మాంచెస్టర్ ఆఫ్ ఇండియానా... లేక డస్ట్ బిన్ ఆఫ్ ఇండియానా అని స్థానిక మేయర్‌ను బీఎస్పీ రామగుండం నియోజక వర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్న కుమార్ సూటిగా ప్రశ్నించారు. గోదావరిఖని గంగానగర్ శివారు ప్రాంతం, గోదావరి నది తీరంలో రామగుండం కార్పొరేషన్ అధికారులు చెత్తను డంప్ చేయడం పట్ల బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ముక్కులు మూసుకొని మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ సది, నాయకులు తోకల స్వామి, బిస్వాస్, తోకల చంద్రయ్య గోపాల్, తోకల గోపి, గణేష్, తోకల మధు, గంగవ్వ, కమల తదితరులున్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తా


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని రామగుండం కార్పొరేషన్ ఆటో అసోసియేషన్ కార్యాలయం అడ్డా వద్ద ఏర్పాటుచేసిన ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం శ్రీ విజ్ఞరాజా ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బస్టాండ్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా కడార్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆసంపెల్లి తిరుపతిలు ఎన్నికయ్యారు. అనంతరం సీనియర్ డ్రైవర్లు చిట్టి పెల్లి రాజయ్య, ఎండి షరీఫ్, కూనారపు ప్రసాదలను ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ స్వరూప రామస్వామి, ట్రాఫిక్ సిఐ .ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

5న భవన నిర్మాణ కార్మికుల సదస్సు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని భవన నిర్మాణ కార్మికుల సమైఖ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామి మాట్లాడుతూ కార్మికుల ఇన్సురెన్సును మరో 3లక్షలు పెంచడం,10లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధనపై చర్చించేందుకు ఆగస్టు 5 న జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో మండల భవన నిర్మాణ కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు కుక్క మల్లేష్‌కో కన్వీనరు మిట్టపల్లి సతీష్, నాయకులు కాదాసి శ్రీనివాస్,ఎండి హసన్ అలి, నారాయణ,చాట్ల రమేష్,కార్మికులు పాల్గొనారు.

వైభవంగా లక్ష్మీనారసిహ యాగం

నవతెలంగాణ జూలపల్లి


యాగంలో పాల్గొన్న కమిటీ సభ్యులు భక్తులు

పరమ పవిత్రమైన అధిక శ్రావణమాసం ఏకాదశి శనివారం పురుషోత్తమ మాసమును పురస్కరించుకొని పరమ పవిత్రమైన అతి ప్రాచీనమైన దివ్య క్షేత్రమైన పెద్దాపూర్ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా లక్ష్మీ నరసింహ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాచార్యులు.. కల కుంట్ల గోపాలకృష్ణమాచార్యులు, కొదమగుల్ల రమణాచార్యులు, అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల మాధవి రామ కృష్ణారెడ్డి, ధర్మపురి బిజెపి ఇన్చార్జ్ కన్నం అంజయ్య, బివైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల భారతి జ్యోతిబాస్, స్టేట్ సర్పంచ్ గుజ్జుల రమా వేణుగోపాల్ రెడ్డి. పెద్దపల్లి వికాస్ తరంగిణి అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాధించి తీరుతాను అంటూ నినదించి, యావత్ భారతావనిలో స్వరాజ్య కాంక్షను బలపరచిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి కొనియాడారు. మంగళవారం ఆయన వర్థంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. బాలగంగాధర్ తిలక్ జాతీయవాదిగా, సంఘసంస్కర్తగా భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారని తెలిపారు. జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించి దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో అమోఘమైన పాత్ర పోషించాడని తెలిపారు. బాలగంగధర తిలక్ ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి పిలుపునిచ్చారు.

ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని సీఎంకు లేఖ

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజక వర్గంలో వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం, 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి 25 కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలో 50,000 మంది ఇన్సూరెన్స్ పర్సన్ జనాభా అవసర ఉందని, ఈ ప్రమాణాల ప్రకారం, రామగుండానికి 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి కేటాయించబడిందని తెలిపారు. ఈ విషయంలో, ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి రామగుండం మండలం, రామగుండం గ్రామ శివారు వద్ద ఉన్న 5 ఎకరాల స్థలాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, సాధ్యాసాధ్యాల కోసం ప్రతిపాదిత భూమిని పరిశీలించడానికి సైట్ ఎంపిక కమిటీ కూడా ఏర్పాటు చేయబడిందని తెలిపారు. స్థల ఎంపిక కమిటీ ఇటీవల కనుగొన్న దాని ప్రకారం, ఈ ప్లాట్‌ను గతంలో రామగుండం మున్సిపాలిటీ డంపింగ్ యార్డుగా ఉపయోగించుకున్నదని, అసంపూర్తిగా వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ఇప్పటికీ ఉందని వెలుగులోకి వచ్చిందని, అదనంగా, ప్రతిపాదిత భూమికి సమీపంలో రెండు శ్మశాన వాటికలు ఉన్నాయని, తనిఖీ తేదీ నాటికి, సైట్‌కు నేరుగా ప్రవేశం లేదని మరియు దానిని చేరుకోవడానికి మునిసిపల్ పార్కు గుండా నడవాలని కమిటీ పేర్కొందని తెలిపారు. ఈ సవాళ్లను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన చర్యలు తొందరగా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణ పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్కతో చర్చకు తేవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరినట్లు తెలిపారు.

పెద్దపల్లి ఎస్ఐపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

తనను అకారణంగా తహశీల్దారు ముందు బైండోవరు చేసిన పెద్దపల్లి సబ్ ఇన్స్పెక్టరు మహేందర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరుతూ సుల్తానాబాద్ కు చెందిన కౌలు రైతు ఆరెపల్లి రాకేష్ అనే యువకుడు ఎస్సీఎస్టీ కమీషనరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో రాకేష్ మాట్లాడుతూ హనుమంతునిపేటకు చెందిన మాధవరావు అనే రైతు భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తుండగా, సిదిరాల రాజేశ్వరావు, కడారి లక్ష్మీ, ఎరువెళ్ళి వేణుగోపాల్ అను వ్యక్తులు తమ అనుచరులతో కలిసి తనపై దాడికి ప్రయత్నించి, తప్పుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ మహేందర్ తగు విచారణ జరపకుండా ఏకపక్షంగా వ్యవహరించి, తనను దుర్భాషలాడి, తహసీల్దారు ముందు బైండోవరు చేసాడని ఆవేదన వ్యక్తం చేశాడు. న్యాయం కోసం రాష్ట్ర డిజిపికి సైతం ఫిర్యాదు చేసినట్లు రాకేష్ వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

ఉద్యమకారుల త్యాగాలు గుర్తించండి

నవతెలంగాణ-ఓదెల



మాట్లాడుతున్న నాయకులు

ఉద్యమకారుల త్యాగాలను గుర్తించా లని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని ప్రెస్ క్లబలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం రాత్రనక పగలనక పోరాడి అనేక త్యాగాలు చేశారని, వారికి కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సతురి రాజేశం, కాంతల సమిరెడ్డి, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కేసీఆర్ పాలన

- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మంథని

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన అందిస్తున్నారని, ఇందుకు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడమే ఇందుకు నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల మంథని ఆర్టీసీ డిపోలో కార్మికులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో సకల జనుల సమ్మె సందర్భంగా ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటం మరువలేనిదన్నారు.సకల జనుల సమ్మెతోనే ఢిల్లీ గద్దెలు కదిలి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమాన్ని ముందుకు నడిపించిన అన్ని వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ గుర్తింపు ఇస్తున్నారని ఆమె అన్నారు. ప్రైవేటు రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విష యమన్నారు.అనేక ఏండ్లుగా ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తీపి కబురు అందించారని, సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి తీసుకున్న నిర్ణయం మరువలేనిదన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంతో పాటు తాము కార్మికులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రానున్న రోజులలో ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తాం

- భారీ వర్షాల కారణంగా ఉత్పత్తికి అంతరాయం
- సింగరేణి ఆర్జీ 1లో 84శాతం బొగ్గు ఉత్పత్తి
- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం


ఉత్పత్తి వివరాలను వెల్లడిస్తున్న జిఎం

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో జులై మాసంలో 3,16,700 టన్నుల లక్ష్యానికి గాను 2,65,739 టన్నులతో 84శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి కి అంతరాయం కలిగిందని, రానున్న రోజులలో ఉత్పత్తి లక్ష్యాలను సాదిస్తామని జిఎం తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1591 మంది ఉద్యోగులకు మెడికల్ ఇంవాలిడేషన్ అవగా, 1380 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని, అదేవిధంగా 122 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు. 13 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగిందని, ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1515 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జియం తెలిపారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5308 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని, 4911 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 397 మంది ఇంకా రెన్యూవల్ చేయవలసి ఉందని తెలిపారు. వర్షాకాలం దష్ట్యా జీడికే 5 ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగ కుండా తగు చర్యలను చేపట్టటం జరుగుతుందన్నారు. క్వారీలో వర్షపు నీటిని తరలించుటకు హై కెపాసిటీ మోటార్లను ఏర్పాటు చేశామని జీఎం తెలిపారు. బొగ్గు రవాణా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నామని, ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించడానికి కలిసి కట్టుగా పని చేస్తున్నామని తెలిపారు. ఉపరితల, భూగర్భ గనులలో రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఓసిపి 5 పిఓ చంద్రశేఖర్, ఏజంట్ బానోతు సైదులు, ఏజిఎం సివిల్ నవీన్, ఇతర అధికారులు మదన్ మోహన్, బాల సుబ్ర హ్మణ్యం, ఆంజ నేయ ప్రసాద్, నరేస్ చక్రవర్తి, ప్రభాకర్, శ్రీనివాస్, బంగారు సారం గపాణి, వీరారెడ్డి, శ్రీ హర్ష ఉన్నారు.

భద్రతభావం కల్పించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎసిపి తులా శ్రీనివాస రావు

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

ప్రజలకు రక్షణ, భద్రత భావం కల్పించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస రావు అన్నారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామయ్య కాలనీలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మొత్తం 25మందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి, ఇళ్లను సోదాలు చేశారు. వాహన పత్రాలు సరిగా లేని 25 వాహనాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు రక్షణ, భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, నేరాల నియంత్రణ, ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎప్పుడూ, ఏ సమయంలో అయిన అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించడం కోసమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. కొత్తవారు అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామగుండం ఎస్ఐ వెంకట్, అంతర్గం ఎస్ఐ సంతోష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శ్రీపదాలు తతీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

కవయిత్రి అనుశ్రీ గౌరోజు రూపకల్పన చేసి సాహిత్య ప్రపంచానికి పరిచయం చేసిన శ్రీపదాలు లఘుకవితా ప్రక్రియ తతీయ వార్షికోత్సవ వేడుకలు అంతర్జాలం వేదికగా ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ కవి విమర్శకులు దాస్యం సేనాధిపతి, దాస్యం లక్ష్మయ్య మాట్లాడారు. శ్రీపదాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వేముల వరలక్ష్మి, ముత్తుకూరి శ్రీకాంత్, రామమోహన్ కటారి సత్యసుధ ఎలిగేటి శ్రీలతలను కూడా అభినందించారు. ప్రధాన అడ్మిన్ జేవీ రాజు, కో అడ్మిన్ స్వాతి కష్ణ సన్నిధి, జూపూడి సుధారాణి, కళ్యాణి, రామ్, కిరణ్ పోడిశెట్టి, గీతాశ్రీ, సమూహ సభ్యులు పాల్గొన్నారు.

ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలని వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్‌లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలని, కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు రామగుండం కార్పొరేషన్ అవుట్ సోర్స్ వర్కర్స్ జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో జేఏసీ నాయకులు బండారి రవి ,శశి కుమార్, ఆడెపు శ్రీనివాస్, అశోక్ ,రాజబాబు ,ఈసబ్, ఉమా మహేశ్వర్, మెట్టు శీను, ఉదయ్, సునీల్, కనకయ్య, రాయమల్లు ఉన్నారు.

ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి 118455.21 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి జులై, 2023లో 118455.21 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసినట్లు సిజిఎం సుధీర్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో తెలంగాణకు 44345.88 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్‌కు 16048.53 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 25730.01 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 13450.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 10222.29 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 8657.91 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. కర్మాగారం నుంచి పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో యూరియా ఉత్పత్తులు జరుపుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించడం జరిగిందని, మార్చి 22, 2021 నుంచి ఆర్ఎఫ్‌సిఎల్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాకట, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

సాహిత్యం సామాజిక చైతన్యానికి పునాది

దరిపెల్లి స్వరూపా... సముద్రం చూడటానికి ప్రశాంతంగా ఉన్నట్టు కనిపిస్తుంది. కాని నిరంతరం అనేక అలలతో ఆటుపోట్లు జరుగుతూనే ఉంటాయి. అదే విధంగా ప్రతి మహిళ జీవితం పైకి ప్రశాంతంగా కనిపిస్తుంది. లోపల అనేక సంఘర్షణలు, సమస్యలు, బాధ్యతల మధ్యన తన జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటుంది. అలాంటి జీవితాలు అనుభవిస్తున్న సంఘర్షణలను అక్షరీకరించడం ఆమె ప్రత్యేకం. 'అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలిస్తుంది' అన్న కాళోజీ మాటలు నిరంతరం ఆమెకు స్ఫూర్తి. 'స్త్రీవాద కవిత్వాన్ని మరింత బలపరచాలి. విరివిగా మహిళలు సాహిత్య రంగంలోకి అడుగు పెట్టాలి' అంటున్న ఆమె సాహిత్య పరిచయం నేటి మానవిలో...



మాది కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మామిడాల పల్లి గ్రామం. అమ్మ దరిపెల్లి రాజమ్మ, నాన్న గౌరయ్య. వ్యవసాయం చేస్తూ, రోజువారి కూలీగా పనిచేసేవాడు. అనేక ఆటుపోట్లు మధ్య 1980లో మా నాన్నకు సింగరేణి ఉద్యోగం రావడంతో మేమంతా మంచిర్యాలలోని సింగరేణి ప్రాంతమైన శ్రీరాంపూర్ కృష్ణ కాలనీకి వెళ్ళాం. మా బాల్యమంతా అక్కడే గడిచింది. నాకు అన్నయ్య శ్రీనివాస్, తమ్ముడు సంతోష్ కుమార్ ఉన్నారు. ఒక్కగాని ఒక ఆడపిల్లనని అల్లరు ముద్దుగా పెంచారు. మా నాన్నగారు శ్రీరాంపూర్‌లోని ఆర్. కె -6 మైన్‌లో పనిచేసేవారు.

అనేక కష్టాలు అనుభవించాము

1993లో మా అన్నయ్య శ్రీనివాస్‌కి యాక్సిడెంట్ జరిగింది. దీంతో మా జీవన విధానం పూర్తిగా మారిపోయింది. అమ్మ అన్నయ్యను చూసుకుంటూ ఆసుపత్రికి పరిమితమయ్యింది. నాన్న ఉద్యోగం చేస్తూ మమ్మల్ని చూసుకునేవాడు. దాదాపు 5 ఏండ్లు అనేక కష్టాలు అనుభవించాం. నాన్నంటే నాకు ప్రాణం. ఇక నాకున్న ఈ ప్రాణమే మా అమ్మ. త్యాగానికి మారుపేరు మా అమ్మ. నాన్న సింగరేణి ఉద్యోగం కాబట్టి ఆ పాఠశాలలోనే మేము పదో తరగతి వరకు చదువుకున్నాం. సింగరేణి మహిళా జూనియర్ కాలేజ్ కొత్తగూడెంలో ఇంటర్ పూర్తి చేశాను. వెంటనే అన్‌ట్రైన్డ్ డీఎస్సీ 2002 నోటిఫికేషన్ పడితే ఇంటర్ క్వాలిఫికేషన్‌తో ఆ ఉద్యోగానికి పరీక్షలు రాశాను. రిజల్ట్ రావడం, క్వాలిఫై అవ్వటం వెంటనే జాబ్‌లో జాయిన్ అవ్వటం చకచక జరిగిపోయాయి. ఇలా 18 ఏండ్ల వయసులోనే గవర్నమెంట్ జాబ్‌ను సాధించగలిగాను.

నిర్మోహమాటంగా చెప్పేస్తారు

పెండ్లి తర్వాత కూడా నా రచనల్లో పెద్దగా మార్పేమీ లేదు. పెండ్లికి ముందు నా ప్రతి విజయంలో నా తల్లిదండ్రులు, అన్నదమ్ముల సహకారం చాలా ఉంది. నా భర్త సుంచు లక్ష్మణ్. పెండ్లి తర్వాత ఆయన సహకారం చాలా ఉంది. ఒక మహిళ రచనలు చేయాలంటే కుటుంబ సహకారం చాలా అవసరం. ఆ సహకారం నాకు పూర్తిగా ఉంది. నేను రాసింది ముందు ఆయనకే వినిపిస్తాను. బాగోకపోతే నిర్మోహమాటంగా చెప్పేస్తారు. దాంతో నా కవిత్వానికి మరింత పదునుపెడతాను. నా కొడుకు కార్తికేయ, పాప సహస్ర. రచనలు చేసే సమయంలో నాకు కావలసిన ప్రశాంతతను నా కుటుంబం నాకు అందిస్తుంది. ఒక్కో సందర్భంలో కుటుంబాన్ని, ఉద్యోగ బాధ్యతల్ని, నా ప్రవృత్తి అయిన సాహిత్యాన్ని సమాంతరం చేయడానికి కొంత ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయినప్పటికీ మూడింటిని సమన్వయం చేసుకొని ముందుకు సాగుతున్నాను.

ఆత్మవిశ్వాసాన్ని నింపింది

మొదటిసారి ఇంటర్‌లో ఉన్నప్పుడు కవిత్వం రాశాను. పాఠశాలలో చదువుతున్నప్పుడు కూడా చిన్నచిన్న అంశాల మీద కవిత్వం, వ్యాసాలు రాసేదాన్ని. కానీ దాని పరిధి స్కూల్ వరకే. 1999-2000లో కార్గిల్ యుద్ధం జరిగింది. ఆ సమయంలో నేను ఇంటర్ చదువుతున్నాను. కాలేజీలో ఆగస్టు 15 సందర్భంగా వక్తృత్వ, కవిత్వ పోటీలు పెట్టారు. అప్పుడు కార్గిల్ యుద్ధంజ మీద కవిత్వం రాయమన్నారు. నాతో పాటు నా ఫ్రెండ్స్ చాలా మంది కవితలు రాసుకొచ్చారు. అయితే మొదటి బహుమతి నాకే వచ్చింది. నా ఆనందానికి అవధులు లేవు. 'అనాటమీ డిక్షనరీ' బహుమతిగా ఇచ్చారు. ఇప్పటికీ ఆ బహుమతి నాతోనే ఉంది. ఇది నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ కవిత మా కాలేజీ సిల్వర్ జూబ్లీ బుక్‌లో ప్రింటయి శాశ్వతంగా నిలిచిపోయింది. ఇక ఇక్కడి నుండి వెనుతిరిగి చూడలేదు.

పాఠశాలలోనే బీజాలు పడ్డాయి

నిజానికి కవిత్వం మనిషిలో జరిగే అనేక సంఘర్షణల నుంచి పుడుతుంది. నేను మొదటగా కవిత్వం రాయటానికి స్ఫూర్తి రామకృష్ణ మాస్టర్. సింగరేణి హై స్కూల్ శ్రీరాంపూర్‌లో చదువుకుంటున్నప్పుడు ఆరో తరగతి నుంచి మాకు రామకృష్ణ తెలుగు బోధించేవారు. ఆయన పదాలను పలికే విధానం, పద్యాలను పాడే శైలి నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా తెలుగు భాష పట్ల మక్కువ ఎక్కువ కలిగేలా చేసింది మా మాస్టారే. ప్రతి చిన్న సందర్భం కూడా కవిత రూపంలో అల్లి మా ముందు వెంటనే చెప్పేసేవారు. వకృత్వపు పోటీలు, వ్యాసరచన పోటీలలో కూడా నన్ను బాగా ప్రోత్సహించేవారు. అలగే అరుణ మేడం, ఇందిరా మేడం ప్రభావం కూడా నాపైన ఎంతో ఉంది.

మనసు స్పందించినపుడల్లా

గుర్రం జాషువా కవిత్వాన్ని నేను బాగా ఇష్టపడతాను. ఏ విషయాన్నీ అయినా నిర్మోహమాటంగా చెప్పే గుణం చలం రచనల నుంచి నేర్చుకున్నాను. గోగు శ్యామల, జూపాక సుభద్ర రచనలను బాగా చదువుతాను. వర్ధమాన కవులు రాసే అంశాలను కూడా చదువుతాను. మనసు స్పందించినప్పుడల్లా కాగితంపై నా కలం కదులుతూనే ఉంటుంది. అమృతాలు దాదాపు 130 పైగా ఉన్నాయి. నా మొదటి ప్రచురణ 'గోగు పూలు'. ఇది 2018లో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో వేశాను. రెండవది చైతన్య బావుటా, ఇది 2022లో తెలంగాణ సారస్వత పరిషత్, సినారె ట్రస్ట్ వాళ్ళు ముద్రించారు. మూడవది తక్కెడ, ఇది 2023లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారు ముద్రించటానికి పరిశీలనలో ఉంది. అలాగే వివిధ వార్తాపత్రికలకు వివిధ అంశాల మీద, జాతిని జాగృతం చేసిన మహనీయుల ఆశయాల గూర్చి సందర్భానుసారంగా వ్యాసాలను రాస్తుంటాను.

సమాజ మార్పుకు...

సమాజంలో కనబడని అనేక రుగ్మతలను సునిషంగా పరిశీలించి నిర్భయంగా చెప్పేవాడే కవి. సాహిత్యం సామాజిక చైతన్యానికి పునాది. అంతిమంగా సమసమాజ స్థాపనకు మేలు కోరే సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలి. మానసిక పరివర్తన, సామాజిక సంక్షోభాల నివారణ, సామాజిక రుగ్మతలపై సమయభేరి మోగించే అవకాశం ఒక్క సాహిత్యానికి మాత్రమే ఉంది. కవి, రచయిత తనకంటూ స్పష్టమైన భావజాలాన్నీ కలిగి ఉంటే నిర్దిష్టమైన రచనా ప్రక్రియను సృష్టించగలుగుతారు. లేకుంటే చుక్కాని లేని నావలా, సమాజ మార్పుకు దోహదపడని విద్యలా నిరుపయోగమే అవుతుంది ఆ రచన.





నన్ను బాగా కదిలించాయి

ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా 20 ఏండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నా. ప్రస్తుతం మంచిర్యాల జిల్లా, భీమారం మండలం, మద్దికల్ పాఠశాలలో పనిచేస్తున్నా. ఎన్నో మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వర్తించాను. సమాజం పట్ల అవగాహన పెంచుకోవడానికి ఇది ఎంతో దోహద పడింది. మారుమూల ప్రాంతాల ప్రజల జీవన విధానం నన్ను బాగా కదిలించింది. అందుకే నా రచనల్లో ఎక్కువ భాగం కార్మికులకు, కర్షకులకే చోటు. తోటి ఉపాధ్యాయులు కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహిస్తారు.



విలువలతో కూడిన విద్యతో...

సాహిత్యంతో పాటు విద్యారంగంలో కూడా మార్పు చాలా అవసరం. దీనికి ఉపాధ్యాయులు, రచయితలు బాధ్యత తీసుకోవాలి. అప్పుడే సమాజంలో మార్పు సాధ్యం. ఎందుకంటే ప్రశ్నించే తత్వాన్ని ముందుగా పాఠశాలలోనే విద్యార్థులు నేర్చుకుంటారు. విలువలతో కూడిన విద్యాబోధనతోనే నిచ్చెన మెట్ల సమాజం సమాంతరమయ్యే దిశగా అడుగులు వేస్తుంది. దీనికి వెన్నుదన్నుగా కవిత్వం ఉపయోగపడుతుంది. ఉత్తమ సాహిత్యం మెరుగైన సమాజాన్ని ఆవిష్కరింపజేస్తుంది.

బాధ్యతను పెంచాయి

బహుజన రైటర్స్ వెస్ట్రన్ ఇండియా కాన్ఫరెన్స్ నుంచి నేషనల్ అవార్డ్ సావిత్రిబాయి పూలే 2019 ముంబై, మండల, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు, ప్రపంచ తెలుగు మహాసభలనుంచి ఉత్తమ కవయిత్రి, తెలంగాణ ఉద్యమ పురస్కారం, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ పురస్కారం, అభిరామన్ సొసైటీ ఉత్తమ రచయిత అవార్డు, ఎఫ్.ఎల్.ఎన్.టి.ఎల్.ఎం అవార్డు, మిట్టపల్లి నర్సయ్య మెమోరియల్, సావిత్రిబాయి పూలే అవార్డ్, బాల సృజన వేదిక అవార్డు, తెలంగాణ జాగృతి అవార్డు, లేడీ లెజెండ్ అవార్డు, తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాదు వారి ఉత్తమ రచయిత అవార్డులు అందుకున్నాను. ఇవన్నీ నాపై ఉన్న బాధ్యతను మరింత పెంచాయి.






అంతరాల దొంతరలు

సబ్బండ వర్గాలన్నీ సంతృప్తికరమైన జీవన విధానాన్ని కలిగి ఉండాలన్నది నా కాంక్ష. విద్య, వైద్యం, అధికారం, సమాంతర న్యాయం పొందాలి. అంతరాల దొంతరలను తొలగించి తరతరాల చీకటిని తరిమికొట్టాలి. అందుకే నా రచనలన్నీ సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా సులభంగా ఉంటాయి. చాలావరకు ఆర్ద్రతతో కూడిన భావజాలమే కనిపిస్తుంది. భవిష్యత్తు ఎప్పుడు మన చేతుల్లో ఉండదు. అది కాలం చేతిలో బందీ అయి ఉంటుంది. కానీ వర్తమానంలో మనం చేసే క్రియలను బట్టి భవిష్యత్తు ఉంటుందని మాత్రం చెప్పగలను. మనసు స్పందించినంత వరకు రచనలు చేస్తూ పోవటమే నా ముందున్న లక్ష్యం.

- సలీమ

సెప్టెంబర్ 15న టెట్



(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 16 వరకు ఉందని స్పష్టం చేశారు. టెట్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15న టెట్ రాతపరీక్షను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తామని వివరించారు. అదేరోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలుంటాయని తెలిపారు. అదేనెల తొమ్మిది నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. 27న ఫలితాలను విడుదల చేస్తామని పేర్కొన్నారు. 150 మార్కులకు రాతపరీక్ష ఉంటుందనీ, జనరల్ అభ్యర్థులు 60 శాతం (90 మార్కులు), బీసీలు 50 శాతం (75 మార్కులు), ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు 40 శాతం (60 మార్కులు) సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ)లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందని స్పష్టం చేశారు. అయితే టెట్ దరఖాస్తు ఫీజును విద్యాశాఖ రెట్టింపు చేసింది. రూ.200 ఉన్న ఫీజును రూ.400కు పెంచింది. బుధవారం నుంచి ఈనెల 16 వరకు ఫీజు చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో మరోసారి టెట్‌ను నిర్వహించాలని విద్యాశాఖ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే టెట్ నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. ఇతర వివరాలకు https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రంలో నాలుగోసారి టెట్

రాష్ట్రంలో మూడుసార్లు టెట్ రాతపరీక్షలను విద్యాశాఖ నిర్వహించింది. ఇప్పుడు ప్రకటించిన దాంతో నాలుగోసారి నిర్వహించేందుకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. చివరిసారిగా గతేడాది జూన్ 12న టెట్‌ను నిర్వహించారు. పేపర్-1కు 3,51,476 మంది దరఖాస్తు చేయగా 3,18,444 మంది పరీక్ష రాశారు. వారిలో 1,04,078 (32.68 శాతం) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పేపర్-2కు 2,77,893 మంది దరఖాస్తు చేస్తే, 2,50,897 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1,24,535 (49.64 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే బీఎడ్, డీఎడ్ ఉత్తీర్ణతతోపాటు తప్పనిసరిగా టెట్ పాస్ కావాలన్న నిబంధన ఉన్నది. ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ)లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీని కల్పిస్తున్నారు. అంటే టీఆర్టీ రాతపరీక్షకు 80 శాతం మార్కులు, టెట్‌లో సాధించిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఇచ్చి రెండింటిలో మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అందుకే టెట్‌కు ప్రాధాన్యత నెలకొంది. 2011 నుంచి టెట్ అర్హత సంపాదిస్తే జీవితకాలం ఉంటుందని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నిర్ణయించింది. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను గతంలోనే విడుదల చేసింది. ఇంకోవైపు ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులూ అర్హులేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

టెట్ నోటిఫికేషన్ వివరాలు

వివరాలు	తేది
నోటిఫికేషన్ విడుదల	ఆగస్టు 1న
ఫీజు చెల్లింపు	ఆగస్టు 2 నుంచి 16 వరకు
ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ	ఆగస్టు 2 నుంచి 16 వరకు
హాల్‌టికెట్ల డౌన్‌లోడ్	సెప్టెంబర్ 9 నుంచి
రాతపరీక్ష	సెప్టెంబర్ 15న
పేపర్-1	ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12
పేపర్-2	మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5
ఫలితాలు	సెప్టెంబర్ 27న

జడలు విప్పిన మతోన్మాదం

(మొదటిపేజీ తరువాయి)

గురుసేవక్ ఆ తర్వాత ప్రాణాలు విడిచారు. అల్లర్లలో భదాస్ గ్రామానికి చెందిన శక్తి కూడా చనిపోయాడు. హింసాకాండలో ప్రాణాలు కోల్పోయిన మరో వ్యక్తిని గుర్తించాల్సి ఉంది.

నూహ్ అల్లర్లలో పది మంది పోలీసులు సహా మొత్తం 23 మంది గాయపడ్డారు. జిల్లాలో జరిగిన అల్లర్లకు సంబంధించి పోలీసులు 11 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 27 మందిని అరెస్ట్ చేశారు. జిల్లాలో జరిగిన హింసాకాండలో కనీసం 120 వాహనాలు ధ్వంసమయ్యాయి. వీటిలో పోలీసులకు చెందిన ఎనిమిది వాహనాలు సహా యాభై వాహనాలు అగ్నికి పూర్తిగా ఆహుతయ్యాయి. ముస్లింలు అధికంగా నివసించే నూహ్‌లో హింస చెలరేగిందన్న వార్తలు ఇతర ప్రాంతాలకు వ్యాపించడంతో సోహ్నాలో అల్లరి మూకలు రెచ్చిపోయి నాలుగు వాహనాలకు, ఓ దుకాణానికి నిప్పు పెట్టారు. నూహ్, సోహ్నాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పోలీసులు, పారామిలటరీ దళాలను పెద్ద ఎత్తున మోహరించారు. నూహ్‌లో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నదని అధికారులు తెలిపారు. ఇప్పటికే 13 కంపెనీల కేంద్ర బలగాలను అక్కడికి పంపారు. మరో ఆరు కంపెనీలను పంపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నూహ్‌లో హింసాకాండ, గురుగ్రామ్‌లో మసీదు దగ్ధం నేపథ్యంలో ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నూహ్, ఫరీదాబాద్‌లలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ముందు జాగ్రత్త చర్యగా విద్యా సంస్థలను మూసివేశారు.

హింసకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. నూహ్‌లోని ఖెడ్లా మోడ్ ప్రాంతంలో జరుగుతున్న ప్రదర్శనను కొందరు అడ్డుకోవడంతో అల్లర్లు చెలరేగాయని పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. ముస్లింలపై రాళ్లు రువ్వారని, వారికి చెందిన పలు వాహనాలను తగలబెట్టారని వివరించారు. కాగా బజరంగ్‌దళ్‌కు చెందిన ఓ కార్యకర్త సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన వీడియోను పోస్ట్ చేయడంతో ఉద్రిక్తత చెలరేగిందని నూహ్‌కు చెందిన పలువురు చెప్పారు. అర్థరాత్రి సమయంలో దుండగులు తుపాకులు, లాఠీలు, కర్రలు పట్టుకొని మసీదు వద్దకు వచ్చి బీభత్సం సృష్టించారని మసీదు కమిటీ సభ్యుడు మహమ్మద్ అస్లాం చెప్పారు. 'బహిరంగ ప్రదేశాలలో నమాజ్ చేయడంపై గతంలో కొందరు హిందుత్వ వాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గురుగ్రామ్‌లోని ఈ మసీదులో మాత్రమే మేము ఎలాంటి ఆటంకాలు, బెదిరింపులు లేకుండా ప్రార్థనలు చేసుకుంటున్నాం. ఇప్పుడు ఇది కూడా కాలి బూడిదైంది' అని గురుగ్రామ్ ఏక్తా మంచ్ ప్రతినిధి అల్తాఫ్ అహ్మద్ అవేదన వ్యక్తం చేశారు.

ముంబయిలోని ఓ రైలులో రైల్వే రక్షణ దళానికి చెందిన కానిస్టేబుల్ ఒకరు ముగ్గురు ముస్లింలపై కాల్పులు జరిపి హతమార్చిన సంఘటన హర్యానాలో చెలరేగిన హింసాకాండకు ప్రేరణ కలిగించి ఉండవచ్చునని కొందరు అభిప్రాయపడుతున్నారు. ముగ్గురిపై కాల్పులు జరపడానికి ముందు అతను తన సీనియర్ అయిన గిరిజన అధికారిని కూడా తన తూటాలకు బలి చేశాడు. అరెస్ట్ చేసిన అనంతరం ఆ కానిస్టేబుల్ ముస్లింలకు వ్యతిరేకంగా మతపరమైన నినాదాలు చేశాడని తెలుస్తోంది.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సీపీఐ(ఎం) హర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఉందని పేర్కొంది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 1958కి ముందులాగా మొత్తం ఆర్టీసీని ప్రభుత్వ శాఖలాగా చేస్తారా లేదా ఆర్టీసీ ఉద్యోగులను మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారా?అనే అంశంపై స్పష్టత లేదని తెలిపారు. 2017, 2021లో జరగాల్సిన వేతన ఒప్పందాలు 2013 వేతన ఒప్పందంలోని 50 శాతం బకాయి, 160 నెలల డీఏ, బకాయిల చెల్లింపులు వంటి అంశాల ప్రస్తావన ప్రభుత్వ ప్రకటనలో లేదని పేర్కొన్నారు. విలీన ప్రకటన ఒక రాజకీయ ప్రకటనగా మిగిలిపోకుండా ఉండాలంటే కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించాలని కోరారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. అందులో ఇటువంటి అంశాలన్నింటినీ చేర్చి ఉద్యోగులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

గత పది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రం అతలాకుతలమైందనీ, జనజీవనం అస్తవ్యస్తమైందని తమ్మినేని తెలిపారు. అనేక జిల్లాల్లో పంటలకు తీవ్రనష్టం జరగడంతోపాటు, ప్రజలు నివసించే వేలాది ఇండ్లు నేలమట్టమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు బురదతో కూరుకుపోయాయని పేర్కొన్నారు. తిండి గింజలు, వంట సామాగ్రి సైతం వరదలో కొట్టుకుపోయాయని వివరించారు. రోడ్లు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు. అనేక గ్రామాలు నీటిలో మునిగిపోయాయని పేర్కొన్నారు. ఎక్కడా అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయకుండానే వరద నష్టాన్ని అంచనా వేశారని విమర్శించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో క్యాబినెట్ కేటాయించిన రూ.500 కోట్లు ఏమాత్రం సరిపోవని తెలిపారు. మరో నాలుగు రెట్లు ఈ సహాయాన్ని పెంచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. అంటువ్యాధులూ ప్రబలే అవకాశమున్నందున ఎక్కడికక్కడ వైద్య బృందాలను ఏర్పాటుచేసి, ప్రజలకు తక్షణ వైద్యాన్ని, మందులను అందించాలని డిమాండ్ చేశారు. వరదలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా స్పందించి విపత్తు సహాయ నిధి నుంచి రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని కోరారు. వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సూచించారు.

తెలంగాణతో కేసీఆర్ పేగు బంధం తెగిపోయింది

(మొదటిపేజీ తరువాయి)

కప్పుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజాధనంతో ప్రత్యేక విమానంలో రాజకీయాలు చేయడానికి సిగ్గుండాలని విమర్శించారు. కేసీఆర్‌ను గన్ పార్క్ వద్ద ఉరేసి, రాళ్లతో కొట్టాలన్నారు. కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ మంగళవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీలు ఎ. రేవంత్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. ఎర్రటి ఎండలో దాదాపు 40 నిమిషాల పాటు నిరసన తెలిపారు. కేసీఆర్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ... కెసిఆర్ ప్రజల ప్రాణాలు గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. తాజాగా కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని చెబుతున్న కేసీఆర్, కేవలం రోడ్లకు రూ. 500 కోట్లు విడుదల చేశారని విమర్శించారు. మరి చనిపోయిన కుటుంబాలకు, నీట మునిగిన పంటకు రూపాయి ఇవ్వవా? రైతుల ప్రాణాలంటే లెక్క లేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 40 మంది చనిపోయారని, 20 లక్షల ఎకరాలు పంట నష్టం జరిగిందని అన్నారు. అలాగే లక్షలాది ఎకరాల్లో ఇసుక మేట నిండిందన్నారు. అందువల్ల చనిపోయిన కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ఎకరానికి రూ. 25 వేలు, ఇసుక మేట పేరిన ఎకరానికి రూ. 20 వేల పరిహారం ఇవ్వాలన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే.. ప్రధాని, హోం శాఖకు వరద నష్టంపై నివేదికలు సమర్పించాలన్నారు. తెలంగాణను కూడా మరో గుజరాత్‌లా భావించి ప్రత్యేక సాయం కోరాలని సూచించారు. 2016, 2020 లో రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయని, కానీ కేసీఆర్ మాత్రం కేంద్రానికి వరద నష్ట నివేదికలు పంపి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌కు గాడిదల్లా వస్తున్నారని రేవంత్ విమర్శించారు.

కేసీఆర్‌కు మానవత్వం లేదు: కోమటి రెడ్డి

కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణ కాదు, బతుకులేని తెలంగాణ గా మారిందని ఎంపీ కోమటి రెడ్డి విమర్శించారు. కేసీఆర్ తెచ్చిన రైతుబంధు, మైనార్టీ బంధు, బీసీ బంధులుజజజ బీఆర్ఎస్ బందయ్యేందుకే అన్నారు. ఇలాంటి బంధులను రైతులు, తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోవద్దని కోరారు. దేశ రాజకీయాలపై నిజంగా అంత ప్రేమే ఉంటే... ఎందుకు కర్నాటక ఎన్నికల్లో పోటీ చేయలేదని ప్రశ్నించారు. రైతులను ఆదుకోకపోతే త్వరలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

---

466 అమ్మఒడి.. 108 వాహనాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా ప్రతి రోజు నాలుగు వేల మందికి, 108 వాహనాల ద్వారా రెండు వేల మందికి సేవలందుతున్నాయని తెలిపారు. గతంలో అంబులెన్సుల రాక సగటు సమయం 30 నిమిషాలు కాగా ప్రస్తుతం 15 నిమిషాలకు తగ్గించగలిగినట్టు తెలిపారు. అంబులెన్స్‌లను డైనమిక్ పొజిషన్‌లోకి (ప్రమాదాలు ఎక్కడ? ఏ సమయంలో) ఎక్కువగా జరుగుతున్నాయో ఆయా సమయాల్లో అక్కడ ఉంచేలా) మార్చనున్నట్టు తెలిపారు.

మూతపడుతున్న ప్రయివేటు నర్సింగ్ హోంలు

ప్రభుత్వాస్పత్రుల బలోపేతంతో రాష్ట్రంలో ప్రయివేటు నర్సింగ్ హోంలు మూతపడుతున్నాయని హరీశ్ రావు తెలిపారు. ఇటీవల తనను కలిసిన వరంగల్ ప్రయివేటు వైద్యురాలు తమ నర్సింగ్ హోంలు నడవడం లేదని చెప్పడం, దుబ్బాకలో మూడు ప్రయివేటు నర్సింగ్ హోంలు మూతపడిన విషయాలను గుర్తుచేశారు. ఆశావర్కర్లు గర్భిణులను ప్రభుత్వాస్పత్రులకు తరలిస్తూ, వారికి మంచి అవగాహన కల్పిస్తున్నారని ప్రశంసించారు. అందుకే ప్రయివేటుకు వెళ్లే వారి సంఖ్య తగ్గిందని వివరించారు. తెలంగాణ ఏర్పడక ముందు ప్రసవాలు ప్రభుత్వాస్పత్రుల్లో 30 శాతముంటే, ప్రయివేటులో 70 శాతం ఉండేవనీ, ఆ సంఖ్య తిరగబడిందని తెలిపారు. దీంతో పాటు గర్భస్థ దశలోనే కాబోయే తల్లులకు, లోపలి బిడ్డకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, జన్మించాక కేసీఆర్ కిట్, అంగన్ వాడీ, గురుకులాలు, విదేశాల్లో విద్యకు ఓవర్సీస్ స్కాలర్ షిప్, పెండ్లికి కళ్యాణలక్ష్మి తదితర పథకాలతో ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని గుర్తుచేశారు.

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కొట్లాటలు, స్కాంలు

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉంటే కొట్లాటలు లేదా స్కాంలున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ రాష్ట్రాల్లో అవినీతి తప్ప... అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. తెలంగాణలో మాత్రం స్కీంలే...స్కీంలున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓట్ల కోసం ఇచ్చిన స్కీంలు కాదనీ, ప్రజలకు తండ్రిలా ఆలోచించి సీఎం కేసీఆర్ ఇచ్చినవని తెలిపారు. నియోజకవర్గానికి వంద పడకల ఆస్పత్రి హామీ అమలవుతున్నదన్నారు.

ఆశావర్కర్లకు ఫోన్లు, బిల్లులు

ఆశావర్కర్లు వాడుతున్న ఫోన్ల బిల్లులను ఈ నెల నుంచి ప్రభుత్వమే భరిస్తుందని హరీశ్ రావు తెలిపారు. హైదరాబాద్‌లో నూతనంగా నియమితులైన ఆశావర్కర్లకు స్మార్ట్ ఫోన్లను ఇవ్వనున్నట్టు ప్రకటించారు. 108 ఉద్యోగులకు 4 శ్లాబులుగా వేతనాలు పెంచనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహమూద్ అలీ, స్థానిక శాసనసభ్యులు దానం నాగేందర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల కృతజ్ఞతలు

వాహనాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం కేసీఆర్‌కు ఆర్టీసీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సీఎం కేసీఆర్ జిందాబాద్ అంటూ హర్షధ్వానాలు చేశారు.

ఎస్ఎఫ్ఐ రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం..

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. ఉన్నత విద్యాసంస్థలను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర విద్యార్థులకు ఫెలోషిప్‌లను విడుదల చేయాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాలో భాగంగా సిలబస్‌లో మార్పులు చేసి చరిత్రను వక్రీకరిస్తున్నదని విమర్శించారు. ఎన్ఈపీకి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలనీ, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లెనిన్, కార్తీక్, కెవై ప్రణయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రవినాయక్, రమ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

విద్యార్థులపై పోలీసుల దాడి, అక్రమ అరెస్టులను ఖండిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం శ్రేణులను కోరింది.

టీపీటీఎల్ఎఫ్ ఖండన

ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్‌కుమార్ ఖండించారు. విద్యార్థులకు గొడ్డలిపెట్టుగా ఉన్న ఎన్ఈపీని రద్దు చేయాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.


తమ్మినేని నుంచి సన్మానం అందుకుంటున్న దేవరాజు మహారాజు


, బోడపట్ల రవీందర్,


ఉషాకిరణ్,


జ్యోతి,


తెలకపల్లి రవి,


ఎం. కోటేశ్వరరావు


మాట్లాడుతున్న బుక్‌హౌస్ ఎడిటర్ ఆనందాచారి, తమ్మినేని సత్కరిస్తున్న దేవరాజు మహారాజు

మతోన్మాద, ఆధిపత్యభావాలపై యుద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)
ప్రతిదీ సరుకుగా మారుతూ...చివరకు అనుబంధాలు, బంధాలు, కుటుంబం వ్యవస్థ, స్నేహాలు సమస్తం 'సరుకీకరణ'గా రూపాంతం చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మతోన్మాద, అధిపత్య భావాల వంటి తిరోగమన భావజాలం అన్ని రంగాల్లోకి వ్యాప్తి చెందుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ వ్యవస్థలోని లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపాలనీ కోరారు. ఆ వ్యవస్థ తన బలహీనతల వల్ల చరమాంకంలోకి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నదనీ, ఆ వ్యవస్థపై తిరుగుబాట్లు, పోరాటాలు పెరుగుతున్నాయని చెప్పారు. అందుకు తగినట్టుగా మన కృషి కూడా పెరగాలని సూచించారు. మతోన్మాద, అధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన కర్తవ్యం నవతెలంగాణపై ఉందని నొక్కి చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎంహెచ్ భవన్‌లో 'నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలు, సినిమాలు, కథలు, కళల్లోకి కూడా మతోన్మాద భావజలం ప్రమాదకరంగా తొంగి చూస్తున్నదని తెలిపారు. అటువంటి అంశాలను శోధించి బయటకు తీసి ఎండగట్టాలని కోరారు.

రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పడిపోతున్నదని తమ్మినేని ఈ సందర్భంగా చెప్పారు. ఆ పార్టీ నేతలు ఎవరి దారి వాళ్లు చూసుకుంటున్నారని వివరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందని అభిప్రాయ పడ్డారు. బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరా డుతున్నదని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఉన్నా... అంత వాంఛనీయంగా లేద న్నారు. బీజేపీకి మద్దతు ఇస్తున్న పార్టీలేవీ ఆ పార్టీ లోటు పాట్లను ప్రశ్నిం చడం లేద న్నారు. కమలం పార్టీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీలు కూడా మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడ్డా యనుకుంటే పొరపాటేనన్నారు. తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా మాత్రమే అవి వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో బీజేపీ తిరోగమన చర్యల్ని, దుర్మార్గాలను అడ్డుకునేందుకు వచ్చే ఎన్నికల్లో ఆపార్టీని ఓడించాలని కోరారు.


మాట్లాడుతున్న నవ తెలంగాణ ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్

మానవవాదాన్ని సృష్టించాలి దేవరాజు మహారాజు

మతోన్మాదం, ఆధిపత్యం భావజాలాన్ని వ్యతిరేకిస్తూ... మానవవాదాన్ని సృష్టించా లని జీవశాస్త్రవేత్త డాక్టర్ దేవరాజు మహారాజు ఆకాంక్షించారు. అందుకే నవతెలంగాణలో మానవవాదం, మానవత్వాన్ని పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తున్నదని ఈ సందర్భంగా చెప్పారు. ఆ వాదాన్ని పక్కన పెట్టిన మిగతా వాదాలపై చర్చించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ టెంపర్‌కు సంబంధించిన అంశాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటర్నెట్, ఫోరోగ్రామ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఈ సమాజాన్ని మూడువేల ఏండ్ల వెనక్కితీసుకపోతామంటే ఊరుకునే సమస్యేలేదన్నారు. తిరోగమన శక్తులపై యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న దేవరాజు మహారాజు


పత్రికా,మీడియా వ్యాపారమయమైంది : పి ప్రభాకర్

కొందరు మీడియాను అడ్డంపెట్టుకుని ఆస్తులు, పదవులు అనుభవిస్తున్నారనీ, వ్యాపారంగా మార్చేశారని సభకు అధ్యక్షతన వహించిన నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్ చెప్పారు. తమకు ఇష్టమైన పార్టీలను అధికారంలోకి తెచ్చుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు, మధ్యతరగతి వర్గాల సమస్యలపై 'నవతెలంగాణ'లో నిష్పక్షపాతంగా వార్తలు రాస్తున్నామని తెలిపారు. ఎన్నో నిర్బంధాలతోపాటు కరోనాను సైతం ఎదుర్కొని పత్రిక నిలబడిందని గుర్తు చేశారు. నవతెలంగాణ కోసం స్వచ్ఛం ధంగా ఎంతో మంది కాల మిస్టులు, రచయితలు, కవులు రాస్తున్నారనీ వారితోపాటు సిద్ధాంతాలు, రాజకీయ నిబద్ధతతో పని చేస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు.


మాట్లాడుతున్న ప్రభాకర్

నిజాలను నిర్భయంగా చెప్పాలి : తెలకపల్లి రవి

మతోన్మాద భావజాలంపై నిజాలను నిర్భయంగా రాయాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ప్రజాశక్తి మాజీ సంపాదకులు తెలకపల్లి రవి సూచించారు. దానిపై విస్తృతమైన ఉద్యమాలు సాగించాలన్నారు. ఆశయాలకనుగుణంగా పని చేయాలని సూచించారు. ఎన్నో బాలారిష్టాలను అధిగమించి పత్రిక ముందుకు సాగుతున్నదని తెలిపారు. అధిపత్యాన్ని ప్రశ్నించడంతోపాటు ప్రజల గొంతుకగా ఉండాలన్నారు. అందుకు నిబద్ధతతోపాటు నిపుణత కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


మాట్లాడుతున్న తెలకపల్లి రవి

నవతెలంగాణ మొఫిషిల్ రాష్ట్ర ఇన్‌చార్జి గుత్తా వేణుమాధవరావు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం నవతెలంగాణ కాలమిస్టులు ఎం కోటేశ్వరరావు, ఉషాకిరణ్, బోడపట్ల రవీందర్, సుధామ, పి జ్యోతి, కూర చిదంబరం, పొన్నం రవిచంద్ర తదితరులకు శాలువా కప్పి, మోమెంటో ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ కె ఆనందాచారి, ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్, 10టీవీ మాజీ ఎండీ కె వేణుగోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నవ తెలంగాణ సిబ్బంది..

నవచిత్రం

అక్టోబర్ 20 నుంచే టైగర్ వేట షురూ

రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తున్న మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రాన్ని దసరాకు అక్టోబర్ 20న విడుదల చేయడానికి ప్లాన్ చేశారు. అయితే సినిమా ఆలస్యమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ఈ సినిమా విడుదలలో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేస్తూ మేకర్స్ ఓ అనౌన్స్ మెంట్ విడుదల చేశారు.

'టైగర్‌నాగేశ్వరరావు అక్టోబర్ 20న విడుదల కావడం లేదని నిరాధారమైన ఊహాగానాలు వచ్చాయి. కొన్ని శక్తులు ఈ రూమర్స్‌ని వ్యాప్తి చేస్తున్నాయి. ఎందుకంటే మా చిత్రం ప్రేక్షకుల నుంచి గొప్ప ఆసక్తిని సంపాదించింది. థియేట్రికల్ ఎకోసిస్టమ్‌లోని వివిధ స్టేక్ హెూల్డర్స్ నుంచి మొదటి ప్రాధాన్యత పొందింది. ఎలాంటి వదంతులను నమ్మవద్దు. మీకు అత్యుత్తమ సినిమా అనుభూతిని అందించడానికి మేము కృషి చేస్తున్నాం. అక్టోబరు 20 నుంచి బాక్సాఫీస్ వద్ద టైగర్ వేట ప్రారంభమవుతుంది' అని మేకర్స్ తెలియజేశారు.


రవితేజ

కొన్ని నెలల క్రితం రాజమండ్రిలోని ఐకానిక్ హేవ్‌లాక్ బ్రిడ్జ్ (గోదావరి)పై ఫస్ట్-లుక్ పోస్టర్, కాన్సెప్ట్ వీడియోను లాంచ్ చేయడం ద్వారా మేకర్స్ సినిమా ప్రమోషన్‌లను యూనిక్ స్టయిల్‌లో ప్రారంభించారు. త్వరలోనే ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. దర్శకుడు వంశీ ఒక విన్నింగ్ స్క్రిప్ట్‌ని ఎంచుకుని, దానిని ఆకట్టుకునే రీతిలో ప్రజంట్ చేస్తున్నారు అని చిత్ర బృందం తెలిపింది.

ఈ సినిమాలో రవితేజకు జోడిగా నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: వంశీ, నిర్మాత: అభిషేక్ అగర్వాల్, సమర్పణ: తేజ్ నారాయణ్ అగర్వాల్, సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, డైలాగ్స్: శ్రీకాంత్ విస్సా, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఆర్ మదీ, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా.

ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే దయా


రమ్యా నంబిసన్

జేడీ చక్రవర్తి, ఈషా రెబ్బా, నంబిసన్ రమ్య, కమల్ కామరాజ్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'దయా'. ఈ సినిమా ఈనెల 4న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మించిన ఈ వెబ్ సిరీస్‌ను పవన్ సాధినేని తెరకెక్కించారు.

సినిమా విడుదల నేపథ్యంలో హీరోయిన్ రమ్య నంబిసన్ మీడియాతో మాట్లాడుతూ, 'నేను ఎక్కువగా తమిళ, మలయాళ చిత్రాలు చేశాను. 'దయా'తో తెలుగులోకి వస్తున్నాను. ఇందులో నేను కవిత అనే జర్నలిస్ట్ పాత్రను పోషించా. పవన్ నాకు ఈ కథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. ఈ ప్రాజెక్ట్‌లో ప్రతీ క్యారెక్టర్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది. చివరి వరకు బిగపట్టుకుని చూసేలా ఉంటుంది. జేడీ చక్రవర్తి పక్కన ఉంటేనే ఎనర్జీ వచ్చేస్తుంది. ఆయనతో నాకు ఎక్కువ సీన్లు ఉండవు. మళ్లీ తనతో కలిసి నటించాలని ఉంది. బెంగాలీలో వచ్చిన 'థక్దీర్'కు రీమేక్ అయినా కూడా ఇది చాలా కొత్తగా ఉంటుంది. అందులోని సారాన్ని మాత్రమే తీసుకుని పవన్ ఈ స్క్రిప్టును కొత్తగా మలిచారు. ఇషా రెబ్బా, విష్ణుప్రియ, నాకు ఇలా అందరికీ మంచి ప్రాధాన్యం ఉన్న పాత్రలు లభించాయి. పవన్ మహిళలకు మంచి పాత్రలను ఇచ్చారు. ఏ ఒక్క పాత్ర చుట్టూ తిరిగే కథ కాదు. నా కెరీర్‌లో నేను ఇంత వరకు ఇలాంటి ఇంటెన్స్, సీరియస్ పాత్రను చేయలేదు. భరద్వాజ్ ఇచ్చిన ఆర్ఆర్ అద్భుతంగా ఉంటుంది. పాటలు బాగుంటాయి. విజువల్స్, ఆర్ఆర్ ఈ వెబ్ సిరీస్‌కు బ్యాక్ బోన్‌లా నిలుస్తాయి. 'దయా'ను చూస్తే కచ్చితంగా థ్రిల్ అవుతారు. ప్రేక్షకులు ఈ వెబ్ సిరీస్‌ను చూసిన తరువాత కచ్చితంగా షాక్ అవుతారు. ఆ థ్రిల్ కోసమే చూడాలి. ప్రస్తుతం హాట్ స్టార్ దూసుకుపోతోంది' అని తెలిపారు.

పరారీలో కోట బొమ్మాళి పోలీసులు..

జీఏ 2 పిక్చర్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.8గా రాబోతున్న చిరతం 'కోట బొమ్మాళి పి.ఎస్'. ఇది రాజకీయాలు, పోలీసుల మధ్య జరిగే పరిణామాలు ఉన్న కథ. నిర్మాతలు బన్నీ వాసు, విద్యా కొప్పినీడి నిర్మాతలు. ఈ చిత్రంలో హీరో శ్రీకాంత్ ప్రధాన పాత్రలో, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ప్రధాన నటీనటులతో పాటు రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ సహా ఇతర నటీనటులు పలు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్ పోస్టర్‌లు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచాయి.

తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పవర్‌ఫుల్ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం కోసం 'కోట బొమ్మాళి పి.ఎస్' అనే ఆసక్తిని రేకెత్తించే టైటిల్‌ని లాక్ చేసి, శ్రీకాంత్, రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్‌లను పోస్టర్‌లో రివీల్ చేసారు. మోషన్ పోస్టర్ క్రియేటివ్‌గా రూపొందింది. ఇది 'పరారిలో కోట బొమ్మాళి పోలీసులు" అనే టెక్స్ట్‌తో ఫ్లైయర్‌తో ప్రారంభమవుతుంది రాజకీయాలు, పోలీసు బలగాలకు సంబంధించిన తుపాకులు, బ్యాలెట్ పేపర్లు, కరపత్రాలు.. ఇలా మరెన్నో అంశాలను చూపించి, టైటిల్‌ను రివీల్ చేసారు. టైటిల్, ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. గతంలో జోహార్, అర్జున ఫాల్గుణ చిత్రాలను రూపొందించిన తేజ మార్ని దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి జగదీష్ చీకటి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.


రాహుల్ విజయ్

ఆటలు

ఓపెనర్ల సెంచరీ భాగస్వామ్యం

రోహిత్, కోహ్లికి విశ్రాంతి

టరోబా: నిర్ణయాత్మక మూడో వన్డేలోనూ టీమిండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్ సెంచరీ భాగస్వామ్యంతో కదం తొక్కారు. బ్రియాన్ లారా స్టేడియంలో జరుగుతున్న మూడో, చివరి వన్డేలో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు యువ క్రిటర్లు అద్భుత ఆరంభాన్నిచ్చారు. ఇషాన్ కిషన్ కేవలం 43బంతుల్లో 5ఫోర్లు, 2సిక్సర్ల సాయంతో అర్ధసెంచూరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో వరుసగా మూడు వన్డేల్లో అర్ధసెంచరీలు కొట్టిన బ్యాటర్ల జాబితాలనూ చేరిపోయాడు. ఈ వన్డేలోనూ సీనియర్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి బెంచ్‌కే పరిమితమయ్యారు.

రుతురాజ్, ఉనాద్కత్‌కు చోటు

టీమిండియా మేనేజ్‌మెంట్ రెండు మార్పులు చేసింది. రెండో వన్డేలో ఆడిన అక్షర్ పటేల్, ఉమ్రాన్ మాలిక్‌లను బెంచ్‌కు పరిమితం చేసి రుతురాజ్ గైక్వాడ్, జయదేవ్ ఉనాద్కట్‌లకు చోటు కల్పించింది. టాస్‌కు వచ్చిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. డిసైడర్ మ్యాచ్‌లో సత్తా చాటేందుకు కుర్రాళ్లంతా ఉత్సాహంగా ఉన్నారని, పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని అన్నాడు. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని తప్పక ఉంచుతామని తెలిపాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో ప్రయోగాలకు ఈ సిరీస్‌ను వాడుకుంటున్న టీమిండియా.. కోహ్లి, రోహిత్‌లకు రెస్ట్ ఇచ్చి మరీ బెంచ్ బలాన్ని పరీక్షిస్తోంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలవడంతో ఈ మ్యాచ్ డిసైడర్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకే సిరీస్ దక్కనుంది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉందనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తెలిపాడు. ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగిస్తున్నామని, ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే నిలకడగా రాణించడం ముఖ్యమని తెలిపాడు.

రికార్డుపుటల్లో ఇషాన్..

మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా మూడు అర్ధసెంచరీలు కొట్టి ఆటగాళ్ల జాబితాలో భారత వికెట్ కీపర్, ఓపెనర్ ఇషాన్ కిషన్ చేరాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో వన్డేలోనూ అర్ధసెంచరీ బాదిన ఇషాన్.. తొలి వన్డేలో 52, రెండో వన్డేలో 55పరుగులతో సత్తా చాటాడు ఈ క్రమంలో మూడో వన్డేలోనూ అర్ధసెంచరీ పూర్తి చేసుకొని ఈ రికార్డును సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. మొత్తమ్మీద 64బంతులు ఎదుర్కొన్న ఇషాన్ 8ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 77 పరుగులు చేసి కరియా బౌలింగ్‌లో షాయ్ హోప్‌కు క్యాచ్ ఇచ్చి పెవీలియన్‌కు చేరాడు.

వరుసగా మూడు వన్డేల్లో అర్ధసెంచరీలు కొట్టిన భారత బ్యాటర్లు..

1. కృష్ణమాచారి శ్రీకాంత్ : శ్రీలంకపై(1982)
2. దిలీప్ వెంగ్‌సర్కార్ : శ్రీలంకపై(1985)
3. మహ్మద్ అజహరుద్దీన్ : శ్రీలంకపై(1993)
4. ఎంఎస్ ధోనీ :ఆస్ట్రేలియాపై(2019)
5. శ్రేయస్ అయ్యర్ : న్యూజిలాండ్‌పై(2020)
6. ఇషాన్ కిషన్ : వెస్టిండీస్‌పై(2023)



పావెల్‌కు పగ్గాలు

- టి20ల సిరీస్‌కు కరేబియన్ జట్టు

గయానా: భారత్‌తో జరిగే ఐదు టి20ల సిరీస్‌కు జట్టును వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు 15మందితో కూడిన ఆటగాళ్ల జాబితాను మంగళవారం ప్రకటించింది. వన్డే జట్టు కెప్టెన్ షాయ్ హోప్‌కు మళ్లీ టి20 సిరీస్‌కు ఎంపిక చేసింది. రెండో వన్డేలో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించాడు. దాంతో, ఫామ్‌లో ఉన్న అతడిని టి20 సిరీస్‌లో కూడా ఆడించాలని అనుకున్నట్లు సెలెక్టర్లు తెలిపారు. దీంతో ఏడాది తర్వాత వెస్టిండీస్ తరఫున హోప్ టి20ల్లో ఆడనున్నాడు. హోప్‌తో పాటు విధ్వంసక ఆటగాళ్లు షిమ్రాన్ హెట్‌మెయిర్, నికోలస్ పూరన్‌లు కూడా జట్టులోకి వచ్చారు. టి20 జట్టుకు రొవన్ పావెల్ సారథ్యం వహించనుండగా.. ఇరుజట్ల మధ్య ఆగస్టు 13 నుంచి ఐదు టి20ల సిరీస్ ప్రారంభం కానుంది.

జట్టు : రోవన్ పావెల్(కెప్టెన్), కైల్ మేయర్స్(వికెట్ కీపర్), జాన్సన్ చార్లెస్, రోస్టన్ ఛేజ్, షిమ్రాన్ హెట్‌మెయిర్, జేసన్ హోల్డర్, షాయ్ హోప్, అకేల హోసెన్, అల్జారీ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఒబెడ్ మెక్‌కాయ్, నికోలస్ పూరన్, రొమరియో షెఫర్డ్, ఒడియన్ స్మిత్, ఒషానే థామస్.

ప్రణయ్, లక్ష్యసేన్‌ల సత్తా

బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

లాసన్నె: ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) తాజా ర్యాంకింగ్స్‌లో భారత షట్లర్లు హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ సత్తా చాటారు. ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న ప్రణయ్ 9వ స్థానంలో, లక్ష్యసేన్ 11వ ర్యాంకుకు ఎగబాకారు. ఇటీవల ముగిసిన జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో వీరిద్దరు అదరగొట్టారు. లక్ష్యసేన్ సెమీస్‌కు చేరాడు. దీంతో అతడు 11వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక కిదాంబి శ్రీకాంత్ ఒక అడుగు ముందుకేశాడు. ప్రస్తుతం అతను 19వ ర్యాంక్‌లో ఉన్నాడు. నేషనల్ చాంపియన్ మిథున్ మంజునాథ్ ఏకంగా నాలుగు స్థానాలు ఏగబాకి 50వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు 17వ స్థానంలో సరిపెట్టుకుంది. ఈ ఏడాది ఆడిన ప్రతి టోర్నమెంట్‌లో క్వార్టర్స్ కూడా దాటలేకపోయిన ఆమెకు గత పదేళ్లలో ఇదే తక్కువ ర్యాంక్. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి రెండో సీడ్ నిలబెట్టుకున్నారు.

త్రీసా-గాయత్రి శుభారంభం

ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ జోడీకి మిశ్రమ ఫలితాలు దక్కాయి. మంగళవారం జరిగిన మహిళల డబుల్స్ తొలిరౌండ్ పోటీలో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట రెండోరౌండ్‌కు దూసుకెళ్లగా.. సిక్కిరెడ్డి-ఆరతి, అస్విని పొన్నప్ప-తానీషా జోడీ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. ప్రపంచ 17వ ర్యాంక్ జోడీ అయిన త్రీసా-గాయత్రి 21-16, 21-17తో కెనడాకు చెందిన భోయ్-వుయ్‌పై వరుససెట్లలో గెలుపొందారు. ఇక సిక్కిరెడ్డి-ఆరతి జోడీ 14-21, 17-21తో చైనీస్ తైపీ జంట చేతిలో, తానీషా-అశ్విని పొన్నప్ప జోడీ 11-21, 21-14, 17-21తో ఇండోనేషియాకు చెందిన కుసుమ-ప్రథ్వీ చేతిలో పోరాడి ఓడారు. బుధవారం నుంచి సింగిల్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.